WWW.nindam.co.in
Andhrapradesh
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, జనవరి 31, 2024 | సంపుటి - 20 | సంచిక 143 | వెల - 6 | పేజీలు - 12

## ప్రియాంక కోసం కర్నాటక పట్టు



### ఇక్కడి నుంచి పోటీ చేయించాలనే ఒత్తిడి

### తెలంగాణలో సోనియా కోసం ఎదురుచూపు

**బెంగళూరు:** త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ప్రియాంక గాంధీ రాష్ట్రం నుంచి పోటీ చేస్తారని గత రెండురోజులుగా చర్చ జరుగుతోంది. ఢల్లీ నుంచి బెంగళూరు దాకా ఇదే హాట్ టాపిక్‌గా మారింది. 04

## డ్రగ్స్ కేసులో దొరికిన లావణ్య

### విజయవాడ నుంచి వచ్చి..

### జల్సాలకు అలవాటు పడడమే కారణమని సమాచారం



**విజయవాడ:** టాలీవుడ్‌ని పట్టి పీడిస్తున్న 'డ్రగ్స్ దందా'ను నిర్మూలించాలని అధికారులు సాయశక్తులా ప్రయత్నిస్తున్నా.. చాపకింద నీరులా ఈ డ్రగ్స్ దందా కొనసాగుతూనే ఉంది. 02

## కానిస్టేబుల్ సస్పెండ్

### ధర్నాలో విద్యార్థిని ఈడ్చుకెళ్లిన ఘటనలో




**హైదరాబాద్ :** హైకోర్టుకు వ్యవసాయ వర్సిటీ భూముల అప్పగింతపై నిరసన చేపట్టిన ఓ ఏబీవీపీ కార్యకర్తను జుట్టుపట్టి ఈడ్చుకెళ్లిన ఘటనలో ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చింది. ఘటనకు బాధ్యురాలైన మహిళాకానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసింది. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి ఉత్తర్వులు జారీచేశారు. 02

### నేటినుంచి పార్లమెంట్

## బడ్జెట్ సమావేశాలు

- ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం
- ఫిబ్రవరి1న ఆర్థికమంత్రి ఓటాన్ అకౌంట్ బడ్జెట్
- సభ సజావుగా సాగాలని కోరుకుంటున్న ప్రభుత్వం

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కొత్త భవనంలో నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో చివరి బడ్జెట్ సమావేశం మొదలవుతుంది. ఉభయ సభలను ఉద్దేశించి ముర్ము ప్రసంగిస్తారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం నాడు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను లోక్ సభలో ప్రవేశ పెడతారు.



**న్యూఢిల్లీ,జనవరి 30(నినాదం న్యూస్):** ఏప్రిల్- మే నెలలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రతిపాదిస్తారు. ఎన్నికల నేపథ్యంలో విధానపర ప్రకటనలు ఏమి ఉండకపోవచ్చు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కు పార్లమెంట్ ఆమోదం తెలిపితే ఏప్రిల్- జులైకి కావాల్సిన నిధులను ప్రో రేటా ప్రాతిపదికన భారత సంఘటిత నిధి నుంచి తీసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. సార్వత్రిక ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం 2024-25 ఏడాదికి జూన్‌లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ క్రమంలో కొత్త పథకాలు లేదా విధానాలు ప్రకటించే అవకాశం ఉండకపోవచ్చు. ఆర్థికమంత్రిగా వరసగా ఆరోసారి నిర్మలా సీతారామన్ బడ్జెట్ సమర్పిస్తున్నారు. ఐదు సార్లు పూర్తిస్థాయి బడ్జెట్ సమర్పించారు. 02

# త్వరలోనే సీట్ల సర్దుబాటు

### ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ పోరు

ఢిల్లీలో ధర్నా యోచనలో పిసిసి చీఫ్ షర్మిల 03





## ఉమ్మడి ప్రచారంపైనా నేతల దృష్టి

### జనసేన, టిడిపిల మధ్య కొలిక్కిరానున్న సర్దుబాటు

### టీడీపీ, జనసేన మధ్య చివరిదశలో సీట్ల పంపిణీ

### ఇప్పటికే రెండు సార్లు చంద్రబాబు, పవన్ సమావేశం

జనసేన, టిడిపిల మధ్య సీట్ల సర్దుబాటు త్వరలోనే సర్దుబాటు కానుందని తెలుస్తోంది. అలాగే రెండు పార్టీల అధినేతలు ఉమ్మడి ప్రచారానికి సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. వచ్చే నెల 4 నుంచి మిగిలిపోయిన పార్లమెంట్ నియోజకవర్గాల్లో రా కదలిరా సభలు పెట్టనున్నారు. ఫిబ్రవరి 4న అనకాపల్లి నుంచి పవన్ కల్యాణ్ పర్యటనలు ప్రారంభించే అవకాశం ఉంది. 02

**అమరావతి,జనవరి 30(నినాదం న్యూస్):** ఉమ్మడిగా రాష్ట్రస్థాయి సభల్ని నిర్వహించాలని పవన్, చంద్రబాబు భావిస్తున్నారు. వీటిపైన ఫిబ్రవరి మొదటి వారంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఏపీలో టీడీపీ, జనసేన మధ్య సీట్ల సర్దుబాటు త్వరలో చివరిదశకు చేరుకునే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే రెండు పార్టీల మధ్య పలుమార్లు చర్చలు జరిగాయి. చంద్రబాబు, పవన్ కూడా రెండుసార్లు సమావేశం అయ్యారు. ఎవరు ఎన్ని సీట్లలో పోటీ చేయాలి.. ఏయే సీట్లలో పోటీ చేయాలన్న అంశంపై ఇప్పటికే ప్రాథమికంగా వారు ఓ అవగాహనకు వచ్చినట్లుగా తెలుస్తోంది. ఫిబ్రవరిలోనే ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉన్నందున మొదటి వారంలో సీట్ల సర్దుబాటు ప్రకటన చేస్తే.. తర్వాత అసంతృప్తుల్ని బుజ్జగించవచ్చని అనుకుంటున్నారు. ఎన్నికల సమయానికి కూటమి స్మూత్ గా పోలింగ్ కు వెళ్లేలా ఏర్పాట్లు చేసుకోవాలని అనుకుంటున్నారు. పవన్ కల్యాణ్ ఇటీవల రెండు సీట్లు తమ పార్టీ తరపునపోటీ చేస్తున్నామని ప్రకటించారు. అందులో ఒకటి రాజోలు, రెండోది రాజా నగరం. అంతకు ముందు చంద్రబాబునాయుడు ప్రచార సభల్లో మండపేట, అరకులనుంచి

## ఏపీ వైద్య ఆరోగ్యశాఖలో టీచింగ్ పోస్టులు

### 424 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ :** ఏపీ వైద్య ఆరోగ్యశాఖలో మరో నోటిఫికేషన్ జారీ అయ్యింది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని మెడికల్ కాలేజీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో మొత్తం 424 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మంగళవారం మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది.

## చంద్రబాబు నాయుడు నవ్యాంధ్రప్రదేశ్ ద్రోహి

03

### ఏపీకి ప్రత్యేక హోదా రాకుండా చేసిన ఘనుడు

### రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ నిప్పులు

**రాజమండ్రి,జనవరి 30(నినాదం న్యూస్):** ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు నవ్యాంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ద్రోహి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ నిప్పులు చెరిగారు. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఏపీకి ప్రత్యేక హోదా రాకుండా చేసింది టీడీపీ చంద్రబాబు అని అన్నారు. పోలవరం ప్రాజెక్టును సర్వ నాశనం చేసింది చంద్రబాబు అని ఆరోపించారు. ఈ విషయంలో టీడీపీ నేతలు, ఇంజనీరింగ్ అధికారులు ఎంతమందిని తీసుకొచ్చినా నేను ఒక్కడినే చర్చకు వస్తా..



## వై నాట్ 175 లక్ష్యంతో జగన్

### పట్టుదలతో ప్రజల ముందుకు సిద్ధం

### భీమిలి సభతో రెట్టించిన ఉత్సాహం

### తదుపరి సభకు సన్నాహాలు మొదలు



రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పావులు కదుపుతున్న అధికార వైసీపీ జోరు పెంచుతోంది. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ వ్యూహాలను సిద్ధం చేస్తోంది. సిద్ధం పేరుతో నిర్వహిస్తున్న ఈ సదస్సుల్లో భాగంగా వైసీపీ కేడర్‌కు సీఎం దిశా, నిర్దేశర చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి విజయం ఎంత ముఖ్యమే కేడర్‌కు సీఎం జగన్ తెలియజేస్తున్నారు. 03

### జార్ఖండ్‌లో మారుతున్న

## సమీకరణాలు

### సిఎం హేమంత్ సోరేన్‌ను ప్రశ్నించేందుకు ఈడీ యత్నాలు

### భార్య కల్పనా సోరేన్ తదుపరి సిఎం అంటూ బిజెపి నేత వ్యాఖ్యలు

జార్ఖండ్ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. భూకుంభ కోణం ఆరోపణలకు సంబంధించి మనీల్యాండరింగ్ కోణంలో సీఎం హేమంత్ సోరెన్‌ను ప్రశ్నించేందుకు ఈడీ ప్రయత్నిస్తుండడం, ఆయన సమాధానం ఇవ్వకుండా తప్పించుకుంటున్న నేపథ్యంలో కీలక పరిణామాలు చోటుచేసు కుంటున్నాయి. హేమంత్‌ను ఈడీ అరెస్ట్ చేయవచ్చంటూ ఊహాగానాలు వెలువడుతున్న వేళ సోరెన్ భార్య కల్పనా సోరెన్‌ని ముఖ్యమంత్రి చేసే యోచనలో ఉన్నారని ప్రచారం మొదలైంది. 03



**రాంచీ,జనవరి 30(నినాదం న్యూస్):** ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారంటూ బీజేపీ ఎంపీ, జార్ఖండ్ నేత నిషికాంత్ దూబే కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందుకోసమే సోరెన్ సొంత పార్టీ జేఎంఎం, కాంగ్రెస్, మిత్రపక్ష ఎమ్మెల్యేలను లగేజీలు, బ్యాగులు సర్దుకొని రాంచీకి రావాలని సోరెన్ పిలిచారని ఆరోపించారు. తన వద్ద ఉన్న సమాచారం ప్రకారం కల్పనా సోరెన్‌ని ముఖ్యమంత్రి చేయాలనే ప్రతిపాదన ఉందని 'ఎక్స్' వేదికగా ఆయన పేర్కొన్నారు. జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీలతో కూడిన అధికార కూటమి ఎమ్మెల్యేలంతా రాంచీ



మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం లంగర్‌హౌజ్ బాపూఘాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి తదితరులు గాంధీఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించారు.



సీఎం క్యాంప్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఎం జగన్, మంత్రులు, తదితరులు

### భీమిలి సిద్ధం.. సభ కనీవినీ ఎరుగని విజయం

03

పార్టీ క్యాడర్‌లో నూతనోత్తేజం

ప్రభుత్వం చేపట్టిన పనులే సిఎం జగన్ చెప్పారు

గత బాబు వైఫల్యాలను కూడా ప్రస్తావించారు

మీడియా సమావేశంలో మంత్రి అంబటి రాంబాబు

# నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**మొదటిపేజీ తరువాయి**

ఈ సారి ఓటాన్ అకౌంట్ బ్జడెట్ ప్రతిపాదిస్తారు. వరసగా ఆరోసారి బ్జడెట్ సమర్పించిన మహిళ నేతగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించారు. మాజీ ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ అత్యధికంగా పది సార్లు బ్జడెట్ ప్రవేశపెట్టారు. ఆ తర్వాత స్థానంలో నిర్మలా సీతారామన్ నిలుస్తారు. అరుణ్ జైట్లీ, పి చిదంబరం, యశ్వంత్ సిన్హా, మన్మోహన్ సింగ్ ఐదు సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ బ్జడెట్ ప్రవేశపెట్టారు. ఇందిరా తర్వాత బడ్జెట్ ప్రతిపాదించిన మహిళా నేతగా నిర్మలా సీతారామన్ నిలిచారు. 2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. అరుణ్ జైట్లీ కేంద్ర ఆర్థిక మంత్రిగా పనిచేశారు. 2014-15, 2015-16, 2016-2017, 2017-2018, 2018-2019 ఐదుసార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. జైట్లీ అనారోగ్యానికి గురికావడంతో 2019-2020 మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం పీయూష్ గోయల్‌కు వచ్చింది. 2019లో మోదీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వచ్చింది. జైట్లీ సూచనలతో నిర్మలా సీతారామన్‌కు ప్రధాని మోదీ ఆర్థిక శాఖ బాధ్యతలను ఇచ్చినట్టు తెలుస్తోంది. అలా వరసగాబడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం వచ్చింది. రెండో అత్యధిక బడ్జెట్ ప్రవేశపెట్టిన నేతగా రికార్డు సృష్టించారు. తన బ్జడెట్‌లో సంస్కరణలకే నిర్మలా సీతారామన్ ప్రాధాన్యం ఇచ్చారు. సూట్ కేసులా కాకుండా రాజముద్ర ఉన్న ఎరుపు రంగు వస్త్రంలో బడ్జెట్ ప్రతులను తీసుకొచ్చే సంప్రదాయానికి నిర్మలా సీతారామన్ శ్రీకారం చుట్టారు.ఓట్ ఆన్ అకౌంట్ బ్జడెట్‌లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధిని 50 శాతం పెంచే అవకాశం ఉంది. కిసాన్ సన్మాన్ పథకం ద్వారా భూమి ఉన్న రైతులకు ఏడాదికి రూ.6 వేల పంట సాయాని మూడు విడతలుగా అందిస్తున్నారు. ఇప్పుడు దానిని రూ.9 వేలకు పెంచే అవకాశం ఉంది. దీంతో ప్రభుత్వంపై రూ.12 వేల కోట్ల భారం పడనుంది. ప్రస్తుత సమావేశాల్లో 19 బిల్లులు ఆమోదించే అవకాశం ఉంది. ఇన్‌కమ్ ట్యాక్స్ తదితర విషయాల్లో పాతపద్ధతినే అవలంబించే ఛాన్స్ ఉంది.

ఓన్ ఆన్ అకౌంట్ బడ్జెట్ కోసం ఈ నెల 31వ తేదీ నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుత లోక్ సభకు ఇవే చివరి సమావేశాలు. ఏప్రిల్- మే నెలలో సార్వత్రిక ఎన్నికల జరిగి, కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి బడ్జెట్ ప్రతిపాదిస్తారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సెషన్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. ఉదయం 11.30 గంటలకు సమావేశానికి హాజరుకావాలని లోక్ సభలో ప్రాతినిధ్యం వహిస్తోన్న అన్ని పార్టీల నేతలకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సమాచారం ఇచ్చింది. చివరి బడ్జెట్ సెషన్ కావడంతో పార్లమెంట్ సమావేశాలు మంచి వాతావరణంలో నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. కీలక బిల్లులు గత సమావేశాల్లో ఆమోదం పొందాయి. ప్రస్తుత సమావేశాల్లో ఓన్ ఆన్ అకౌంట్ బడ్జెట్ తోపాటు 19 బిల్లులు ఆమోదించుకోవాలని భావిస్తోంది. భద్రతా ఏర్పాట్ల గురించి అన్ని పార్టీలకు కేంద్ర ప్రభుత్వం వివరించనుంది. సభా సజావుగా జరిగేలా సహకరించాలని ప్రతిపక్షాలను కేంద్ర ప్రభుత్వం కోరనుంది.

## విజయవాడ నుంచి వచ్చి డ్రగ్స్ కేసులో దొరికిన లావణ్య

**మొదటిపేజీ తరువాయి**

సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తుల్లో కొందరు ఈ దందాని అత్యంత రహస్యంగా నడుపుతున్నారని ఇదివరకే కొన్ని ఆధారాలు లభ్యమయ్యాయి. అందుకే.. అధికారులు ఇండస్ట్రీపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలోనే.. నార్సింగిలో ఇద్దరు నిందితులను తాజాగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీరిలో ఒకరు లావణ్య అనే విద్యార్థిని కాగా, మరొకరు ఉనీత్ రెడ్డి. సదరు యువతి లావణ్య.. ఒక హీరో ప్రియురాలు అని తేలింది. రిమాండ్ రిపోర్టులోని అంశాల ఆధారంగా.. విజయవాడ నుంచి ఉన్నత చదువులు కోసం లావణ్య హైదరాబాద్‌కు వచ్చింది. జల్సాలకు అలవాటు పడిపోయి టాలీవుడ్‌లో ఛాన్స్ కోసం లావణ్య ప్రయత్నించింది. మ్యూజిక్ టీచర్‌గా పని చేస్తూ చిన్న సినిమాల్లో కేరెక్టర్ ఆర్టిస్టుగా లావణ్య నటించింది. కొన్ని షార్ట్ ఫిలింస్‌లో హీరోయిన్‌గా సైతం నటించింది. ఆ సమయంలోనే ఆమె జల్సాలకు అలవాటు పడిరది. ఒక హీరోతో లవ్ ఎ్గaర్ కూడా నడుపుతోంది. వరలక్ష్మి టిఫిన్స్ డ్రగ్స్ కేసులో అనుమానితురాలుగా ఉన్న లావణ్య .. గత కొంత కాలంగా ఉనిత్ ద్వారా డ్రగ్స్ తెప్పించుకుంటున్నట్టు పోలీసుల విచారణలో తేలింది. చిత్ర పరిశ్రమలో పలువురికి డ్రగ్స్ సరఫరా చేసినట్లుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. లావణ్య సోషల్ మీడియా అకౌంట్‌లతో పాటు వ్యక్తిగత చాట్‌ని సైతం పోలీసులు పరిశీలించనున్నారు. చాలామంది వీఐపీలతో పరిచయాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. లావణ్యను కోర్టు అనుమతితో కస్టడీలోకి తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు.

## కానిస్టేబుల్ సస్పెండ్

**మొదటిపేజీ తరువాయి**

ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ భూములు హైకోర్టుకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 55 జారీ జీవోను వెనక్కి తీసుకోవాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నాయి. ఇందులోభాగంగా ఈ నెల 24న ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అయితే, స్థానిక పోలీసులు విద్యార్థులను చెదరగొట్టారు. ఆ సమయంలో కానిస్టేబుల్ ఆయేషా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి రaాన్సీని హోండా యాక్టివాపై వెంబడిస్తూ జుట్టు పట్టి ఈడ్చుకెళ్లారు. దీంతో ఆ యువతి కింద పడి తీవ్ర గాయాల పాలై దవాఖానలో చికిత్స పొందుతున్నది. ఈ ఘటనపై పత్రికల్లో వార్త ప్రముఖంగా ప్రచురితమైంది. అనేక సోషల్ మీడియాల్లో వీడియో వైరల్ అయ్యింది. స్పందించిన సీపీ.. విచారణ చేపట్టి కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకొన్నారు. అటు.. జాతీయ మానవ హక్కుల కమిషన్ కూడా స్పందించింది. మీడియా కథనాలను సుమోటోగా స్వీకరించి.. ఘటనపై వివరణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. యువతి ఆరోగ్య పరిస్థితి సహా పూర్తి వివరాలతో నాలుగు వారాల్లోగా నివేదిక అందించాలని సీఎస్, డీజీపీకి నోటీసులు ఇచ్చింది.

## త్వరలోనే సీట్ల సర్దుబాటు

**మొదటిపేజీ తరువాయి**

అభ్యర్థుల్ని ప్రకటించారు. ఇది జనసేన పార్టీలో భిన్నాభిప్రాయాలకు కారణం అయింది. పొత్తులో ఉండి ఇలా ఏకపక్షంగా సీట్లు కేటాయించుకుని అభ్యర్థుల్ని ప్రకటించుకోవడం ఏమిటని పార్టీ క్యాడర్ అసంతృప్తి వ్యక్తం చేయడంతో పవన్ సర్ది చెప్పారు. తాను కూడా రెండు సీట్లకు అభ్యర్థుల్ని ప్రకటించారు. తర్వాత నాగేంద్ర బాబు చర్య, ప్రతి చర్య అంటూ పోస్టింగ్ పెట్టడం కూడా వివాదాస్పదమయింది. చివరికి అవి పెరగకుండా చూసుకోవా లని రెండు పార్టీల నేతలు ఓ అభిప్రాయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. నిజానికి టీడీపీ, జనసేన ఎవరెవరు ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలన్న అంశంపై ఇప్పటికే ఓ అవగాహనకు వచ్చాయని.. అంతర్గతంగా ఏ ఏ సీట్లు అన్నది కూడా ఖరారు చేసుకున్నారని అంటున్నారు. అభ్యర్థుల అంశంపైనా ఓ అంచనాకు వచ్చారని చెబుతున్నారు. అయితే బీజేపీతో జనసేన పార్టీ చర్చలు జరుపుతోంది. తాము, జనసేన పార్టీ పొత్తులో ఉన్నామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇలాంటి సమయంలో అధికారికంగా పొత్తుల ప్రకటన చేయడంలో ఆలస్యం అవుతుంది. పవన్ కల్యాణ్ ఢల్లీ వెళ్లే అవకాశం ఉందని.. ప్రచారం జరుగుతోంది. వెళ్లినా వెల్లకపోయినా.. ఫిబ్రవరి మొదటి వారంలో పొత్తుల ప్రకటన, సీట్ల సర్దుబాటు అంశాలపై రెండు పార్టీలు ఓ ప్రకటనచేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# కరీంనగర్‌కు నిధులపై బండి చర్చకు రావాలి

**ఒక్క అభివృద్ధి ప్రాజెక్ట్ తేని వ్యక్తి బండి**

**మాజీ ఎంపి వినోద్‌పై విమర్శలు సరికాదు**

**బీఆర్ఎస్ విద్యార్థి,యూత్ నాయకులు డిమాండ్**

కరీంనగర్ : కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చావో బండి సంజయ్ చర్చకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ విద్యార్థి,యూత్ నాయకులు డిమాండ్ చేశారు. బండి సంజయ్ మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని కూడా అన్నారు. నోరు ఉంది కదా అని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పై తప్పుడు కూతలు కూస్తే ఇక్కడ చూస్తూ ఊరుకునేవారు లేరని కూడా హెచ్చరించారు. ఎన్నికలు రాగానే మతం ముసుగులో రాజకీయాలు చేసే బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేసిన అభివృద్ధి ఎంతో చూపించేందు చర్చకు సిద్ధం కావాలని జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవిందర్ రెడ్డి, బీఆర్ఎస్ విద్యార్థి,యూత్ నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, భూక్య తిరుపతి నాయక్, ద్యావ మధుసూదన్ రెడ్డి, కేంసారం తిరుపతిలు అన్నారు. కరీంనగర్ లోని మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బోయినపల్లి వినోద్ కుమార్ నాస్తికుడు అని తప్పుడు కూతలు కూస్తున్నావని మండిపడ్డారు. బోయినపల్లి వినోద్ కుమార్ గారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటు లో గళమెత్తిన గొప్ప వ్యక్తన్నారు. బండి సంజయ్ ఐదేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో చూపించు...కేంద్రం నుంచి ఏడాదికోసారి రెగ్యులర్‌గా వచ్చే నిధులు కూడా తెచ్చినట్లు బిల్డప్ లు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2014లో బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీ అయ్యాక రైల్వే లైన్ మంజూరు చేయించారు... కనీసం కరీంనగర్ కు ఆర్ఓబి అయినా తెచ్చావా బండి అని ప్రశ్నించారు. అభివృద్ధి చేయడం చేతకాని బండి సంజయ్...ఎన్నికలు రాగానే మతం ముసుగు వేసుకుని రాజకీయాలు చేస్తున్నారని, దమ్ము ఉంటే ప్రజాక్షేత్రంలో చేసిన అభివృద్ధి చూపించి మాట్లాడలని అన్నారు. దేవుళ్ళ పేరు చెప్పి ఎవరు వ్యాపారం..రాజకీయాలు చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. కరీంనగర్ నడిఒడ్డున టీటీడీ నుంచి 25 కోట్ల నిధులు తెచ్చి వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణం చేయించిన ఘనత బోయినపల్లి వినోద్ కుమార్‌దని అన్నారు. వేములవాడ, కొండగట్టు ఆలయాల నిర్మాణాలకు బండి సంజయ్ నయాపైసా అయినా తెచ్చారా అని వారు ప్రశ్నించారు.



ఎన్నికలు రాగానే ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న బండి సంజయ్ కి ప్రజలు గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. మా బోయినపల్లి వినోద్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల అనుమతులతో పాటు పవర్ ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చారని అన్నారు. ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిదీలో ఒక్క నవోదయ పాఠశాల అయినా తెచ్చావ...ఏమన్న అంటే శివమ్ ఎళ్తే మాది..శవం ఎళ్తే మీది అంటూ ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నావ్ తప్ప నీ ఎప్పుడైనా అభివృద్ధి చేశావా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గవ్వ వంశీధర్ రెడ్డి, బండ వెనుయాదవ్, శ్రావణ్ పటేల్ ,సత్తినేని శ్రీనివాస్, ప్రదీప్, తరుణ్, నవీన్, ఓంకార్, సాయికృష్ణ, జశ్వంత్, శ్రీనివాస్, స్వామి, ప్రదీప్, మణిదీప్, మహేందర్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## షర్మిలకు సెక్యూరిటీ పెంచాలి

**ఆమెకు ప్రాణహాని ఉందన్న అనుమానాలు**

**మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు సంచలన వ్యాఖ్యలు**

విశాఖపట్నం : వైఎస్ షర్మిలకు సెక్యూరిటీ పెంచాలని, ఆమెకు కూడా ప్రాణహాని ఉందన్న అనుమానాన్ని మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు వ్యక్తం చేశారు. ప్రతి రోజు ఏదో ఒక అంశాన్ని ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి జగన్‌పై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విరుచుకుపడుతున్న విషయం తెలిసిందే. జగన్‌కు వ్యతిరేకంగా షర్మిల మాట్లాడటం ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో టీడీపీ నేత అయ్యన్న పాత్రుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'జగన్ చాలా చాలా దుర్మార్గుడు. జగన్‌కు తల్లి, చెల్లి, బాబాయ్ అందరూ ఒక్కటే. అధికారం కోసం ఏమైనా చేస్తాడు. జగన్‌కు వ్యతిరేకంగా షర్మిల గట్టిగా మాట్లాడుతున్నారు. బాబాయిని చంపినట్లు షర్మిలను చంపుతారని నాకు అనుమానం ఉందని అంటూ అయ్యన్న పాత్రుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. షర్మిలకు వెంటనే సెక్యూరిటీని పెంచాలన్నారు. సొంత బాబాయిని చంపేశారని, అందుకే తమకు జగన్ మీద అనుమానం ఉందన్నారు. విశాఖపట్నంలోని తెదేపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అయ్యన్న మాట్లాడారు. జగన్‌కు తల్లి, చెల్లి, బాబాయ్ అనే తేడా లేదు.. నేనో లెక్కా. షర్మిలను అంతమొందించినా ఆశ్చర్య పడక్కర్లేదు. ఆమెకు భద్రత పెంచాలి. రాజశేఖర్‌రెడ్డి ఆస్తిలో షర్మిలకు వాటా రాశారు. అది జగన్ ఇవ్వడం లేదన్నారు. ఇదిలావుంటే తనకూ ప్రాణహాని ఉందని అయ్యన్న అన్నారు. రివాల్వర్ లైసెన్స్ రెన్యువల్ కోసం దరఖాస్తు చేశా. గన్‌మెన్‌ను ఇస్తానని ఎస్పీ అంటే నేనే వద్దనేశా. ఎక్కడ ఉన్నానో గన్‌మెన్‌లే సమాచారం ఇస్తారని వద్దని చెప్పా. అనకాపల్లి ఎంపీ స్థానానికి నా కుమారుడు దరఖాస్తు చేశారు. ఆ అంశం అధిష్ఠానం పరిశీలిస్తోంది' అని అయ్యన్నపాత్రుడు తెలిపారు. భూములను కబ్జా చేయడమే వైకాపా పనిగా పెట్టుకుందని చింతకాయల అయ్యన్నపాత్రుడు విమర్శించారు. అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్రకు ఏం చేశారో చెప్పగలరా అని సీఎం జగన్‌ను ప్రశ్నించారు.వైకాపా నేతలు భూములు కనిపిస్తే బెదిరించి లాక్కుంటున్నారు. ఆ పార్టీ నేతల అక్రమాలు, దౌర్జన్యాలకు అంతే లేకుండా పోయింది. ఈ నాలుగున్నరేళ్లలో ఉత్తరాంధ్రకు ఏం చేశారని సభ పెట్టారని అన్నారు. విశాఖ బీచ్ రోడ్డు నుంచి భీమిలి వెళ్లే వరకు ప్రభుత్వ భూములను మిగిల్చారా? ఇక్కడి ప్రజలు ఎందుకు మీకు ఓట్లేయాలి? భూములు దోచుకున్నందుకా? వదిలిపెట్టేదే లేదు.. మూడు నెలల తర్వాత అందరి లెక్కలు తీస్తాం. ఎన్నికల తర్వాత జగన్ లండన్, అమెరికాలో దాక్కున్నా లాక్కొస్తాం.. దోచుకున్న సొమ్మంతా కక్కిస్తాం. అన్నారు.

## తెల్లాపూర్‌లో గద్దర్ విగ్రహం ఏర్పాటు

**మున్సిపల్ తీర్మానానికి ప్రభుత్వం ఆమోదం**

సంగారెడ్డి :
ప్రజాయుద్ధనౌక గద్దర్ విగ్రహ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధి తెల్లాపూర్ మున్సిపాలిటీలోని రామచంద్రాపురంలో గద్దర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లభించింది. గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని తెల్లాపూర్ మున్సిపాలిటీ చేసిన తీర్మాణాన్ని ప్రభుత్వం ఆమోదించింది. గద్దర్ విగ్రహం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. అధికారంలోకి వచ్చిన వెంటనే హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ప్రజాకవి గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానన్న రేవంత్‌రెడ్డి మాటను ఇచ్చారు. ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని తెల్లాపూర్ మున్సిపాలిటీ చేసిన తీర్మానాన్ని హెచ్‌ఎండీఏ ఆమోదించింది. ఈ నేపథ్యంలో విగ్రహ ఏర్పాటు అవసరమైన స్థలాన్ని కేటాయిస్తూ రేవంత్ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజా యుద్ధ నౌకగా పేరుగడిరచిన గద్దర్ అనారోగ్యం కారణంగా మరణించిన విషయం తెలిసిందే. ఆయన మరణించిన సమయంలో రాజకీయ పార్టీలు స్పందించి తీరు అప్పట్లో చర్చకు దారి తీశాయి. అయితే టీపీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి మాత్రం గద్దర్ అంతిమయాత్రలో అన్నీ తానై ముందుకు నడిపించారు.

## ఎన్నికల ముందు పూలే గుర్తుకు వచ్చారా

**పదేళ్ల పాలనలో ఆ మహనీయుడిని మరిచారా**

**కవిత డిమాండ్‌పై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు**

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో మహనీయులు జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేస్తున్న రాజకీయ డిమాండ్‌పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. పదేళ్లుగా లేని విషయం ఇప్పుడే ..అధికారం పోగానే గుర్తుకు వచ్చిందా అని మండిపడుతున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే కవితకు ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఈ అంశంపై ఇటీవల స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసి కవిత వినతిపత్రం కూడా అందజేశారు. అయితే కవిత ప్రతిపాదనపై కాంగ్రెస్ నేతలు ధ్వజమెత్తుతున్నారు. జ్యోతిరావు పూలే విగ్రహం పెట్టాలని ఇప్పుడు గుర్తొచ్చిందా?.. పదేళ్లు మీ ప్రభుత్వంలో ఉండి ఏం చేశారంటూ హస్తం నేతలు మండిపడుతున్నారు.తాజాగా ఇదే అంశంపై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కవితపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో జ్యోతిబాపూలే విగ్రహం ఏర్పాటు విషయం 10 ఏళ్ల వాళ్ల ప్రభుత్వంలో కవితకు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. అప్పుడు ఎవరు అడ్డుకున్నారో ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. అప్పటి సీఎం అడ్డుకున్నారా లేక స్పీకర్ అడ్డుకున్నారా అనేది స్పష్టం చేయాలన్నారు. జ్యోతిబాపూలే జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించిందే కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. మహనీయులను స్మరించుకోవడంలో కాంగ్రెస్‌కు ఎవరూ ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నాయనే ఆలోచనతో రాజకీయంగా లబ్ది పొందేందుకే జ్యోతిబాపూలే అంశం తెరపైకి తీసుకువచ్చారని మండిపడ్డారు. అసెంబ్లీ పరిసరాలు పూర్తిగా స్పీకర్, మండలి చైర్మన్ అధీనంలోనే ఉంటాయన్నారు. మండలి చైర్మన్ వారి పార్టీ మనిషే కదా అని అన్నారు. గవర్నర్ తీసుకునే నిర్ణయాలను వక్రభాష్యం పలకడం కేటీఆర్‌కు సమంజసం కాదన్నారు. ఎమ్మెల్సీల అంశం కోర్టులో కేసు నడుస్తోందని తెలిపారు. న్యాయస్థానానికి కూడా వక్ర భాష్యం పలుకుతారా అని నిలదీశారు. అసెంబ్లీ సమావేశాలు ఎప్పుడు అనేది కేబినెట్‌లో చర్చించి ప్రకటిస్తామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడిరచారు.

## రాజ్యసభకు సత్నామ్ సింగ్ నామినేట్

**హర్షం వ్యక్తం చేసిన ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ : చండీఘడ్ యూనివర్శిటీ ఛాన్సలర్ సత్నామ్ సింగ్ సంధును రాజ్యసభ సభ్యుడిగా రాష్ట్రపతి నామినేట్ చేశారు. సత్నామ్ సింగ్‌ను రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ చేయడాన్ని స్వాగతిస్తున్నట్టుగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్ సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. సంధును రాజ్యసభకు నామినేట్ చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. ఆయన రాజ్యసభకు నామినేట్ కావడం తాను శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు.

## స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు

**కాంగ్రెస్ ఘనతగా చెప్పుకోవడం సిగ్గుచేటు**

**ఉద్యోగ నియామకాలను పక్కదారి పట్టించే చర్య**

**మా హయాంలోనే ఆస్పత్రులను ఏర్పాటు చేశాం**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్ :
స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమం 'వంట అయినంక గరిటె తిప్పినట్లు' ఉందంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు వేశారు. ఉద్యోగ భర్తీ పక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే.. తమ ప్రభుత్వ ఘనతగా నియామక పత్రాల జారీ పేరుతో కాంగ్రెస్ సర్కారు హడావుడి చేస్తుండడం దౌర్భాగ్యమన్నారు. ఫిబ్రవరి ఒకటిన గ్రూప్-1 నోటిఫికేషన్ ఇస్తామని కాంగ్రెస్ ప్రచారం చేసిందని.. దాని నుంచి విద్యార్థుల దృష్టి మరల్చేందుకు ముందు రోజున స్టాఫ్ నర్సులకు నియామక పత్రాల జారీ కార్యక్రమాన్ని హంగు ఆర్భాటంతో నిర్వహిస్తుందన్నారు. చేయని పనులకు డబ్బా కొట్టుకోవడం బదులు.. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలుపై శ్రద్ధ చూపాలని హరీశ్‌రావు హితవు పలికారు. తెలంగాణ వైద్యారోగ్య రంగాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేర్చే లక్ష్యంలో భాగంగా పెద్ద సంఖ్యలో ఆసుపత్రుల నిర్మాణంతో పాటు జిల్లాకో మెడికల్ కాలేజీ బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ క్రమంలో వైద్య సిబ్బంది కొరత లేకుండా ఉండేందుకు మెడికల్, నర్సింగ్, పారామెడికల్, ఫార్మాసిస్టు, ఇతర సిబ్బంది రిక్రూట్మెంట్‌కు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 5,204 స్టాఫ్ నర్స్‌పోస్టులకు 2022 డిసెంబర్ 30న నోటిఫికేషన్ విడుదల చేయగా.. 2023 జూన్ 22న 1,890 పోస్టులను కలుపుతూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 7,094కు పెరిగిందని తెలిపారు. 2023 ఆగస్టు 2న ఉద్యోగాలకు పరీక్ష నిర్వహించి, తుది ఫలితాలు విడుదల చేసే సమయానికి ఎన్నికల కోడ్ మొదలైందన్నారు. దాంతో తుది ఫలితాల విడుదలకు తాత్కాలిక ఆటంకం కలిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రస్థాయి కార్యక్రమం నిర్వహిస్తూ, నియామక పత్రాలు ఇచ్చే పేరిట హడావుడి చేస్తూ స్టాఫ్ నర్సు నోటిఫికేషన్ తమ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకుంటున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ ఏడాది 2లక్షల పోస్టులను భర్తీ చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. మొదటి కేబినెట్ సమావేశంలోనే ఆమోదించి, అభ్యర్థులకు ఎలాంటి అప్లికేషన్ ఫీజు లేకుండా, ఏడాదిలోపే అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని, అలాగే గతంలో ప్రారంభించిన నియామకాల ప్రక్రియను వాటి షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ పేరిట పత్రికల్లో ప్రకటనలు విడుదల చేసిందని గుర్తు చేశారు. చెప్పినట్లుగా ఫిబ్రవరి ఒకటో తేదీన గ్రూప్-1 నోటిఫికేషన్, అలాగే ఏప్రిల్ 1న గ్రూప్-2, జూన్ 1న గ్రూప్-3,4 నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 1న పోలీసు సహా తరహా యూనిఫాం పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీలను నమ్మి ఎదురుచూస్తున్న ఉద్యోగ అభ్యర్థులకు, విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.స్టాఫ్ నర్సులుగా ఎంపికై బుధవారం నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులకు హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మన్ననలు పొందేలా అత్యుత్తమ సేవలందించి, ఉద్యోగంలో రాణించాలని ఆకాంక్షిచారు. మొత్తం 7,094 స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసే పక్రియను విజయవంతంగా పూర్తి చేసిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు (ఓఊaాఖీః)ని అభినందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నర్సుల సేవలను గుర్తించి, వారి గౌరవాన్ని మరింత పెంచేలా వృత్తి పేరును ఉన్నతీకరించిందని హరీశ్‌రావు అన్నారు. స్టాఫ్ నర్సని నర్సింగ్ ఆఫీసర్‌గా, హెడ్ నర్సని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌గా, హెడ్ నర్సని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2ను డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-1ను చీఫ్ నర్సింగ్ ఆఫీసర్‌గా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. నర్సు పోస్టుల పేరును మా ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో విడుదల చేసి ఉన్నతీకరించినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా స్టాఫ్ నర్సులుగా పరిగణించడం శోచనీయమని హరీశ్‌రావు అన్నారు.

## కోతుల నిర్మూలనకు విద్యుత్ కంచె

**యువరైతును బలితీసుకున్న తీగలు**

ఖమ్మం :
కోతుల బెడద నుంచి తప్పించుకోవడానికి ఓ రైతు చేను చుట్టుఏర్పాటు చేసిన విద్యుత్ తీగల కంచె ఓ యువరైతును బలితీసుకుంది. .ఆ విద్యుత్ తీగలకు తగిలి యువ రైతు మృతి చెందాడు. ఈ సంఘటన ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. హైదరాసాయి పేటకు చెంది జానిమియా అనే రైతుల పొలం పనులు జీవనం సాగిస్తున్నాడు. జానిమియా కుమారుడు యాకూబ్ పాషా ఎల్‌క్ట్రీషిన్ గా పని చేస్తూ వ్యవసాయంలో తండ్రికి సహాయంగా ఉంటాడు. సోమవారం మధ్యాహ్నం మోటారు ఆన్ చేసేందుకు పొలం దగ్గరకు వెళ్లాడు. వెంకన్న అనే రైతు కోతుల బెడద తట్టుకోలేక పొలం చుట్టు విద్యుత్ తీగలు అమర్చాడు. యాకూబ్ పొలం వద్దకు వెళ్తున్నప్పుడు విద్యుత్ తీగలు తగిలి అతడు ఘటనా స్థలంలోనే చనిపోయాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వెంకన్న, అతడి కుమారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యాకూబ్‌కు సంవత్సరం వయసు ఉన్న కుమారుడు ఉన్నాడు.

## జార్ఖండ్‌లో మారుతున్న సమీకరణాలు

**మొదటిపేజీ తరువాయి**

చేరుకోవాలని ఆదేశాలు వెల్లడంతో ఈ ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. భూకుంభ కోణం కేసులో సీఎం హేమంత్ సోరెన్‌ను అరెస్ట్ చేయడం ఖాయమని భావిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి. దీంతో జార్ఖండ్ రాజకీయాల్లో తదుపరి ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయనేది ఆసక్తికరంగా మారింది. ఆదివారం ఢల్లీలో అకస్మాత్తుగా ప్రత్యక్షమైన జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆ తర్వాత జాడ లేకుండా పోయారు. మనీల్యాండరింగ్ కేసులో ప్రశ్నించేందుకు ఈడీ అధికారులు సోరెన్ నివాసానికి వెళ్లగా ఆయన కనిపించకుండా పోయారు. ఆయన నివాసంలో లభించిన రూ.36 లక్షల నగదు, సోరెన్‌కు చెందిన బీఎండబ్ల్యూ కారును ఈడీ అధికారులు సీజ్ చేశారు. ఢల్లీలోని నివాసాలు, జార్ఖండ్ భవన్‌లో కూడా సోరెన్ ఆచూకీని గుర్తించలేదు. దాదాపు 24 గంటలపాటు సోరెన్ ఆచూకీని ఈడీ అధికారులు పసిగట్టలేకపోయారు. ఢల్లీలో విమానం ఎక్కాల్సి ఉన్నప్పటికీ ఆయన ఆచూకీని ఈడీ అధికారులు గుర్తించలేదు. దీంతో సోరెన్ పరారయ్యారంటూ బీజేపీ ఎద్దేవా చేసింది. సీఎం పరారీలో ఉన్నారంటూ రాష్ట్ర బీజేపీ చీఫ్ బాబూలాల్ మరాండీ ఒక ప్రకటన కూడా విడుదల చేశారు. సోరెన్‌కు సంబంధించి కచ్చితమైన సమాచారాన్ని అందిస్తే రూ.11,000 నగదు బహుమతి అందిస్తామని 'ఎక్స్' వేదికగా పోస్ట్ పెట్టారు. తాము ముఖ్యమంత్రితో టచ్‌లో ఉన్నామని జేఎంఎం పార్టీ నేతలు చెబుతూ వచ్చారు. మరోవైపు ఈ వ్యవహారంపై రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆసక్తికరంగా స్పందించారు. రాష్ట్రంలో పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నానని, తన బాధ్యతను నిర్వర్తిస్తున్నానని, సరైన సమయం వచ్చినప్పుడు స్పందిస్తానని ఆయన అన్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని వ్యాఖ్యానించారు. అయితే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విధించే దిశగా బీజేపీ కుట్రలు చేస్తోందని జేఎంఎం మిత్రపక్షమైన కాంగ్రెస్ ఆరోపించింది. ఈ ఆసక్తికర పరిణామాల మధ్య చివరిసారిగా ఆదివారం రాత్రి ఢల్లీలో కనిపించిన హేమంత్ సోరెన్ మంగళవారం రాంచీలోని తన నివాసంలో ప్రత్యక్షమయ్యారు. ఎమ్మెల్యేల సమావేశానికి తన ఇంటి నుంచే బయలుదేరి వెళ్లారు. దీంతో జార్ఖండ్ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. కాగా జార్ఖండ్‌లో భూకుంభకోణంలో ఆరోపణలపై హేమంత్ సోరెన్‌ను ప్రశ్నించేందుకు ఈడీ ప్రయత్నిస్తోంది. ఈ కేసులో ఇప్పటివరకు 14 మందిని ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు.



# ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ పోరు

**అమరావతి:**
ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు దగ్గర పడుతున్న టైంలో ఇప్పుడు మరోసారి ప్రత్యేక హోదా తెరపైకి వచ్చింది. అధికార ప్రతిపక్షాలు దీన్ని పెద్దగా పెట్టించుకోకపోయినా కాంగ్రెస్ దీన్ని హైలెట్ చేస్తోంది. పదేళ్లుగా ప్రత్యేక హోదా అంశాన్ని బీజేపీతో కుమ్మక్కై అన్ని పార్టీలు పక్కన పెట్టేశాయని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కచ్చితంగా ప్రత్యేక హోదాను ఇస్తామని అంటున్నారు. ప్రత్యేక హోదాను ప్రజల్లోకి మరోసారి తీసుకెళ్లేందుకు షర్మిల బహిరంగ సభల్లో చెప్పడమే కాకుండా ఇప్పుడు ఏకంగా ఢిల్లీ వేదికగా పోరాటాలు చేయనున్నారు. ఫిబ్రవరి 2న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయనున్నారు. పదేళ్ల క్రితం ప్రత్యేక హోదా పదేళ్లు ఇస్తామని చెప్పిన బీజేపీ మాట తప్పిందని ఇది నమ్మక ద్రోహం అని నిరసన చేపట్టనున్నారు. దీనికి కాంగ్రెస్ అధినాయకత్వం నుంచి సీనియర్ లీడర్లు రానున్నారు. ప్రస్తుతం న్యాయ్ యాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ కూడా ఈ ధర్నాలో పాల్గొంటారని చెబుతున్నారు.

# ఏపీ వైద్య ఆరోగ్యశాఖలో టీచింగ్ పోస్టులు

**విజయవాడ:** ఏపీ వైద్య ఆరోగ్యశాఖలో మరో నోటిఫికేషన్ జారీ అయ్యింది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని మెడికల్ కాలేజీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో మొత్తం 424 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మంగళవారం మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్, లేటరల్ ఎంట్రీ ద్వారా భర్తీ చేయన్నుట్లు బోర్డు మెంబర్ సెక్రటరీ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. 'సూపర్ స్పెషాలిటీలో 169, బ్రాడ్ స్పెషాలిటీలో 255 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేశాం. వీటిలో 169 అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి ఫిబ్రవరి 6న ఓల్డ్ జీజీహెచ్ , హనుమాన్ పేట , విజయవాడ డీఎంఈ కార్యాలయంలో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వాక్ ఇన్ రిక్రూట్మెంట్ జరగనుంద'ని ఆయన తెలిపారు. అలాగే.. బ్రాడ్ స్పెషాలిటీలో 255 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల కోసం ఫిబ్రవరి 1 నుండి 15వరకు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# మంత్రి కాకాణికి కంటి సమస్యలు

**వ్యవసాయంపై బాబును చర్చకు పిలవడం దారుణం**

**మాజీమంత్రి సోమిరెడ్డి ఘాటు విమర్శలు**

నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు కాక రేపుతున్నాయి. తెలుగుదేశం పార్టీ వైఎస్‌ఆర్ సీపీ ముఖ్య నేతల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. అంశాల వారీగా విమర్శలు కంటిన్యూ అవుతున్నాయి. వ్యవసాయంపై చర్చకు రావాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సవాల్ విసిరారు. ఆ ఛాలెంజ్‌పై మాజీమంత్రి, టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందించారు. 'మంత్రి కాకాణి గోవర్ధన్‌కు కంటి సమస్య వచ్చింది. అందుకోసమే వ్యవసాయంపై చర్చకు రావాలని చంద్రబాబును పిలిచారు. గతంలో కాకాణిపై ఉన్న కేసుల గురించి సోమిరెడ్డి ప్రస్తావించారు. కేసుల నుంచి బయట పడేయాలని చంద్రబాబు కాళ్లు పట్టుకోలేదా.? మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయంలో కూర్చొలేదా అని నిలదీశారు. వచ్చే ఎన్నికల గురించి కాకాణిలో కంగారు మొదలైంది. నకిలీ పత్రాల, కోర్టు దొంగతనాలు, కల్తీ మద్యం కేసులు ఆయనను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. సర్వేపల్లిలో కాకాణి గెలవరు. మూడోసారి గెలిస్తే సర్వేపల్లిని అమ్మేస్తాడు. చంద్రబాబు కాళ్లు పట్టుకున్న కాకాణితో ఆయన చర్చకి రావాలా..? అని' సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. నెల్లూరులో చంద్రబాబు నాయుడు రా.. కదలిరా.. బహిరంగ సభ దిగ్విజయం అయ్యిందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అంటున్నారు. రాష్ట్రంలో ప్రజలు తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని వివరించారు. వైసీపీ హయాంలో ఆర్బీకేలు భక్షక కేంద్రాలుగా మారాయిని విమర్శించారు. వాలంటీర్లు, సచివాలయ

# నితీశ్ ఎన్డీఏలో చేరడం సరికాదు

**ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ స్పందన**

న్యూఢిల్లీ: బీహార్‌లో మహాకూటమి విచ్ఛిన్నంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఘాటుగా స్పందించారు. నితీష్ కుమార్ ఎన్డీయేలో చేరి ఉండాల్సిందని కాదని కేజ్రీవాల్ అన్నారు. ఈ క్రమంలో నితీష్ బీజేపీలో చేరి తప్పు చేశారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. నితీశ్ బీజేపీలో చేరితే ఎన్డీయేకు నష్టం వాటిల్లుతుందని..అదే క్రమంలో భారత కూటమి లాభపడుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే చండీగఢ్ మేయర్ ఎన్నికలు రేపు జరగనున్నాయని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. అక్కడి నుంచి భారత కూటమి తొలి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడ ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ కలిసి మేయర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. మరోవైపు ఢిల్లీ పవర్ మేనేజ్‌మెంట్ మొత్తం దేశంలోనే అత్యుత్తమంగా ఉందని కేజ్రీవాల్ అన్నారు. ఇప్పుడు సౌరశక్తిని మరింత మెరుగ్గా వినియోగించుకునేందుకు ఢిల్లీ సిద్ధమైందన్నారు. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ సోలార్ పాలసీ 2024ని ప్రకటించారు. దీని పెద్ద స్పెషాలిటీ ఏంటంటే.. దీన్ని వినియోగించే గృహ వినియోగదారుల కరెంటు బిల్లు జీరోగా మారి నెలకు రూ.700 నుంచి 900 వరకు సంపాదిస్తారు. దీంతోపాటు వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారుల విద్యుత్ బిల్లులు సగానికి తగ్గనున్నాయి. అయితే 2024 సంవత్సరపు పాలసీ ప్రకారం తమ ఇళ్లపై సోలార్ ప్యానెల్స్‌ను అమర్చుకునే వారందరికీ విద్యుత్ బిల్లు ఉచితంగా చేయబడుతుంది. ఎంత కరెంటు వాడినా ఫర్వాలేదు. దేశంలోనే ఢిల్లీలో ద్రవ్యోల్బణం అత్యల్పంగా ఉంది. ఈ విధానంతో ద్రవ్యోల్బణం రేటు మరింత తగ్గుతుంది. ఇన్వెస్ట్ చేసిన వారికి నాలుగేళ్లలో మొత్తం డబ్బు రికవరీ అవుతుందని ప్రకటించారు

# కోవిడ్‌లో ప్రాణాలకు తెగించిన వైద్యులు

**కోవిడ్ అమరుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ**

విజయనగరం : కోవిడ్ సమయంలో వైద్యులు ప్రాణాలకు తెగించి వైద్యం అందించారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.బాస్కరరావు కొనియాడారు. జాతీయ కోవిడ్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళవారం విజయనగరం డిఎంహెచ్ ఓ, ఐఎంఎ అండ్ ఎపిఎన్ఎ, విజయనగరం బ్రాంచ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ముందుగా కోవిడ్ సమయంలో ప్రాణాలు కోల్పోయిన వైద్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ ?. గుర్తు తెలియని రోగంతో వైద్యులు యుద్ధం చేసి ప్రజల ప్రాణాలను కాపాడగలిగారన్నారు. అలాంటి వైద్యుల ప్రాణ త్యాగాలకు గుర్తుగా ఈరోజు నిర్వహించుకోవడం ఎంతైనా అవసరం అన్నారు. వైద్యకళాకాల ప్రిన్సిపల్ పద్మాలీల మాట్లాడుతూ ? కోవిడ్ 19 సమయంలో మరణాన్ని కలిగించే వ్యాధి అయినప్పటికీ వైద్యులు ధైర్యం గా ముందుకు వచ్చి వైద్యం అందించడమనేది గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధప్రదేశ్ ఐ ఎం ఎ ప్రెసిడెంట్ జె.సి.నాయుడు, విజయనగరం ఐ ఎం ఎ ప్రెసిడెంట్ డా.అశోక్ , విజయనగరం ఐఎంఎ సెక్రటరీ డా.ఎల్.శ్రీనువాసరావు, ఐఎంఎ మాజీ అధ్యక్షులు, పిపిడబ్ల్యూఎస్ ఆంధప్రదేశ్ చైర్మన్, విజయనగరం ఎంపిఎన్ఎ ప్రెసిడెంట్ డా.బిగిరిధర్, విజయనగరం ఎపిఎన్ఎ సెక్రెటరీ డా.బి.చంద్రదేవ్ వర్మ , వివిధ నర్సింగ్ స్కూల్ విద్యార్థులు, ఆశావర్కర్లు, వైద్యులు, జిల్లా, పట్టణ వైద్యులు పాల్గొన్నారు.

# వై నాట్ 175 లక్ష్యంతో జగన్



**అమరావతి :**
రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పావులు కదుపుతున్న అధికార వైసీపీ జోరు పెంచుతోంది. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ వ్యూహాలను సిద్ధం చేస్తోంది. సిద్ధం పేరుతో నిర్వహిస్తున్న ఈ సదస్సుల్లో భాగంగా వైసీపీ కేడర్‌కు సీఎం దిశా, నిర్దేశర చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి విజయం ఎంత ముఖ్యమే కేడర్‌కు సీఎం జగన్ తెలియజేస్తున్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలకు చేసిన లబ్దిని వివరించాలని సూచిస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే కేడర్‌కు దిశా, నిర్దేశర చేసే సభగానే వీటిని నిర్వహిస్తున్నారు. సిద్ధం పేరుతో నిర్వహిస్తున్న సభలు విజయవంతమైతే.. ప్రజలలో భారీ ఎత్తున సభలు నిర్వహించాలని వైసీపీ అధినాయకత్వం సన్నాహాలు చేస్తోంది. భీమిలిలో తొలి ఎన్నికల శంఖారావ సభను నిర్వహించిన అధికార పార్టీ.. రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని సభలు ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. భీమిలి సభ విజయవంతం కావడంతో మిగిలిన చోట్ల కూడా వరుస సభలు నిర్వహించేందుకు అనుగుణంగా వైసీపీ నాయకత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి మూడో తేదీన ఏలూరులో సిద్ధం పేరుతో మరో సభను ఏర్పాటు చేయబోతోంది. ఈ సభను కూడా సుమారు మూడు లక్షల మందితో నిర్వహించనున్నట్టు వైసీపీ నాయకులు చెబుతున్నారు. ఈ సభకు ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలకు చెందిన వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో నిర్వహించనున్నారు. ఈ మేరకు వైసీపీ నాయకులు మిథున్ రెడ్డి, ఎమ్మెల్యేలు అబ్బయ్య చౌదరి, ఆళ్ల నానీ, ఇతర నాయకులు సభకు సంబంధించిన ఏర్పాట్లపై సమావేశాన్ని నిర్వహించి ముఖ్య నాయకులకు దిశా, నిర్దేశర చేశారు. ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాకు సంబంధించి ఏలూరులో నిర్వహిస్తున్న సభకు కేడర్‌ను భారీగా తీసుకువచ్చేలా ఆ పార్టీ ముఖ్య నాయకులు క్షేత్రస్థాయిలో పని చేసే నాయకులు, కార్యకర్తలకు సూచిస్తున్నారు. , ాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ అందుకు తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇప్పటికే అభ్యర్థుల మార్పులతోపాటు పలు సర్వేలు నిర్వహిస్తోంది. గెలుపు గుర్రాలను బరిలోకి దించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో సిద్ధం పేరుతో సభలు నిర్వహిస్తోంది. మరోవైపు జోన్లు వారీగా ఉన్న పార్టీ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులతో సమీక్షలను సీఎం నిర్వహిస్తున్నారు. ఇంకోవైపు పెండిరగ్‌లో ఉన్న స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసే పనిని వేగవంతం చేస్తున్నారు. టార్గెట్ 175 దిశగా వైపుగా వైసీపీ వెళుతోంది. ఇందుకోసం అనేక నియోజకవర్గాల్లో అభ్యర్థలను మార్చేస్తున్నారు. కొత్తవారిని తెరపైకి తెస్తున్నారు. కొందరికి టిక్కెట్లు నిరాకరిస్తున్నారు. కొందరిని ఎంపిలుగా నిలబెడుతున్నారు. ఈ క్రమంలో కొందరు పార్టీని వీడివెళుతున్నా పట్టించుకోవడం లేదు.

# చంద్రబాబు నాయుడు నవ్యాంధ్ర ప్రదేశ్ ద్రోహి

**రాజమండ్రి,జనవరి30(నినాదం న్యూస్):**
రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ నిప్పులు చంద్రబాబుకు ఆ దమ్మూ ధైర్యం ఉందా అని సూటిగా ఎంపీ భరత్ ప్రశ్నించారు. నలభై సంవత్సరాల రాజకీయ అనుభం, 14 సంవత్సరాలు సీఎం చేశానని గొప్పలు చెప్పుకోవడం తప్పిస్తే, రాష్ట్రంలో ఏ ఒక్క నియోజకవర్గాన్నైనా తాను రాజమండ్రిని అభివృద్ధి చేసినట్టు, కనీసం నాలుగో వంతైనా చేశావా అని చంద్రబాబును ఉద్దేశించి ప్రశ్నించారు. పుష్కరాలకు రూ.2 వేల కోట్లు శాంక్షన్ చేశావని చెప్పుకోవడం తప్పిస్తే.. ఆ నిధులతో రాజమండ్రిలో ఏమి చేశావో చెప్పగలవా.. చూపగలవా అని ప్రశ్నించారు. పందికొక్కుల్లా బొక్కేసి నీతిపరుల్లా ఫోజులా అని వ్యాఖ్యానించారు. 'నేను ఎంపీగా ఈ నాలుగున్నర ఏళ్ళలో కేవలం రూ.400 కోట్లతో రాజమండ్రి రూపు రేఖలు మార్చా. ఎప్పుడొచ్చామన్నది కాదు.. ఎంత అభివృద్ధి ఎవరి కాలంలో జరిగిందనేది ప్రధానం. పార్లమెంటులో నేను మాట్లాడినట్టుగా నీ పార్టీ ఎంపీలు గత పది సంవత్సరాల రికార్డు పరిశీలించి చెప్పు. రాష్ట్ర, జాతీయ సమస్యలపై లోక్‌సభలో ఎక్కువగా మాట్లాడిరది నేనే. నీకేమైనా దమ్మూ ధైర్యం ఉంటే రాజమండ్రిలో ఎమ్మెల్యేగా నాపై పోటీ చేయి. నవ్వు కాకపోతే నీ కొడుకు పప్పు సుద్ద లోకేష్ నైనా ఇక్కడికి పంపి నన్ను ఓడిరచు' అని భరత్ సవాల్ విసిరారు. ఆవ భూములలో రూ.150 కోట్లు కొట్టేశానని, వర్కులో 15 శాతం తీసుకుంటానని అభాండాలు వేశావు. ఒక్క దాంట్లో అయినా నిరూపించగలవా అని చంద్రబాబును ఉద్దేశించి ఎంపీ భరత్ సూటిగా ప్రశ్నించారు. ఏ ఒక్కటి నిరూపించినా రాజకీయాలు వదిలేస్తా అన్నారు. నేను ఇక్కడే పుట్టా, ఇక్కడే పెరిగా. నా ఊరును అభివృద్ధి చేయాలనే కాంక్ష తప్పిస్తే రాజకీయాలను అడ్డుపెట్టుకుని సంపాదించాలనే యావ నీకులా నాకు లేదన్నారు. రాజమండ్రి నగరం జేఎన్ రోడ్డులోగల పార్కును మహా నాయకుడు ఏకేసీ పేరు పెడితే..దానిని ఎన్టీఆర్ పార్కుగా 2015లో తీర్మానం చేసేసి ఎలా మారుస్తారని ప్రశ్నించారు. మేము తీర్మానిస్తున్నాం..ఈ పార్కుకు గతంలో ఏదైతే పేరు ఉందో, 'ఏకేసీ పార్కు'గా అలానే ఉండాలని. ఈ విషయమై కలెక్టర్, కమిషనర్ కు పంపిస్తానని అన్నారు. రాజమండ్రి నగరంలో టీడీపీ చోటా మోటా నాయకులు ప్లెక్సీలు పెట్టుకుని ఆనందిస్తున్నారని ఎంపీ భరత్ ఎద్దేవా చేశారు. ఆర్ట్స్ కళాశాలలో అ, `లథెటిక్ ట్రాక్ ను సుమారు రూ.30 లక్షలతో కామాక్షి ఇండస్ట్రీస్‌ మురళి, ఆర్ఎంసీ నిర్మిస్తే..అక్కడ ప్లెక్సీలు టీడీపీ వాళ్ళు పెట్టుకోవడానికి సిగ్గులేదా అని ప్రశ్నించారు. అలాగే టెన్నిస్ కోర్టుకు గతంలో శాప్ రూ.25 లక్షలు శాంక్షన్ చేసిందట. కానీ పనులు గాలికొదిలేశారు. కాంట్రాక్టరే వదిలేశాడు. నేను ఎంపీ అయిన తరువాత పోలీసు డిపా, `టం, `మెంట్ సహకారంతో అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేశానని



చెప్పారు. అక్కడ టీడీపీ ప్లెక్సీలు. మచ్చుకు చేసిందేమీ లేదు కానీ..ప్లెక్సీలకు కొదవలేదన్నారు. ఒకే కుటుంబంలో మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చేసినా చెప్పుకునేందుకు ఒక్క అభివృద్ధి పని చేయలేదన్నారు. నేను చేసింది ఏమిటో ఈ నగర ప్రజలు చెబుతారని అన్నారు. రాజకీయాలను అడ్డుపెట్టుకుని వడ్డీ వ్యాపారాలు, చిట్ల వ్యాపారాలతో ప్రజలను బెదిరించే వారికి ఎందుకు ఓట్లు వేయాలని ఎంపీ భరత్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భీమిలి సిద్ధం సభ కనీవినీ ఎరుగని విజయం

**మీడియా సమావేశంలో మంత్రి అంబటి రాంబాబు**

అమరావతి : భీమిలిలో వైఎస్సార్‌సీపీ నిర్వహించిన 'సిద్ధం' సభ కనీవినీ ఎరుగని రీతిలో విజయం సాధించిందని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. తొలిసభ విజయం పార్టీ క్యాడర్‌కు మరింత నూతనోత్తేజం ఇచ్చిందని అన్నారు. అంబటి రాంబాబు మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నాలుగున్నరేళ్లుగా అందించిన సంక్షేమ పాలనను సీఎం జగన్ తెలియజేశారని అన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వంలోని వైఫల్యాలను కూడా సీఎం జగన్ వివరించారని తెలిపారు. సీఎం జగన్ వేసిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేకపోతున్నారని అన్నారు. చంద్రబాబు కూడా సభలు నిర్వహిస్తున్నా ప్రజాస్పందన లేదని అంబటి ఎద్దేవా చేశారు. తాను ఇది చేశానని చెప్పుకునే స్థితిలో కూడా చంద్రబాబు లేరని అన్నారు. చంద్రబాబు పరిపాలన అంతా తన వర్గం కోసమే జరిగిందని ప్రజలకు కూడా తెలుసని అన్నారు. ప్రజలను మభ్యపెట్టాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చేసిన మేలును సీఎం జగన్ స్పష్టంగా చెప్పారని అన్నారు. చంద్రబాబుకు ఏం విజన్ ఉందో చెప్పగలరా? అని ప్రశ్నించారు. స్కిల్ స్కామ్ కేసులో పట్టుబడి చంద్రబాబు 53 రోజులు జైలులో ఉన్నారని తెలిపారు. తాను తప్పు చేయలేదని మాత్రం చెప్పలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఆరోగ్యం బాగాలేదన్న కారణంతోనే బెయిల్ తెచ్చుకున్నారని మండిపడ్డారు. అందితే జుట్టు.. లేకుంటే కాళ్ల ఇదే చంద్రబాబు విజన్ అని దుయ్యబట్టారు. మేనిఫెస్టోతో మళ్లీ మోసం చేసేందుకు చంద్రబాబు బయలుదేరారని ధ్వజమెత్తారు. సాధ్యం కాని హామీలు కూడా నెరవేరుస్తామని చంద్రబాబు చెబుతారని మండిపడ్డారు. చంద్రబాబు శరీరంలో అణువణువూ విషమే ఉందన్నారు. చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలని తెలిపారు. మేనిఫెస్టోను తొలగించడమే చంద్రబాబు విజన్ అని మండపడ్డారు. ఎన్నికలు అయ్యాక వీరంతా హైదరాబాద్‌కు వెళ్లిపోతారని అంబటి అన్నారు. ఏపీలో ఇల్లు కూడా లేని వారందరూ హడావుడి చేస్తున్నారని మండిపడ్డారు. పవన్ కల్యాణ్ సిద్ధం అంటున్నారు... దేనికి సిద్ధం? అని సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు పల్లకి మోసేందుకు సిద్ధమా? అని ఎద్దేవా చేశారు. మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసిన నాయకుడు చంద్రబాబు అని మండిపడ్డారు. పేదలకు సంక్షేమ పాలన అందించడమే సీఎం జగన్ విజన్ అని అంబటి తెలిపారు.

# ప్రధాని మోదీకి వైఎస్ షర్మిల లేఖ.. ఎందుకంటే..?

**అమరావతి:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ(PM Modi)కి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల(YS Sharmila) మంగళవారం నాడు లేఖ రాశారు. ఏపీ పునర్విభజన చట్టంలోని హామీలు అమలు చేయలేదని అంశాల వారీగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంబంధించి AP పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లో పేర్కొన్న అపరిష్కృత వాగ్దానాలపై మీ దృష్టికి తీసుకువస్తున్నానంటూ లేఖలో పేర్కొన్నారు. విభజన జరిగిన ఒక దశాబ్దం తర్వాత కూడా ఏపీకి రాజధాని నగరం లేకుండా చేశారని లేఖలో తెలిపారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, ఎన్నికల వాగ్దానాలను అమలు పరచలేదని వివరించారు.పదేళ్లు కావస్తున్నా నేటికీ ఒక్క హామీ కూడా నెరవేరలేదన్నారు. విభజన జరిగిన దశాబ్దం తర్వాత కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజలు మోసపోయారనేది వాస్తవమని చెప్పారు. నేడు, రాష్ట్రం గందరగోళం, నిస్సహాయత స్థితిలో ఉందన్నారు. ప్రత్యేక హోదా ఇస్తానని ఆనాటి ప్రధాని చెప్పారని.. ఇందుకు ఒక స్పష్టమైన ఉదాహరణ ఉందన్నారు. కానీ ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఈ డిమాండ్‌ను పూర్తిగా విస్మరించిందన్నారు. పర్యవసానంగా నేడు, AP పురోగతి, అభివృద్ధి లేకుండా పోయిందని వివరించారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రాజెక్టు జాతీయ హోదాను నీరుగార్చయని మండిపడ్డారు. పోలవరం రాష్ట్ర ప్రజల హక్కు అని... ఈ రోజు ప్రాజెక్ట్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ఉందన్నారు. ఈ అంశాలను 5.5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున తాము విజ్ఞప్తిని చేస్తున్నామని తెలిపారు. ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించి ఈ వాగ్దానాలను నెరవేర్చాలని షర్మిల లేఖలో డిమాండ్ చేశారు.



# కన్నా ప్రచారంపై రాళ్లదాడి

**తీవ్రంగా ఖండిరచిన ప్రత్తిపాటి**

పల్నాడు : మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ప్రచారంపై వైసీపీ రాళ్ల దాడిని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తీవ్రంగా ఖండిరచారు. వైసీపీ రౌడీలు, గంజాయి స్మగ్లర్ల పార్టీ అని మరోసారి నిరూపితమైందని విమర్శించారు. రౌడీయిజం, భౌతికదాడులతో ప్రతిపక్షాలను భయపెట్టాలని చూస్తున్నారన్నారు. తొండపి ఘటనకు పూర్తి బాధ్యత మంత్రి అంబటి , వైసీపీ నాయకత్వానిదే అని అన్నారు. అంబటి తలకిందులుగా తపస్సు చేసినా సత్తెనపల్లిలో గెలిచే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దాడి చేసిన వారిని, దాడి చేయించిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు.
కాగా.. కన్నా ప్రచార కార్యక్రమంపై కొందరు వ్యక్తుల దాడి తీవ్ర కలకలం రేపింది. గత రాత్రి పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలంలోని తొండపి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా కన్నా లక్ష్మీనారాయణ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొందరు వ్యక్తులు రాళ్లతో దాడి చేశారు. లైట్లు ఆర్పివేసి మరీ భవనాలపై నుంచి ఒక్కసారిగా రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో కన్నా లక్ష్మీనారాయణ పీఏ స్వామికి, పలువురు టీడీపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. దీంతో తొండపిలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.

# స్టైల్ మార్చేసిన చంద్రబాబు.. జగన్‌ను ఉతికారేస్తున్నారుగా!

అమరావతి: ఏపీలో ఎన్నికలు సమీపిస్తుడడంతో టీడీపీ(TDP), వైసీపీ(YSRCP) నేతల మధ్య విమర్శలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటూ రాజకీయ రణరంగాన్ని తలపిస్తున్నారు. తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు(Nara Chandrababu Naidu) వరుసగా సభల్లో పాల్గొంటూ సీఎం వైఎస్ జగన్(CM YS Jagan)పై విమర్శల బాణాలు ఎక్కుపెడుతున్నారు. సీఎం జగన్ ఈ మధ్య పాల్గొన్న సభల్లో చంద్రబాబుకు కౌంటర్ ఇచ్చారు. దీనికి ప్రతిగా చంద్రబాబు రీ కౌంటర్లు ఇచ్చారు. జగన్ డైలాగ్‌లను గుర్తుచేస్తూ చంద్రబాబు పర్ఫెక్ట్ కౌంటర్లు ఇచ్చారు. టీడీపీ అధినేత పూర్తిగా స్టైల్ మార్చి.. రొటీన్ స్పీచ్‌లకు భిన్నంగా జగన్, వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'మీ బిడ్డ అనే జగన్ స్లోగన్‌కు.. కాదు అతను క్యాన్సర్ గడ్డ' అంటూ ఎద్దేవా చేశారు. 'సిద్ధం అని జగన్ ఓ సభలో అంటే... దానిని గుర్తు చేస్తూ ఓడించడానికి జనం సిద్ధం' అంటూ చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రజలే స్టార్ క్యాంపెయినర్లని సీఎం జగన్ అంటే... అవును జగన్ పతనానికి జనమే స్టార్ క్యాంపెయినర్లు అని చంద్రబాబు అన్నారు. విశ్వాసనీయత అనే జగన్ గొప్పలపై....లైవ్ లో వీడియోలు వేసి మరీ ప్రశ్నించారు. భిన్నంగా, సూటిగా, ఘాటుగా చంద్రబాబు ప్రసంగాలు ఆకట్టుకుంటున్నాయి. దీంతో తెలుగు తమ్ముళ్లు ఆనందంలో మునిగి తేలుతున్నారు. లెక్కలు, అంకెల స్థానంలో చంద్రబాబు ప్రసంగాల్లో సామెతలు, సుమతీ శతకాలు ఉండడం గమనార్హం.

# ఎసిబి కస్టడీకి శివబాలకృష్ణ

**8రోజులు అనుమతిస్తూ నాంపల్లి కోర్టు ఆదేశాలు**

**అనుమతులు, ఆస్తులపై లోతైన విచారణ**

హైదరాబాద్ : ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయిన హెచ్‌ఎండిఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణను 8 రోజుల కస్టడీకి ఏసీబీకి అనుమతి ఇస్తూ మంగళవారం నాంపల్లి ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎనిమిది రోజుల పాటు బాలకృష్ణను ఏసీబీ అధికారులు విచారించనున్నారు. విచారణ సందర్భంగా బ్యాంక్ లాకర్లు ఓపెన్ చేయనున్నారు. శివ బాలక్రిష్ణ మోసాలపై ఏసీబీ అధికారులు విచారణ చేయనున్నారు. శివ బాలకృష్ణ పని చేసిన సమయంలో ప్రాజెక్ట్ ఫైల్స్ అన్ని పరిశీలించాలని ఏసీబీ నిర్ణయించింది. ఈ మేరకు హెచ్‌ఎండిఏ నుంచి ఫైల్స్‌ను తెప్పించుకుని విచారణ చేయనున్నారు. 10 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ కోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిపిన నాంపల్లి ఏసీబీ కోర్టు 8 రోజుల కస్టడీకి అనుమతిచ్చింది. వివిధ మీడియాల్లో వచ్చిన కథనంపై అధికారులు విచారణ వేగవంతం చేయనున్నారు. పుప్పాలగూడలో రూ. వేయి కోట్లు ప్రాజెక్టు అనుమతులపై అవకతవకలు జరిగాయని.. దానికి సంబంధించిన ఫైల్స్ హెచ్‌ఎండిఏ ఇవ్వాలని కోరుతూ సంబంధిత అధికారులకు ఏసీబీ లేఖ రాసింది. హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్.. ప్రస్తుత రెరా సెక్రటరీ శివబాలకృష్ణ, ఆయన బంధువుల ఇళ్లు, కార్యాలయాలలో ఏసీబీ ఆధికారులు ఐదు రోజుల క్రితం సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో.. ఎనిమిది బృందాలుగా విడిపోయిన ఏసీబీ అధికారులు బుధవారం తెల్లవారుజామున 5 గంటల నుంచే రాష్ట్రవ్యాప్తంగా 17 చోట్ల సోదాలు చేశారు. మణికొండలోని ఆయన నివాస గృహంలో, అమీర్‌పేటలోని హెచ్‌ఎండీఏ కార్యాలయంలో కూడా తనిఖీలు చేశారు. శివబాలకృష్ణ.. అధికార దుర్వినియోగానికి పాల్పడడం ద్వారా కోట్లాది రూపాయల ఆస్తులు అక్రమంగా కూడబెట్టినట్టు వచ్చిన ఆరోపణలు, వాటిపై తాజా ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు.

# మాయమాటలతో వృద్ధుడికి టోకరా

**బంగారు గొలుసుతో ఉడాయించిన లేడీలు**

**రంగంలోకి దిగి పట్టుకున్న పోలీసులు**


హైదరాబాద్ : ఇద్దరు మహిళలు బ్యూటీ పార్లర్‌లో పనిచేస్తూ..ఓ వృద్ధుడిని మోసగించి అడ్డంగా దొరికిపోయారు. ఇద్దరూ ఓ పార్లర్‌లో బ్యూటీషియన్లుగా పని చేస్తున్నారు. చివరకు వారిద్దరూ జైల్లో ఊచలు లెక్కించాల్సి వచ్చింది. హైదరాబాద్‌లోని నాగోల్‌లో వృద్ధుడిపై వలపు వల విసిరి.. బంగారు గొలుసు కొట్టేసిన ఇద్దరు కిలాడీ లేడీలను అరెస్ట్ చేశారు పోలీసులు. వృద్ధుడి ఇంటికొచ్చి.. అతన్ని మాటల్లో పెట్టి బంగారు చైన్‌ను దొంగిలించారు . వృద్ధుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు.. మాయలేడీలను మాటు వేసి పట్టుకున్నారు. మేడ్చల్‌కు చెందిన పసుపులేటి శిరీష(36), ఎన్టీఆర్ నగర్‌కు చెందిన ఉన్నీసా బేగం అలియాస్ సమీనా(40). ఇదదరూ బ్యూటీషియన్లుగా పని చేస్తూనే.. ఘరానా మోసాలకు పాల్పడుతున్నారు. చేసే పనితో వస్తున్న డబ్బులు చాలక.. సులువుగా సంపాదించేందుక మాస్టార్ ప్లాన్స్ వేస్తుండేవారు. ఈ క్రమంలోనే.. వీరిద్దరికీ నాగోలు మత్తుగూడ సమీపంలోని ఓ హోటల్‌లో ఇటీవల ఓ వృద్ధుడితో పరిచయం ఏర్పడిరది. ఫోన్ ద్వారా వీరిద్దరూ ఆ వృద్ధుడితో రొమాంటిక్‌గా మాట్లాడుతూ వలపు వల విసిరారు. ఈ క్రమంలోనే హోటల్‌కు రమ్మని అతన్ని పిలిచారు. అయితే, ఇంట్లో ఎవరూ లేరని, మీరే రావాలంటూ ఇద్దరు మహిళలకు వృద్ధుడు చెప్పాడు. దాంతో ఇద్దరు మహిళలు.. అతని ఇంటికి వెళ్లారు. అతన్ని మాటల్లో పెట్టి మెడలోంచి 2 తులాల బంగారం చైన్ లాక్కొని పరారయ్యారు. దీంతో ఖంగుతిన్న వృద్ధుడు.. పోలీసులను ఆశ్రయించాడు. జరిగిన విషయాన్ని పోలీసులకు చెప్పాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితులను అరెస్ట్ చేశారు. వృద్ధుడి వద్ద నుంచి దోచుకున్న బంగారు గొలుసు స్వాధీనం చేసుకుని, ఇద్దరు మహిళలను రిమాండ్‌కు తరలించారు.

## సంపాదకీయం

# దేశంలో కులగణన రాజకీయాలు !

దేశంలో కుల రాజకీయాలు, వర్గ రాజకీయాలు నడుస్తున్నాయి. రాజకీయ నాయకుల ఎజెండా ఓట్లు కొల్లగొట్ట డమే తప్ప మరోటి కాదు. కులాల వారీగా విభజించి ఓట్లు కొల్లగొట్టే ఎత్తులకు ప్రయత్నాలు మొదల య్యాయి. దీనిని అడ్డుకోవాలన్న ధ్యాస మేధావివర్గంలో లేకుండా పోతోంది. బీహార్‌లో మొదలైన కులగణన చిచ్చు..ఇప్పుడు దేశంలో క్యాన్సర్‌లా విస్తరిస్తోంది. నిజానికి ఆర్థిక అసమానతలపై జనాభా గణన జరగాలి. ఏ గ్రామానికి వెళ్లినా ఉన్నవారెవరో..లేని వారెవరో ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ఇళ్లు ఉన్నవారు లేని వారు కూడా కనిపిస్తారు. ఆర్థికంగా బలవంతులు ఎవ్వరో..బలహీనులు ఎవ్వరో కని పిస్తుంది. అంతెందుకు ఇప్పుడున్న తెల్ల రేషన్ కార్డుదారుల్లో వేలాదిమంది ఆర్థికంగా ఉన్న తవర్గాలు ఉన్నాయి. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్ పొందేందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో తెల్ల కార్డులు పొందారు. ఈ రెండు రాష్ట్రాల్లో కార్డుల ఆధారంగా వారి ఆర్థికస్థి తిగతులను లెక్క కట్టగలమా అన్నది చెప్పాలి. కులగణన చేపట్టాలని ఇరు తెలుగు రాష్ట్రాల్లో తీసుకున్న నిర్ణయం వల్ల కులాల సంఖ్య తేలవచ్చు.. కానీ ఆర్థికస్థితిగతులు తేలవు. కులాల కుంపట్లు పోవాలని కోరుతున్న వారే ఇప్పుడీ కులగణనకు పూనుకోవడం దారుణం. కార ణమేంటంటే కులాల వారీగా ఓట్లు పొందాలన్న రాజకీయ కారణమే వారిని ఇలా చేయిస్తోంది. సామాజిక వెనకబాటుతనం గతంలో లాగా లేదు. కులాల మధ్య అంత రాలను తొలగించాల్సిందే. సమాజంలో అంతా ఒక్కటే అన్న భావన పెంపొందించే చర్యలు కావాలి. కులాల ఆధారంగా ఇది సాధ్యం కాదు. దేశ రాజకీయాల్లో ఇప్పుడు వీస్తున్న గాలి కులగణన, అంటే వెనుకబడిన తరగతుల జనాభా లెక్కలు తేల్చడం, కులాల వారీగా జన గణనను చేపట్టడం మాత్రమే అవుతుంది. అలాంటి వారి ఆర్థిక స్థితిగతులను కూడా చేపడితే..ముున్ముందు వెకబడిన వర్గాలకు ఏవైనా పథకాలు అమలు చేయాలన్నప్పుడు ఇలాంటి వారిని గుర్తించడం సులవు కాగలదు. జాతీయ స్థాయిలో దీనిని నిర్వహించడానికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరాకరించింది. ఇది సమాజాంలో అసంతృప్తులకు, విభ జనకు కారణం అవుతుందని భావించారు. ఇది ముమ్మాటికీ నిజం. దీంతో సమాజంలో చీలిక వస్తుంది. అంతరాలు ఏర్పడుతాయి. అయితే ఈ వాదాన్ని ఎవ్వరు కూడా పట్టించు కోవడం లేదు. కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో కులగణనకు అంగీకరించింది. ఈ క్రమంలో తెలంగాణలో కులగణనకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూనుకుంటోంది. గతంలోనే బీహార్ లోని నితీశ్ కుమార్ నాయకత్వంలోని జెడి (యు), ఆర్‌జెడిల మహాఘట్ బంధన్ ప్రభుత్వం తొలిసారిగా ఆ రాష్ట్రంలో కులప్రాతి పదిక జనాభాలెక్కల సేకరణను పూర్తి చేసింది. ఆంధ్రప్రదేశ్ కూడా దీనిని చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణన ఆవశ్యకతను గుర్తించి తాము అధికా రంలోకి వస్తే జాతీయ స్థాయిలో దీనిని జరిపిస్తామని ప్రకటించారు. తెలంగాణలో కులగ ణనను చేపడతామని మొన్న జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచార సమయంలో రాహుల్ గాంధీ వాగ్దానం చేశారు. అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తాజాగా నిర్ణయం తీసుకొంది. త్వరలో జర గబోయే బడ్జెట్ సమావేశాల్లోనే కుల గణనకు సంబంధించిన బిల్లు ప్రవేశపెడతారని తెలుస్తు న్నది. దీనికి సంబంధించిన విధివిధానాల ఖరారుకు ప్రత్యేక కమిటీ వేసి బీహార్‌లో జరిగిన పద్ధతిని అధ్యయనం చేయించనున్నారని సమాచారం. రాష్ట్రంలో కులగణన చేప ట్టబోతున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాహుల్ గాంధీ అభినందించారు. ఎందు కంటగే ప్రకటించిన హామీ మేరకు ముందుకు సాగుతున్నారు. నిజానికి దీని అవసరం లేదని వారు గుర్తించడం లేదు. సమాజంలో అంతరాలను తొలగించే ప్రయత్నం కానీ, అధ్యయనం కానీ జరగడం లేదు. దేశంలో అత్యధిక జనం ఇంకా పేదరికంలోనే మగ్గు తున్నారు. సగానికి మించిన జన సంఖ్య సరైన తిండి, ఇల్లు, ఇతర మానవీయ జీవన సౌక ర్యాలకు దూరంగా బతుకుతున్నారు. ఈ పేదరికం అన్నది కులాన్ని అంటిపెట్టుకొని లేదు.. ఉన్నతవర్గాలుగా చెబుతున్న అనేక కులాల్లో పేదలు లెక్కకు మిక్కిలి ఉన్నారు. బ్రాహ్మణ వర్గాల్లో నేటికీ యాచకవృత్తితో బతుకుతున్న వారు లక్షల్లో ఉన్నారు. వీరిని ఉన్నత కులాలుగా పిలుస్తున్నా..వీరికి ఏ పథకం అందడం లేదు. నిజానికి భారతదేశంలో శ్రామిక వర్గాలకు చెందిన వారే ఇప్పటికీ దుర్భర దారిద్యంలో ఉన్నారు. ఇందులో అన్ని కులాల వారు ఉన్నారు. తమ బతుకుదెరవు కోసం వీరు నిత్యకూలీలుగా ఉన్నారు. వీరికి సరైన న్యాయం జరగాలంటే కులాలవారీ జనగణన అవసరం లేదు. కుటుంబాల ఆధారంగా ఆర్థిక గణన జరగాలి. కొత్తగా మరికొన్ని కులాల వారికి రిజర్వేషన్లు కల్పించాలన్న ఆలోచనలు కూడా మంచిది కాదు. అమెరికాలో నేటికీ కులాల ఆధారంగా లెక్కలు తీయడం లేదు. ఇక్కడి నుంచి అక్కడికి వెళ్లిన వారు తమ కులాల గురించి మాట్లాడడం లేదు. బ్రిటిష్ వారు 1931లో సేకరించిన కులాలవారీ లెక్కల తరవాత సమాజంలో మార్పులు వచ్చాయి. అనేక కులాల వారు స్వశక్తితో పైకి వచ్చారు. తమకంటే హోదాను ఏర్పరచుకున్నారు. సమాజంలో ఉన్నతవర్గాలుగా చెలామణి అవుతున్నారు. ప్రభుత్వాలు ఇప్పటికీ కులాల కుంపట్ల మీదనే ఆధారపడుతున్నాయి. ఏ వర్గానికి, ఏ మేలు చేయాలన్నా కులాల ఆధా రంగానే లెక్కలు వేస్తున్నారు. ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. నిజానికి సమగ్ర సామాజిక సర్వే తప్పనిసరి. విద్య, ఉద్యోగాల్లో దక్కుతున్న రిజర్వేషన్లు అర్హులకు దక్కడం లేదు. రిజర్వేషన్లు పొందిన వారు ఆర్థికంగా బాగుపడ్డా ఇంకా కులాల ఆధారంగా లబ్ది పొందుతు న్నారు. దీనిని తొలుత నిర్మూలించాలి. కులాల ఆధారంగా రిజ ర్వేషన్లు ఇవ్వడం మంచిదే అయినా.. అర్హులను కూడా గుర్తించాలి. అర్హులకే ప్రభుత్వ పథకాలు అందాలి. ఆర్తిక అసమానతలే ఇందుకు గీటురాయి కావాలి. కులగణన ఆధారంగా కేవలం రాజకీయంగా మాత్రమే లబ్ది పొందగలరని భావించాలి.

# వైసిపి ఖాళీ



**రాజమండ్రి:**
రాష్ట్రంలో ఎన్నికలు అయిపోగానే వైసీపీ ఖాళీ అవుతుందని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. వైసీపీలో తిరుగుబాటు మొదలైం దని.. ఆ పార్టీ నుంచి పోటీ చేయాలంటేనే ఎమ్మెల్యేలంతా భయపడతున్నారని ఎద్దేవా చేశారు. ఈ ఐదేళ్లలో ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం ఏనాడూ శ్రద్ధ పెట్టలేదని విమర్శిం చారు. వైసీపీని గద్దె దించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని.. త్వరలోనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ – జనసేన గెలుపును ఎవరూ ఆపలేరని పేర్కొన్నారు.రాజమండ్రిలో సోమవారం నిర్వహించిన 'రా.. కదలిరా' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వైసీపీ నేతలు నడిరోడ్డుపైనే మహిళలను వేధి స్తున్నారని.. వారి జోలికి వస్తే వైసీపీకి అదే చివరి రోజు అవుతుందని చంద్రబాబు హెచ్చ రించారు. ప్రజల కోసం వైసీపీ నేతల మాటలు భరిస్తున్నా మని.. అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీతో సహా చెల్లిస్తామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సైకో పాలన నడుస్తోం దని.. ఆ ఉన్మాది పాలనలో అందరం బాధితు లమేనని చెప్పారు. సీఎం జగన్ అన్ని వర్గాలను మోసం చేశారని మండిపడ్డారు. 'ఉద్యోగం అడిగితే గంజాయి ఇస్తున్నారు. ఆకు కూరలు దొరకడం లేదు కానీ రాష్ట్రమంతా గంజాయి దొరుకుతుంది. దానికి బానిసల్ని చేసి యువత భవిష్యత్ ను నాశనం చేస్తున్నారు.' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ చెప్పేవన్నీ నీతులని.. చేసేవన్నీ సైకో పనులని చంద్రబాబు దుయ్యబట్టారు. దళితులెవరైనా ప్రశ్నిస్తే వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. నాలుగున్న రేళ్లలో 6 వేల దాడులు చేశారని.. 188 మందిని పొట్టన పెట్టుకున్నారని ఆరోపిం చారు. 'మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్ ను పిచ్చోణ్ని చేసి చంపారు. కోడికత్తి శ్రీని ఐదేళ్ల నుంచి జైలులో ఉన్నారు. సామాజిక న్యాయమంటే ఇదేనా.?' అని ప్రశ్నించారు. పన్నుల బాదుడుతో జగన్ పేదల రక్తం తాగు తున్నారని.. ప్రభుత్వంలో 9 సార్లు ఛార్జీలు పెంచారని మండిపడ్డారు. ఎన్నికల్లో వైసీపీని భూ స్థాపితం చేయాలని ప్రజలకు పిలుపుని చ్చారు. అటు, రాజమండ్రి కాతేరు 'రా.. కదలిరా' సభలో చంద్రబాబుకు ప్రమాదం తప్పింది. ఆయన వేదికపై నుంచి కింద పడబోగా వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆయన్ను పట్టుకున్నారు. రాజాన గరం టికెట్ ను జనసేనకు కేటాయించడంపై బొడ్డు వెంకటరమణ వర్గీయులు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొంది. స్టేజ్ పై నుంచి చంద్రబాబు దిగు తుండగా.. కార్యకర్తలు దూకుడుగా దిగడంతో ఆయన తూలి కింద పడబోయారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆయన్ను పట్టుకున్నారు. కార్యకర్తల తీరుపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంయమనం పాటిం చాలని సూచించారు. రాజానగరం అసెంబ్లీ స్థానంలో టీడీపీయే పోటీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ప్రకటన చేయాలని పట్టుబట్టారు. అయితే, ఈ విషయమై కార్యకర్తలకు చంద్రబాబు సర్ధిచెప్పే ప్రయత్నం చేశారు. వీరికి పార్టీ సీనియర్లు కూడా సర్ధిచెప్పేందుకు యత్నించారు. వెంక టరమణ వర్గీయులు స్టేజీపై ఒక్కసారిగా తోసుకువచ్చారు. ఈ క్రమంలోనే టీడీపీ కార్య కర్తలు ఒక్కసారిగా దూకుడుగా దిగడంతో చంద్రబాబు పట్టు తప్పి కింద పడబోయారు.

## బీబీ నగర్ ఎయిమ్స్‌పై
# నివేదిక సిద్ధం చేయండి

**కొడంగల్‌లో మెడికల్, నర్సింగ్ కాలేజీల ఏర్పాటుకు పరిశీలన**
**ప్రజల డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలి**
**ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు**

హైదరాబాద్:
తెలంగాణలో వైద్య కళాశాల ఉన్న ప్రతీచోట నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలు ఉండాలని.. ఇందు కోసం కామన్ పాలసీని తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డిఅధికారులను ఆదేశించారు. సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖపై సోమవారం ఆయన సమీ క్షించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజన ర్సింహ, సీఎస్ శాంతికుమారి, ప్రిన్సిపాల్ సెక్రటరీ శేషాద్రి, ఆరోగ్య శాఖకు సంబంధించిన ఇతర ఉన్నతాధికారులు ఈ సమా వేశంలో పాల్గొన్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో వైద్య సేవలు పూర్తిస్థా యిలో అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశిం చారు. దీని ద్వారా ఉస్మానియా, నిమ్స్ ఆస్పత్రులపైనా భారం తగ్గు తుందని అభిప్రాయపడ్డారు. అలాగే, ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల ప్రజలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఎయిమ్స్‌ను సందర్శించి నివేదిక సమర్పించాలని సూచించారు. వైద్య సేవల కోసం అవసరమైతే తానే స్వయంగా కేంద్రమంత్రిని కలిసి వివరిస్తానని అన్నారు. కొడంగల్ లో మెడికల్, నర్సింగ్ కాలేజీల ఏర్పాటును పరి శీలించాలని నిర్దేశించారు. ఈ సందర్భంగా ఉస్మానియా విస్తర ణలో సమస్యలను అధికారులు సీఎంకు వివరించారు. ఆస్పత్రి హెరిటేజ్ భవనంపై మంగళ వారం హైకోర్టులో విచారణ ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా.. ఉన్నత ష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని.. డిజిటల్ హెల్త్ ప్రొ, ల్ కార్డును ఒక యూనిక్ నెంబరుతో అనుసంధానించాలని సూచించారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో సరైన వైద్యం అందించే వీలుంటుందని అన్నారు. ఈ హెల్త్ ప్రొ, ల్ కార్డుతో ఆరోగ్యశ్రీని అనుసం ధానం చేయాలని పేర్కొన్నారు. అలాగే, ఆరోగ్యశ్రీకి తెల్లరేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధన సడలించే అంశాన్ని కూడా పరిశీ లించాలని అధికారులకు నిర్దేశిర చారు. వరంగల్, ఎల్బీ నగర్, సనత్ నగర్, అల్వాల్ లో టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. వైద్యుల కొరత లేకుండా మెడికల్ కాలేజీలను ఆసుపత్రులకు అను సంధానంగా ఉండేలా చూడాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం కేవలం హైదరాబాద్ పైనే ఆధార పడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. ఏరియాల వారీగా ఎక్కడికక్కడ వైద్య సదు పాయాలు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చూడాలన్నారు. సంబంధిత మెడికల్ కాలేజీల్లో ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. మెడికల్ కాలేజీలతో అనుసంధా నంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో హౌస్ కీపింగ్ మెయింటెనెన్స్ నిర్వహణ బాధ్యతను పెద్ద ఫార్మా కంపెనీలకు అప్పగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో ఏదో ఒక ఆసుపత్రిలో దీన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని సూచించారు. అలాగే, రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అమలు తీరుపైనా అధి కారులతో చర్చించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో అనుసంధా నంగా ఉన్న టీచింగ్ హాస్పిటల్స్, ప్రభుత్వ ఆస్పత్రులకు పెండిరగ్ లో ఉన్న రూ.270 కోట్ల ఆరోగ్య శ్రీ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. అటు, ప్రైవేటు ఆసుపత్రుల ఆరోగ్యశ్రీ బిల్లులను ప్రతీ మూడు నెలలకోసారి విడుదల చేసేలా ఒప్పందం కుదు ర్చుకోవాలని నిర్దేశిరచారు. అలాగే, జూనియర్ డాక్టర్స్, ఆశా వర్కర్స్, స్టాఫ్ నర్సుల జీతాలు ప్రతి నెలా క్రమం తప్పకుండా అందించేలా చూడాలన్నారు. 108, 102 సేవల పనితీరుపైనా ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సేవలందేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు.

## ప్రియాంక కోసం
# కర్నాటక పట్టు

**ఇక్కడి నుంచి పోటీ చేయించాలనే ఒత్తిడి**
**తెలంగాణలో సోనియా కోసం ఎదురుచూపు**

బెంగళూరు :
త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ప్రియాంక గాంధీ రాష్ట్రం నుంచి పోటీ చేస్తారని గత రెండురోజులుగా చర్చ జరు గుతోంది. ఢల్లీ నుంచి బెంగళూరు దాకా ఇదే హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే తెలంగాణ నుంచి సోనియాను పోటీ చేయించా లన్న చర్చ సాగుతోంది. లేదా ఆమెను రాజ్యసభకు పంపాలని అను కుంటున్నారు. కర్నాటక, తెలంగాణల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడ డంతో అగ్రనేతలను తమ రాష్ట్రాల్లో పోటీ చేయించాలన్న పోటీ పెరు గుతోంది. రాహుల్ ఎలాగూ తిరిగి వయనాడ్ నుంచి పోటీ చేస్తారని ప్రకటించారు. ఈ రెండు రాష్ట్రాలకు గాంధీ కుటుంబంతో దశాబ్దా లుగా ప్రత్యేక సంబంధాలు ఉన్నాయి. ఇందిరాగాంధీకి రాజకీయంగా పునర్జన్మ ఇక్కడి నుంచే సాధ్యమైంది. చిక్కమగళూరు నుంచి ఇందిరా గాంధీ విజయం సాధించగా 1999లో సోనియాగాంధీ బళ్లారి నుంచి పోటీ చేసి విజయం నమోదు చేశారు. మెదక్ నుంచి కూడా ఇందిర పోటీచేసి విజయం సాధించారు. అదే తరహాలోనే ప్రియాంకగాంధీని కూడా రాష్ట్రం నుంచి పోటీ చేయించాలని అధిష్టానం ఆలోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రియాంకగాంధీ పోటీపై రెండు వారాలలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రియాంక, సోనియాల కోసం ఈ రెండు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. ప్రియాంకగాంధీని కర్నాటక రాష్ట్రం నుంచి పోటీ చేయించడం ద్వారా ఎక్కువ స్థానాల్లో విజయం సాధించవచ్చునని రాష్ట్ర పార్టీ నేతలు ఆలోచనగా ఉన్నట్లు సమాచారం. అందుకే సురక్షితమైన నియోజకవర్గాన్ని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర నేతలకు సమాచారం లేకుండానే ఢల్లీ ముఖ్యుల పర్యవేక్షణలోని బృందాలు కొప్పళ నియోజకవర్గంలో సర్వే జరిపినట్లు తెలిసింది. ప్రియాంకగాంధీని తెలంగాణ నుంచి కూడా పోటీ చేయించాలనే డిమాండ్ ఉంది. ప్రస్తుతం దక్షిణాదిన రెండు రాష్ట్రాల్లో పటిష్టమైన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నందున ఇక్కడి నుంచే పోటీ చేయించాలని తద్వారా ఇక్కడ ఎక్కువ ఎంపీ స్థానాలు కైవసం చేసుకోవాలని పార్టీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా ప్రియాంకగాంధీని ఆహ్వానిస్తున్నారు. రాష్ట్రానికి చెందిన ముఖ్యనేత లకు సమగ్ర సమాచారం లేక పోవడంతో ఈ ప్రచారంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయడం లేదు. బీజేపీకి చెందిన కొప్పళ లోక్‌సభ సభ్యుడు కరడి సంగణ్ణకు సొంతపార్టీలోనే తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అతడికి కాకుండా మరెవరికైనా టికెట్ ఇవ్వాలని బహిరంగంగానే నియోజకవ ర్గానికి చెందిన ముఖ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవలే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్రను కలిసిన స్థానిక ముఖ్యులు మరోసారి సంగణ్ణకు టికెట్ ఇస్తే సహకరించేది లేదని తేల్చి చెప్పినట్లు సమాచారం.

# తెలంగాణ కొత్త జిల్లాల ఏర్పాటుపై కమిషన్

**సిఎం హామీ మేరకు అసెంబ్లీలో చర్చ**
**కొత్తగా పివి పేరుతో జిల్లా ఏర్పాటు డిమాండ్**

హైదరాబాద్:
కొత్త జిల్లాల ఏర్పాటు అసంబద్ధంగా జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అంగీకరించాక..దీనిపై కమిషన్ వేసి అధ్యయనం చేస్తామని ప్రకటించారు. జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటులో ఉన్న లోటుపాట్లను తొలగిస్తామని ప్రకటించారు. ఈ క్రమంలో జిల్లాల కుదింపు జరగవచ్చన్న సంకేతాలు వచ్చాయి. పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలు చేశారు. ఇందులో అధ్యయనం తరవాత శాస్త్రీయంగా జిల్లాల ఏర్పాటుకు మార్గం సుగమం కావచ్చు. గత బిఆర్ఎస్ హయాంలో కొత్త జిల్లాలను ఇబ్బడిముబ్బడిగా ఏర్పాటు చేశారు. కొత్తగా కమిషన్ ఏర్పాటు చేసి, అసెంబ్లీలో చర్చించాక కొత్త జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేస్తామని సిఎం రేవంత్ ప్రకటించారు. దీంతో శాస్త్రీయంగా ఏర్పాటుకు అవకాశం రానుంది. ఈ క్రమంలో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు పేరుతో జిల్లాని ఏర్పాటు చేయాలని డిమాండ్ రోజురోజుకి పెరుగుతుంది. అప్పటి ప్రభుత్వం జిల్లాల పునర్విభజన సమయంలో హుజురాబాద్ కేంద్రం గా పీవీ నరసింహారావు జిల్లాని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా అందోళన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. అయినా ఫలించ లేదు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మరోసారి పీవీ జిల్లా తెరపైకి వచ్చింది.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కేంద్రంగా పీవీ నరసింహారావు జిల్లాని ఏర్పాటు చేయాలని మేధావులతో పాటు ప్రజాసంఘాలు డిమాండ్ చెస్తున్నాయి. మాజీ ప్రధాని పీవీ భీమదేవరపల్లి మండలం వంగరలో జన్మించారు. ఆయన విద్యాభ్యాసం ఇక్కడి నుండే మొదలు అయ్యింది. అయన జ్ఞాపకాల గుర్తుగా హుజురాబాద్ కేంద్రంగా పీవీ జిల్లాని ఏర్పాటు చేయాలన్న డిమాండ్ చాలారోజుల నుండి ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది జిల్లాల నుండి ముప్పై మూడు జిల్లాలకి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అ సమయం లోనే పీవీ జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ పెరిగింది. ఈక్రమంలోనే పీవీ జిల్లా సాధన సమితిని కూడా జేఏసి నేతలు ఏర్పాటు చేశారు. అప్పట్లో హుజురాబాద్ కేంద్రంగా నెల రోజులపాటు అందోళన కార్యక్రమాలు జరిగాయి. అప్పటి రాష్ట్ర మంత్రి ఈటెల రాజేందర్ జోక్యం చేసుకుని అందోళన విరమింపజేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. అయితే హుజురాబాద్ జిల్లా కేంద్రం కాకుండా డివిజన్ కేంద్రంగా మారింది. మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో జిల్లాల పునర్విభజనపై చర్చ జరుగుతోంది ఈ క్రమంలో మరోసారి పీవీ జిల్లా తెరపైకి వచ్చింది. నిజానికి ప్రొఫెసర్ జయశంకర్, కుమ్రం భీమ్, యాదాద్రి, వేములవాడ రాజన్న, జోగులాంబల పేరు మీద జిల్లాలు ఏర్పాడ్డాయి. పివి పేరు మాత్రం విస్మ రించారు. దీంతో హుజురాబాద్ కేంద్రంగా పదిహేను మండలాలని కలుపుతూ పీవీ జిల్లాని ఏర్పాటు చేయాలని మేధావులతో పాటుగా ప్రజాసంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పడిన తరువాత మొదటిసారిగా హుజురాబాద్‌లో పీవీ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం హాజరు అయ్యారు. అయన సైతం పీవీ జిల్లాని ఏర్పాటు చేయాలని సూచించారు. పీవీ జిల్లాపై ఒక నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీవీ చేపట్టిన అర్థిక సంస్కరణలు భూ సంస్కరణలు చేపట్టారని ప్రస్తా వించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని జిల్లాలని మార్చడం, లేదంటే కుదించడంపై చర్చ సాగుతుంది. పరిపాలన సౌలభ్యంగా ఉండే జిల్లాలని ఏర్పాటు చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు ఇప్పటికే ప్రభుత్వం తెలిపింది. పీవీ జిల్లా ఏర్పాటుకు ప్రతిపక్షాలు కూడా మద్దతు ఇవ్వడంతో ఏదైనా ఒక నిర్ణయం తీసుకునే అవ కాశాలు ఉన్నాయి. పీవీ సేవలు గుర్తుండే విధంగా అయన పేరుతో జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జేఏసి నేతలు డిమాండ్ చేస్తున్నారు. అరేళ్ళుగా ఉద్యమాలు చేస్తున్నామని చెబుతున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి పీవీ జిల్లాని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పీవీ జిల్లా కోసం ఎనిమిది



ఏళ్ళుగా పోరాటం సాగుతుందని ఎమ్మెల్సీ కోదండరాం అంటున్నారు. అయన పేరు పైనా జిల్లా ఏర్పటుపై సర్వరమే నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతు న్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో జిల్లాల పరిశీలనపై కమిటీ వేసి చర్చించే అవకాశం ఉంది. విధివిధానాలు ఖరారు చేస్తారు. ఆ మేరకు జిల్లాల ఏర్పాటుతో పాటు, రూపురేఖలు మారనున్నాయి. అప్పుడు పివి జిల్లా ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

• నూతన పాఠశాల భవనం, సిసి రోడ్లు ప్రారంభోత్సవం
• ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి,జనవరి 30 (నినాదం న్యూస్):** ప్రైవేటు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోని నాణ్యమైన విద్య లభిస్తుందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు, మంగళవారం పటాన్చెరు మండలం రామేశ్వరం బండ గ్రామంలో ఒక కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం,రూ. 60 లక్షల రూపాయలతో వీకర్ సెక్షన్ కాలనీలో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మన ఊరు మనబడి ద్వారా ప్రభుత్వ విద్య వ్యవస్థలో సమూల మార్పులు తీసుకుని రావడం జరిగిందని తెలిపారు. సరిపడా సిబ్బంది, ఆధునిక వసతులు కల్పిస్తున్న నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ధరణి అంతిరెడ్డి, మార్కెట్



కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, దశరథరెడ్డి, వెంకట్రెడ్డి, గ్రామ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులను మూసివేయాలని ఫిర్యాదు



**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నినాదం న్యూస్):** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపు యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ మంగళవారం జగదిగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం జగన్ మాట్లాడుతూ ఉదయం నుండి అర్ధరాత్రి వరకు సమయపాలన లేకుండా అక్రమంగా బెల్ట్ షాపులో మద్యం విక్రయాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయ మన్నారు. బెల్ట్ షాపుల వలన నిరుపేద ప్రజలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా పలు సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. బస్తీ నివాస ప్రాంతాలలో ఈ అమ్మకాలు జరుగుతుండడం వలన రాత్రి వేళల్లో మహిళలు ఆ ప్రాంతంలో తిరగడానికి జంకుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధనార్జానే ధ్యేయంగా బెల్ట్ షాప్ విక్రయదారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. స్థానికులు ఎవరైనా ప్రశ్నిస్తే వారిని సైతం బెదిరించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్ట్ షాపు విక్రయదారులపై చర్యలు తీసుకొని శాంతిభద్రతలను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నరసింహ ముదిరాజ్, బాలు, సంతోష్, యాదగిరి, సంపత్ రెడ్డి, సునీల్, బిఆర్ఎస్ డివిజన్ యూత్ అధ్యక్షులు రాయి విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో గెలిపించిన మైనార్టీ సోదరులకు కృతజ్ఞతలు

• ఎమ్మెల్యే కేపీ.వివేకానంద




**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నినాదం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అతి భారీ మెజార్టీతో తనను గెలిపించుటకు తన వెంటే ఉండి తన గెలుపుకు సహకరించిన ముస్లిం మైనార్టీ సోదరులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కృతజ్ఞతలు తెలిపారు.సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రధాన రహదారిపై గల ఎంజేఎస్ గార్డెన్ నందు మర్కజి జమియాతుల్ – అన్సారీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 15వ సర్వసభ్య సమావేశం, సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం చూసి భారీ మెజార్టీతో గెలుపొందడంలో నాకు సంపూర్ణ మద్దతు తెలిపిన మైనార్టీ సోదరులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. మీరు నాపై ఉంచిన నమ్మకంతో మైనార్టీ సోదరుల అభ్యున్నతి కోసం నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, మర్కజి జమియాతుల్ – అన్సారీ సంఘం కుత్బుల్లాపూర్ అధ్యక్షులు ఎండి.గౌస్ సాహెబ్, ఉపాధ్యక్షులు ఎండి.యూసుఫ్ సాబ్, ప్రధాన కార్యదర్శి ఎండి.ఖలీల్ సాహెబ్, సంయుక్త కార్యదర్శి ఎండి.గోరెమియా, కోశాధికారి మహమ్మద్ నిసార్ అహ్మద్ పాల్గొన్నారు.

# బాధితులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భరోసా





• బాధితులకు స్టే ఆర్డర్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే మర్రి, కార్పొరేటర్

**మల్కాజిగిరి, జనవరి 30(నినాదం న్యూస్):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ లో నివాసముంటున్న కాలనీవాసుల ఇళ్లకు సంబంధించి దేవాదాయ శాఖ అధికారులు ఇచ్చిన నోటీసులను నిలుపు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు కోర్టు ప్రస్తుత పరిస్థితిని కొనసాగించాలని తెలుపుతూ స్టే ఆర్డర్ ఇచ్చినట్లు వారికి తెలుపుతూ మంగళవారం స్టే ఆర్డర్ కు సంబంధించిన పత్రాలను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ కాలనీవాసులకు రానున్న ఐదేళ్లలో ఎటువంటి ఇబ్బంది కలిగినా, తమ ఇళ్లకు సంబంధించి ఒక్క ఇటుక కూడా కదిలించకుండా చూసే బాధ్యత నాది అని వారికి హామీ ఇచ్చారు. అనంతరం



స్థానికులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, సత్యనారాయణ, షేక్, కృష్ణ గౌడ్, బైరు అనిల్, రాజా, అనిత, బాచి, మల్లేష్ యాదవ్, నర్సింగరావు, సిద్ధిరాములు, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ సర్వతోముఖాభివృద్ధికి..

# సమన్వయంతో ముందుకు సాగుదాం

• మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వతోముఖ అభివృద్ధికి పాలకవర్గం అధికారులు సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగి అభివృద్ధి సాధిద్దామని మేయర్ కులను నీలా గోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం మేయర్ అధ్యక్షతన,డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ రామకృష్ణ రావుతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 21వ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 అవార్డ్ పొందినందుకు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ గౌరవ ప్రజాప్రతినిధులు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇంజనీరింగ్,పరిపాలన,పట్టణ ప్రణాళిక,హార్టికల్చర్,పారిశుద్ధ్యం,ఆరోగ్య, పారిశుద్ధ్యం,వంటి విభాగాలకు సంబంధించి ప్రతిపాదనలు పరిశీలించారు. కార్పొరేషన్లోని 33 డివిజన్ల పరిధిలో ఉన్న పరిధిలో ఆయా డివిజన్ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులు,చేపట్టబోయే పలు నిర్మాణాభివృద్ధి పనులకు నిధులు,కావాల్సిన మౌళిక సదుపాయాలు, పెండింగ్ దశలో ఉన్న పనులను పూర్తి చేయుటకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. స్వచ్ఛ నిజాంపేట్ దిశగా




చర్యలు,కాలనీలు,బస్తీల్లో నెలకొన్న పలు సమస్యలు,వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. వీధి కుక్కల బెడద,ట్రాఫిక్ ఇబ్బందులు, దోమల నివారణ చర్యలు వంటి పలు కీలక ప్రధాన అంశాలపై ప్రజాప్రతినిధుల సలహాలు,సూచనలతో సమీక్ష సమావేశంలో ప్రతి అంశం క్షుణ్ణంగా అధ్యయనం చేసి నివారణ చర్యలు చేపట్టాలని వివరించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు,ఇంజనీరింగ్,శానిటేషన్,టౌన్ ప్లానింగ్, వాటర్ వర్క్స్,రెవిన్యూ,హార్టికల్చర్, ఎలక్ట్రికల్,పోలీస్,ఇతర ముఖ్య విభాగాల సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1న సంగారెడ్డికి ఎమ్మెల్సీ కోదండరాం రాక

• ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీకి సన్మానం
• టీజేఎస్ అధ్యక్షులు పూజా రెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్):** నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన తెలంగాణ ఉద్యమ సారథి ,తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఫిబ్రవరి 1న జిల్లా కేంద్రమైన సంగారెడ్డికి టీజేఎస్ అధ్యక్షులు తుల్జారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటిన సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా పరిషత్ పాత సమావేశం మందిరంలో ఎమ్మెల్సీ కోదండరామ్ ను సన్మానించడం జరుగుతుందని తెలిపారు. పార్టీలకతీతంగా తెలంగాణ ఉద్యమకారులు, పార్టీ నాయకులుపెద్ద సంఖ్యలో హాజరు కావాలని తుల్జా రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుడైన ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగారాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం లో టీజేఎస్ కో ఆర్డినేటర్ శ్రీధర్



మహేంద్ర, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,ఏం శశికాంత్, సాయి వరాల తదితరులు పాల్గొన్నారు.

# పార్కింగ్ సమస్యను పరిష్కరించండి

• ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నినాదం న్యూస్):** షాపూర్ నగర్ రైతు బజార్ రవాణా లారీ డ్రైవర్ల అసోసియేషన్ పార్కింగ్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ను కలిసి విన్నవించగా ఎమ్మెల్యే సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇలా అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి రవాణా లారీ డ్రైవర్ల పార్కింగ్ సమస్యకు ప్రత్యామ్నాయలను చూపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, రవాణా లారీ డ్రైవర్ల పార్కింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, అసోసియేషన్ సభ్యులు అర్జున్, మల్లారెడ్డి, మహమ్మద్ హుస్సేన్, మనోహర్, అంజయ్య, ప్రకాష్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## 5.72 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

• ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గం లోని అమీన్పూర్ మండలంలో 5.72 కోట్ల అభివృద్ధి పనులు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్ది కాలంలో పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దడంతో పాటు, పార్టీలకు అతీతంగా అన్ని గ్రామ పంచాయతీలకు సమానంగా నిధులు కేటాయించామని అన్నారు. అమీన్పూర్ మండల పరిధిలోని పటేల్ గూడ, కిష్టారెడ్డిపేట, ఐలాపూర్, గండిగూడెం, దాయార, వడక్పల్లి గ్రామాలలో 5. కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్లు, యూజీడీలను ప్రారంభించారు.రూ. 25 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఐలాపూర్ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి వేలకోట్ల రూపాయల నిధులు కేటాయించడంతోపాటు ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. పెండింగ్ పనులు పూర్తి చేయడానికి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ దేవానంధం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, పంచాయతీరాజ్ డి ఈ సురేష్, ఆయా గ్రామాల సర్పంచులు మల్లేష్, నితీశా శ్రీకాంత్, పట్నం నర్సమ్మ, భాస్కర్ గౌడ్, లలిత మల్లేష్, కృష్ణ, రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు

• గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు



**కాప్రా, జనవరి 30(నినాదం న్యూస్):** జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భముగా మంగళవారం కాప్రా వార్డు కార్యాలయంలోని మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసీ ఘాన నివాళి అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ జాతిపిత మహాత్మా గాంధీ. అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు, సర్వజన హితం నా మతం, అంటరానితనాన్ని అంత కలహాలను అంతం చేసేందుకు నా ఆయువు అంకితం జాతిపిత మహాత్మా గాంధీ మాటలని గుర్తుచేశారు. నిత్యం అహింసాయుత మార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడు. అదే మార్గంలో భారతావనికి స్వాతంత్ర్యం సంపాదించిన మహనీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ లు శిరీష సోమశేకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, కొత్త రామారావు, దన్ పాల్ రెడ్డి, పావనీ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఆహ్వాన పత్రికను అందజేసిన డా.నవనీత



**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లోని ప్రభుత్వ హాస్పిటల్ వైద్యురాలు డా. నవనీత మంగళవారం శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 31వ తేదీన నిర్వహించే స్టాఫ్ నర్స్ లకు నియామక పత్రాలను అందజేసే కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.

# తేనెటీగల దాడిలో మహిళ మృతి..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్):** తేనెటీగ దాడిలో మహిళ మృతి చెందిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం అమరారం గ్రామపంచాయతీ కొత్తూరు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే .... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం అమరారం గ్రామంలో ఆధార్ అప్డేట్ చేసుకోవ డానికి కొత్తూరు గ్రామం నుండి భార్యా భర్తలైన గోగ్గేల రవీందర్,గొగ్గేల సూర్యకాంతం (23 ) ముగ్గురు పిల్లలతో కలిసి బైక్ పై వెల్లుతుండగా మార్గమధ్యలో తేనేటీగలు ఒక్కసారిగా దాడి చేశాయి.ముగ్గురు పిల్లలు,ఆమె భర్త రవీందర్ సైతం తేనెటీగల దాడిలో గాయపడ్డారు.బైక్ పై నుండి కింద పడడంతో తేనెటీగలు విపరీతంగా కుట్టడంతో గోగ్గల సూర్యకాంతం (23) అనే మహిళ పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.ఆమెను పరీక్షించిన వైద్యలు పల్స్ రికార్డు కాలేదని,బాడీ మొత్తం విపరీతంగా వాపు కనిపించడంతో మెరుగైన వైద్యం కోసం మణుగూరు 100 పడకల ఆస్పత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ మృతి చెందింది.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

- నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా





**సత్తుపల్లి, జనవరి 30 (నినాదం న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు సత్తుపల్లి మెయిన్ రోడ్డులోని గాంధీ విగ్రహానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ సత్యం, అహింసలే ఆయుధాలుగా గాంధీ భారత స్వరాజ్య సంగ్రామ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికారన్నారు. బాపు మార్గాన్ని అనుసరిస్తూ, నవభారత నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. అదేవిధంగా సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూడా మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అహింస సత్యాగ్రహాలే ఆయుధాలుగా భారతావనికి స్వేచ్ఛా స్వతంత్రాన్ని ప్రసాదించిన మహానేత గొప్ప నాయకుడు మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాలేరులో మంత్రి పొంగులేటి పర్యటన



**పాలేరు, జనవరి 30(నినాదం న్యూస్):** పాలేరు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ నెల 31న బుధవారం పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా తొలుత ఉదయం పది గంటలకు కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని తెలిపారు. అనంతరం కూసుమంచి మండలంలోని బురేన్ గుట్ట తండా టూ గోరిలపాడు తండా వరకు, రాజుపేట, పెరికసింగారం, ఆర్ అండ్ బీ రోడ్డు టూ గోరిలపాడు తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్లకు శంఖుస్థాపన చేస్తారన్నారు. అదేవిధంగా కూసుమంచిలో హెరీమియోపతి వైద్యశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన, లింగారం తండా జీపీ బిల్డింగ్ శంఖుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారని వెల్లడించారు. సాయంత్రం ఐదు గంటల నుంచి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పొంగులేటి అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

# పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్...



**కారేపల్లి, జనవరి 30 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని గుంప్పెళ్ళ గూడెం గ్రామానికి చెందిన బానోత్ వీరన్న (చక్రం) కుమార్తెల చెవులు కుట్టుట వేడుకకు వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ హాజరై చిన్నారులు పూజిత, సోని లను ఆశీర్వదించారు. అనంతరం వీరన్న (చక్రం) తమ్ముడు అశోక్ కుమారుడు ఆయాన్స్ నాయక్ జన్మదిన వేడుకలో భాగంగా కేక్ కట్ చేసి చిరంజీవిను ఆశీర్వదించారు.

**టిఆర్ఎస్ నాయకురాలకు పరామర్శ..**

కారేపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు పప్పుల నిర్మల అనారోగ్యంతో ఇంటి వద్దనే ఉండడంతో ఆమెను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, అజ్మీర వీరన్న, కో ఆప్షన్ ఎండి హనీఫ్, సర్పంచ్ లు మాలోత్ కిషోర్, బాణోత్ కుమార్, సొసైటీ డైరెక్టర్ లు మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, యువజన నాయకులు బాణోత్ కోటి, గుగులోత్ హారు తదితరులు పాల్గొన్నారు..

# పెనుబల్లి మండలంలో ఎమ్మెల్యే రాగమయి పర్యటన

- అడవి మల్లెల గురుకుల పాఠశాల, పీహెచ్సీల తనిఖీలు
- ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన ఎమ్మెల్యే






**పెనుబల్లి జనవరి 30( నినాదం న్యూస్):** పెనుబల్లి మండల పర్యటన భాగంగా సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ సూరయ్య బంజర తండాలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ఆలయంలో నవగ్రహాల ప్రతిష్టకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అడవి మల్లెల గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. తరగతి గదులను, లైబ్రరీని, బుక్ స్టాల్ లను పరిశీలించారు. హాస్టల్లోని వంటశాలను భోజన సదుపాయాలను స్వయంగా రుచి చూసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల సమస్యలపై ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి వినతులను సానుకూలంగా స్పందించి ఆయా సమస్యల పరిష్కార దిశగా ఆలోచన చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. హాస్టల్, పాఠశాల వసతులను విద్యార్థునులను అడిగి తెలుసుకుని విద్యలో రాణించి బాలికలు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తదుపరి లంకా సాగర్ పిహెచ్సి తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే రాగమయి సందర్శించి గత స్మృతులు గుర్తు చేసుకొని డాక్టర్ గా కుర్చీ లో కూర్చొని ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. ఓపీలను, ఇన్ పేషెంట్లను, ప్రసూతు సంఖ్యను పంచే విధంగా పనిచేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వైద్యురాలిగా పలు సూచనలను సలహాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, అలుగోజు చిన్నస్వామి, గూడూరు మాధవరెడ్డి, కీసర వెంకటేశ్వర రెడ్డి, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, దొంతు మాధవరావు, వంగా దామోదర్ రావు, ఎడ్ల వెంకటేశ్వరావు, మాలోతు రాధా కృష్ణ ,చీకటి చిన్న నరసింహారావు,మేకతొట్టి కాంతయ్య, కేలోవత్ సురేష్, గుంట్రూ శ్రీను, వేములు కృష్ణయ్య, గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ జ్యోతిలక్ష్మి, లత, షకీరా, నస్రీన్ ,మాజీ సర్పంచ్ రామ్ సింగ్, మూడు పుల్లయ్య, తావిరియా, బెల్లంకొండ వెంకటయ్య, గరిమల వెంకటేశ్వరరావు, చందర్రావు ,వీరన్న ,బాలాజీ, వెంకటేశ్వరరావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**పాలేరు, జనవరి 30(నినాదం న్యూస్)**



నేలకొండపల్లి మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల అసోసియేషన్ సభ్యులు కోరట్లగూడెం గ్రామానికి చెందిన వరికుప్పల గోపి ఇటివల ప్రమాదం లో మరణించడంతో,వారి కుటుంబ సభ్యులకు 1,85,000 రూపాయలు కుటుంబ భరోసా చెక్కును అసోసియేషన్ బాధ్యులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫోటో %డ% వీడియో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె.హుస్సేన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫోటో%డ%వీడియో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె.హుస్సేన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కుటుంబ భరోసా చేరడం వలన వారి కుటుంబానికి భరోసాగా ఉంటుందని అన్నారు.దురదృష్టశాస్తు ప్రమాదంలో మరణిస్తే ప్రతి ఫోటో గ్రాఫర్ వీడియో గ్రాఫర్ కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన తెలిపారు. గాయపడిన ఫోటోగ్రాఫర్ కూడా ఆర్థిక సాయం అందిస్తామని అన్నారు. ఇలాంటి పథకం రాష్ట్రంలో ఏ యూనియన్ కూడా అమలు చేయడం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేములూరి నాగరాజు దేవర గారు,జిల్లా కార్యదర్శి మద్రేల నాగేశ్వర్రావు గారు,జిల్లా కోశాధికారి ఆర్.కె.బాబాయ్(కె.శ్రీనివాసరావు) జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రీపోతుల సత్యనారాయణ ,ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు మల్లెల వీరన్న, తిరుమలయపాలెం మండల అధ్యక్షులు శంకర్, కూసుమంచి మండల అధ్యక్షులు శ్రీకాంత్,నేలకొండపల్లి మండలం అధ్యక్షులు గోలుసు ఆంజనేయులు,మండల కార్యదర్శి కొమ్మూరి నరేష్,కోశాధికారి వల్లాల ఉపేందర్, దండా సత్యనారాయణ, దండా శీను, కొత్తకొండ వెంకటేశ్వరరావు, సిద్దల శ్రీనివాసరావు,రామగిరి రవి, పొట్టజర అదం, అచ్చిబాబు, మౌలానా, పొట్టపెంజర నరేష్, రమేష్, సుబ్బారావు,నాగిరెడ్డి, చారి, పంబ నాగేశ్వరరావు, కిరణ్ కుమార్, జాని, హుస్సేన్, పిట్టల రామకృష్ణ, మరియు నేలకొండపల్లి మండల ఫోటో, వీడియో సభ్యులు పాల్గొన్నారు.

# యంత్రాలపై అధికారులకు ఎందుకంత నిర్లక్ష్యం





- పంచాయతీ యంత్రాలపై అధికారులకు పట్టింపు లేదా
- ట్రాక్టర్లు మూలకుపడ్డా పట్టించుకునే నాథుడే కరువు
- వాటర్ ట్యాంకర్ నిరుపయోగంగా దర్శనమిస్తుంది

**ఆళ్లపల్లి, జనవరి 30 నినాదం న్యూస్:** ఆళ్లపల్లి మండలంలో అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కండ్లకు కనిపిస్తుంది తమకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఎన్నికల సమయంలో అది చేస్తాం... ఇది చేస్తామని చెప్పి గెలవడం పరిపాటిగా మారిందనే చెప్పవచ్చు. కానీ ఓట్లు వేసి గెలిపించిన తర్వాత ఇంత నిర్లక్ష్యం వ్యవహరించడం ఏమిటని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. మండలంలో గత ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైకుంఠధామం,పల్లె ప్రకృతి వనానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం లెక్కలేని ప్రజల దనాన్ని ఇష్ట రాజ్యం ఖర్చు పెట్టినప్పటికీ అవి ఏమాత్రం ప్రజలకు ఉపయోగపడడం లేదనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. దొంగతోగు, అడవి రామవరం పంచాయతీ ట్రాక్టర్లు రిపేరై నెలలు గడుస్తున్నప్పటికీ వాటిని పట్టించుకునే నాధుడే కరువయ్యారు అడవి రామవరం గ్రామపంచాయతీ విజిటింగ్ డిపివో రమకాంత్ వెళ్ళినప్పుడు చిన్న పంచాయతీలు కాబట్టి నిధులు లేకపోవడం వలన రిపేర్ చేయించలేకపోతున్నారు కాబట్టి పెద్ద పంచాయతీలు అయినా ఆళ్లపల్లి , మర్కోడు పంచాయతీల నిధులనుండి రిపేర్ చేయించమని చెప్పగా వారి మాట చెవిన పెట్టిన అధికారులే కరువయ్యారు ఒక ఐదు రోజుల క్రితం అడవి రామవరం పంచాయతీ ట్రాక్టర్ రిపేర్ కోసం తీసుకొచ్చి మండల కేంద్రంలోని ఉంచారు ఎటు చూసినా పంచాయతీ యంత్రాలను రిపేర్ చేపిద్దామంటే నిధులు కరువని దొంగతోగు పంచాయతీ ట్రాక్టర్ కి 30,000 అవుతున్నాయని పంచాయతీ కార్యదర్శి భావిస్తున్నారు పరిస్థితి మరింత దారుణంగా ఉందనేది కండ్లకు కనిపిస్తుంది ఇదంతా ఎక్కడో కాదండోయ్... మండలంలోని దొంగతోగు గ్రామపంచాయతీలో పంచాయతి ట్రాక్టర్ యంత్రం నిరుపయోగంగా మరుగునపడి దర్శనమిస్తుంది అంతేకాకుండా పల్లె ప్రకృతి వనాలకు నిత్యం నీటిని సరఫరా చేసేందుకు ఏర్పాటుచేసిన అడవి రామవరం వాటర్ ట్యాంకర్ సైతం నిరుపయోగంగా ట్యాంకర్ మొత్తం ఇనుము సిలుంపట్టి మారింది అంతేకాకుండా పంచాయతీల్లో ఇదే పరిస్థితి ఉందనేది వాస్తవం. ఇప్పటికైనా పాలకులు అధికారులు చొరవ చూపి పారిశుద్ధ్య,అభివృద్ధి పనులకు ప్రజలకు ఉపయోగపడని విధంగా తయారైన పంచాయతీ ట్రాక్టర్లను మరమ్మత్తులు రిపేర్ చేసి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని గ్రామపంచాయతీ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ తీసుకొని పంచాయతీ యంత్రాల రిపేర్ పై స్థానిక జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు.

# అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు


- సర్పంచ్ విజయభాస్కర్

**మునిపల్లి జనవరి 30 (నినాదం న్యూస్ )**



తాను సర్పంచిగా చిన్నచిన్నడ గ్రామానికి చేసిన అభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మునిపల్లి మండలంలోని చిన్న చల్మెడ గ్రామ సర్పంచ్ గాడికాన విజయ్ భాస్కర్ అన్నారు. ఈనెల 31 సర్పంచుల పదవి కాలం చివరి రోజు కావడంతో మంగళవారం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా గ్రామంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం విజయ భాస్కర్ మాట్లాడుతూ చిన్న చల్మెడ గ్రామంలో అభివృద్ధి పనులకు సహకరించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా తాను సర్పంచిగా ఉండి పలు అభివృద్ధి పనులు పూజ చేయడం జరిగింది అన్నారు.పదవులు శాశ్వతం కాదని పదవి కాలంలో చేసిన పనులే గుర్తింపునిస్తాయని అన్నారు. అనంతరం సర్పంచ్ విజయభాస్కర్, ఉప సర్పంచ్ దత్తు గౌడ్ లకు శాలువా పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన అల్వాల్ హిల్స్ సంఘం నాయకులు



**అల్వాల్, జనవరి 30 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని అల్వాల్ హిల్స్ లోని కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బోయిన్పల్లి లోని క్యాంప్ కార్యాలయంతో మర్యాదపూర్వకంగా కలిశారు. కాలిని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో కొత్త రోడ్ల నిర్మాణం. యూజీ డ్రైనేజీ నిర్మాణము చేపట్టేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలో నిర్మాణ చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. ప్రెసిడెంట్ వీ భూపాల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ డి శ్రీనివాసరావు, ఏ శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ రమేష్, బిపి పి దేవేందర్ రెడ్డి, జి రాజిరెడ్డి, నరేందర్ రావు, భవిత రెడ్డి పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ..



**పెనుబల్లి, జనవరి 30 (నినాదం న్యూస్):** వి యం బంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం సాయంత్రం ఆర్యవైశ్య పెద్దల సహకారంతో అల్పాహారం అందించడం జరిగింది. దురాబారం నుండి వచ్చిన విద్యార్థులకు పరీక్ష సమయం కావడంతో స్టడీ అవర్ లకు హాజరైన విద్యార్థులకు అల్పాహార అందించడంతోపాటు పరీక్షలు దృష్టిలో పెట్టుకొని విలువైన సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదవాలని పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని, 100% ఉత్తీర్ణత సాధించాలని తగు సూచనలు సలహాలు విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్ సత్యనారాయణ , ఆర్యవైశ్య సభ్యులు మిట్టపల్లి కిరణ్ కుమార్ ,నాగుబండి శ్రీనివాసరావు, చవ్వా మాధవరావు, నాళ్ళ సురేష్ బాబు, ఉపాధ్యాయులు వనమా నాగేశ్వరావు, వివి రామారావు, సైదారావు సుభాని, వెంకయ్య, డి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




**పాలేరు, జనవరి 30(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండల కేంద్రములో పోలీస్ వారు ఏర్పాటు చేసిన సదస్సు లో పోలీసులు మాట్లాడుతూ, నేడు జరుగుతున్న సైబర్ నేరాలు మోసాలు ఘోరాల పట్ల ప్రజలు అప్రమతంగా ఉండాలని అన్నారు.అదే కాకుండా నేరగాళ్ళ మీకు ఫోన్ చేసి మీ నంబర్ కు లాటరీ తగిలింది, మీకు లక్ష రూపాయలు వచ్చినవి , మీ ఫోన్ కు ఓటిపి నంబర్ వస్తాది ఓటిపి నంబర్ చెప్పండి అని మీకు ఫోన్ కాల్ వస్తే మీరు పొరపాటున నంబర్ చెప్పు కండి అది సైబర్ నేరస్తులు చేసే పనే అని పొరపాటున ఓటిపి నంబర్ చెప్తే మీ అకౌంట్ లో ఉన్న పైసలు గల్లంతు అయితాయని తెలిపారు. కాబట్టి మీకు కొత్త ఫోన్ నంబర్లు వచ్చిన, ఫోన్ ఓటీపీ నంబర్ చెప్పకండి. ప్రజలు జాగ్రత్త ఉండాలి అని మీము తెలిపిన నంబరకు ఫోన్ చేస్తే మీ అకౌంట్ నంబర్ ను ఓల్డ్ లో పెట్టే అవకాశం ఉంటుందన్నారు. జాగ్రత్తగా ఉండాలని ప్రజను కోరినారు. మీరు మీబైకు లను వేరే వాళ్లకు ఇవ్వవద్దు, వాళ్ళు ఎక్కడ అయినా యాక్సిడెంట్ లు చేస్తే ఆ ప్రమాదంలో మీరు ఇరుక్కు కుంటారని ఎట్టి పరిస్థితుల్లో బైకులు ఎవరికీ ఇవ్వద్దని సూచనలు చేశారు.

# ఎస్హెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన వెంకటేష్



**పెనుబల్లి, జనవరి 30 (నినాదం న్యూస్):** విఎం బంజర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ గా ఎస్ఐ కె.వెంకటేష్ మంగళవారం భాద్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా ప్రస్తుత ఎస్ హెచ్ ఓ జి. సూరజ్ బదిలీ పై ఖమ్మం విఆర్ కు కేటాయిచడంతో ఆయన స్థానంలో సత్తుపల్లి రూరల్ సిఐ హనొక్ ను కలిసి ఎస్సై వెంకటేష్ భాద్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన ఎస్సై వెంకటేష్ మండలంలో ఏవిధమైన చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కల్లూరు లో ఎస్ఐ గా పని చేసిన వెంకటేష్ పెనుబల్లి మండల ప్రజలకు సుపరిచితులు. నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ కి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం

**పరకాల, జనవరి 30 (నినాదం న్యూస్)**
పరకాల నియోజకవర్గంలోగత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కావడం జరిగిందని వాటిని వెలికి తీయడమే నా ఏకైక లక్ష్యం అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల మండలం పోచారం గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి 625 సర్వే నెంబర్ గల భూమిని అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి తో కలిసి వారు పరిశీలించారు. గుట్టను సైతం లెక్కచేయకుండా అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందాల్సిన పరకాల గ్రామస్థాయిలో అభివృద్ధిలో వెనుకబడిపోయిందని, రైతులు పంటల ఉత్పత్తిలో రాష్ట్రంలోనే ముందు ఉన్నారని రెవెన్యూ కూడా జిఎస్టి అధికంగా ఇస్తున్నారని అభివృద్ధిలో మాత్రం రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతంగా మిగిలిపోయిందని అన్నారు. ఎన్నికల సమయంలో పరకాలను విద్యా వైద్య ఉపాధి రంగాలతో పాటు వ్యవసాయ రంగంలో అభివృద్ధి చేసి పరకాలకు గుర్తింపు తీసుకురావాలని ప్రజలు కోరడం జరిగిందని తాను ఎమ్మెల్యేగా గెలిచిన



మరుక్షణం నుండి ఆ దిశగా ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు. భూమి ఉంటే అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని భూమి లేకుంటే ప్రభుత్వ పథకాలు సంస్థలు ఏర్పాటు చేయలేని పరిస్థితి ఉంటుందని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడం ఆ ప్రాంత ప్రజల అభివృద్ధికి ఉపయోగపడేలా కృషి చేసేందుకే పోచారం గుట్ట ప్రభుత్వ భూమిని సందర్శించడం జరుగిందని ఆయన అన్నారు. రైతులు నిరుద్యోగ యువతకు ఆదాయం పెంపొందించే దిశలో ప్రయత్నమే పోచారం గుట్ట ప్రాంతాన్ని సందర్శించడం జరిగిందని సర్వేనెంబర్ 625 ప్రభుత్వ గుట్టగా 235 ఎకరాలు ఉన్నదని అందులో 101 ఎకరాలు గుట్ట ప్రాంతం 88 ఎకరాలు భూమి అసైన్ భూమి అందులో 38 ఎకరాలు రైతులకు పట్టాలు ఇవ్వడం జరిగిందని మిగతా 50 ఎకరాలు అసైన్ మిగిలి ఉందనిఅన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా వాటి పరిరక్షణకు కృషి చేస్తూనే వాటిని ఏ విధంగా ప్రజాప్రయోజనాలకు వినియోగించుకోవాలని చిత్తశుద్ధితో ప్రణాళికతో తాను పనిచేస్తానని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రశాంత వాతావరణంలో రైతులకు న్యాయం జరిగేలా తాను చిత్తశుద్ధితో కృషి చేస్తానని రైతులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ తక్కల్లపల్లి స్వర్ణలత తహసిల్దార్ ఏవి భాస్కర్ మరియు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ మ్యూజియంను ఏర్పాటు చేస్తాం




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్)**
సూర్యాపేట పట్టణంలోని గాంధీ పార్కులో మహాత్మా గాంధీ మ్యూజియంను ఏర్పాటు చేస్తామని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తెలిపారు. మంగళవారం గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గాంధీజీ కలలుగన్న రామరాజ్యం దిశగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మా శెట్టి అనంత రాములు యువజన సంఘం అధ్యక్షుడు మీలా వంశీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొప్పుల వేనారెడ్డి, పట్టణ అధ్యక్షుడు అంజద్ అలి, మీలా వాసుదేవ్, దేవర శెట్టి సత్యనారాయణ, తది తరులు నివాళులర్పించారు.

## శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



**కేసముద్రం, జనవరి 30 (నినాదం న్యూస్)**
మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో మంగళవారం జాతిపిత, స్వాతంత్ర సమరయోధుడు మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో అఖండ భారతావని కి స్వేచ్ఛ స్వాతంత్ర్యం సంపాదించిన మహా నాయకుడు, సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మహనీయుడు మహాత్మా గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ వర్ధంతి



**కేసముద్రం, జనవరి 30 (నినాదం న్యూస్)**
కేసముద్రం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నందు మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ గాంధీ వర్ధంతి కార్యక్రమము లో ముఖ్యఅతిథిగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అంబాటి మహేందర్ రెడ్డి, దసుర్ నాయక్, టౌన్ అధ్యక్షుడు రావుల మురళి, నాగరాజు, బండారి దయాకర్, చిదరాల వసంతరావు, శ్రీహరి, అల్లం గణేష్ ,అల్లం నిరంజన్, వెలిశాల కమల్, బెరువాడ సర్పంచ్ సాంబయ్య, మండల నాయకులు, జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ వర్ధంతి

**కోదాడ టౌన్, జనవరి 30 (నినాదం న్యూస్)**
కోదాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సీనియర్ నాయకులతో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ పాత్ర కీలకమన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని అన్నారు. సత్యం, అహింస, ధర్మం అనే మార్గంలోనే చివరివరకు నడిచారని అన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వంగవీటి రామారావు, డిసిసి ఉపాధ్యక్షుడు పారా సీతయ్య, మహబూబ్ జానీ, ఏర్నేని బాబు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు ,కౌన్సిలర్లు షాబుద్దీన్,




గంధం యాదగిరి, కర్రీ సుబ్బారావు,నిరంజన్ రెడ్డి, బషీర్, బాగ్దాద్ ,పాలూరి సత్యనారాయణ, కంపాటి శ్రీను, ఓరుగంటి. శ్రీనివాస్ రెడ్డి, సైదా నాయక్,ఎస్ ధని,పిడతల. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

- **ఇనుగుర్తి హైస్కూల్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం**

**కేసముద్రం, జనవరి 30 (నినాదం న్యూస్)**
కేసముద్రం టౌన్ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల యందు "స్వయం పరిపాలన దినోత్సవం" ను ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు జె. రూపారాణి తెలిపారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు తమతకు తరగతి గదిలో జరిగిన అనుభవాల గురించి తెలుపుతూ, ఉపాధ్యాయ – వృత్తి, అన్ని వృత్తులలోకెల్లా గోప్పదని, తమకు ఈరోజు తెలిసిందని – సమాజానికి గురువు ప్రధానమని, అలాంటి వృత్తిలో ఒక్కరోజు ఉపాధ్యాయులు గా వ్యవహరించడం, మరుపురాని జ్ఞాపకంగ చెప్పవచ్చని అన్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా బి. పరమేష్ వ్యవహరించగా, దాదాపు 36




మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు గా వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కోమ్మురాజేందర్. యాకయ్య, కుమారస్వామి, కిషన్, దేవేందర్, సమ్మిరెడ్డి, ప్రవీతత క్కువకార్ నారాయణ, యాదగిరి, శీరిషా, యాకుబోహషా తదితరులు పాల్గోన్నారు.

## కౌకొండలో పాత కక్షలతో యువకుడి దారుణహత్య..

**పరకాల, జనవరి 30 (నినాదం న్యూస్)**
నడికూడ మండలం కౌకొండ గ్రామం లో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల యుగేందర్ (35) సోమవారం అర్ధరాత్రి దారుణ హత్యకు గురయ్యారు. గ్రామంలోని ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం కౌకొండ గ్రామానికి చెందిన మేకల సారమ్మ ఇటివలి కాలంలో మృతి చెందగా సోమవారం కుటుంబ సభ్యులు దశదినకర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా సారమ్మ జ్ఞాపకార్థం బంధుమిత్రులు చిందుకళాకారులతో కథ చెప్పించడం జరిగింది. సింధు కళాకారుల కథను చూడడానికి వెళ్ళిన



యుగంధర్ కొంతమంది మిత్రులతో కలిసి కథ జరుగుతున్న ప్రాంతంలో చలిమంట కాగుతున్నాడు. ఈ క్రమంలో పాత కక్షల నేపథ్యంలో మేకల సిద్దు అనే యువకుడు తన వెంట తెచ్చుకున్న గొడ్డలితో యుగేందర్ పై విచక్షణారహితంగా దాడి చేయడంతో యుగంధర్ అక్కడికక్కడే రక్తపు మడుగులో కుప్పకూలడు. దీంతో గ్రామస్తులు యుగేందర్ ను ప్రైవేట్ వాహనంలో పరకాల లోని సివిల్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. యుగంధర్ హత్యకు భూ సంబంధమైన పాత కక్షలే కారణంగా గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. అర్ధరాత్రి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి హంతకుడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడం జరిగింది. యుగంధర్ శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పరకాల ప్రభుత్వ సివిల్ ఆస్పత్రికి తరలించడం జరిగింది . గ్రామంలో ఎలాంటి అవాచందనీయ సంఘటన జరగకుండా పోలీసు వారి భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది . మృతుడి కుటుంబాన్ని బిజెపి నేత పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే కాళీ ప్రసాద్ రావు పరామర్శించి నిందితుడికి శిక్ష పడేలా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. .. పూర్తి వివరాల కోసం దామెర సీఐ మరియు ఎస్ఐ పోలీస్ వారిని సమాచారం కోసం ఫోన్ చేయగా ఫోన్ కు పోలీసులు అధికారులు కు స్పందించలేదు.

## జర్నలిస్ట్ సురేష్ కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటాం

**తొర్రూరు, జనవరి 30 (నినాదం న్యూస్)**
జర్నలిస్ట్ బోగోజు సురేష్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తొర్రూరు తహసిల్దార్ బి. వినోద్ కుమార్ అన్నారు. ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్ట్ సురేష్ కుటుంబ సభ్యులను దశదినకర్మ సందర్భంగా వారి స్వగ్రామం గొట్టిపర్తికి వచ్చి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ



తస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం బాధాకరమని... కుటుంబ పెద్ద లేకపోతే ఆ కుటుంబం ఎన్ని కష్టనష్టాలు భరించాల్సి వస్తుందో అందరికీ తెలుసని అన్నారు. జర్నలిస్టు సురేష్ కు ఇరువురు చిన్న కుమారులే కావడం ఎంతో విచారకరమని... వారికి వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. పుష్పాంజలి ఘటించిన వారిలో జర్నలిస్టులు బందు శ్రీధర్, పల్లె యాకాంతం, కొమ్మనబోయిన యాకయ్య, చేను రామకృష్ణ, వీరాంజనేయులు, దిలీప్, మహేష్, రమేష్, కిషన్ చారి, మహేందర్, బోగోజు సురేష్ ఆప్త మిత్రులు నిమ్మల శేఖర్, తంగళ్ళపల్లి వీరన్న, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది లక్ష్మణ్, రాంబాబు, సురేష్ కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాస్థాయి చెస్ పోటీల్లో న్యూ విజన్ విద్యార్థుల ప్రతిభ..



**కోదాడ టౌన్, జనవరి 30 (నినాదం న్యూస్)**
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి చెస్ పోటీల్లో కోదాడ పట్టణంలోని న్యూ విజన్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. మంగళవారం పాఠశాల డైరెక్టర్ కార్తీక్ విద్యార్థులను అభినందించారు. అండర్ 7 బాలికల విభాగంలో ప్రథమ బహుమతి. రుత్విక ద్వితీయ బహుమతి వేదశ్రీ అండర్ 7 బాలుర విభాగంలో వేదాంత్ చౌదరి తృతీయ బహుమతి పొందారు. అండర్ 9 బాలికల విభాగంలో భువన దీప్తి, అనన్య వైభవి బంగారు పతకం పొందారు. అండర్ నైన్ బాలుర విభాగంలో ధనవర్ధన్ బంగారు పతకం సాధించారు. అండర్ 13 బాలుర విభాగంలో వశీకర్, నుషిత్, శ్రీ వర్ధన్ గోల్డ్ మెడల్ లు సాధించారు. వీరితో పాటు మరికొందరు విద్యార్థులు ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు సిల్వర్ మెడల్ లు సాధించారు.

## పాత మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రేవూరి...



**పరకాల, జనవరి 30 (నినాదం న్యూస్)**
పరకాల పట్టణ కేంద్రంలోని పాత మున్సిపల్ కార్యాలయాన్ని మంగళవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాత మున్సిపల్ కార్యాలయాన్ని మొత్తం పరిశీలించారు. మున్సిపల్ పరిధిలో ఉన్న ఆస్తులు వివరాలు ఏ విధంగా అభివృద్ధికి ఉపయోగించుకుంటున్నారు. ఆదాయం ఏ విధంగా వస్తుంది అని మున్సిపల్ కమిషనర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవరి ప్రకాష్ రెడ్డి ప్రభుత్వ ఆస్తులను ప్రజా అవసరాలకు ఉపయోగించుకోవాలని తప్ప అధికారులు నిర్లక్ష్యం చేయరాదని అధికారులను హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి. మున్సిపల్ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..


## ఘనంగా గాందీ వర్ధంతి వేడుకలు




**కమలాపూర్, జనవరి 30 (నినాదం న్యూస్)**
జాతిపిత మహాత్మా గాంధీ 76 వ వర్ధంతిని పురస్కరించుకొని కమలాపూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గాంధీ వర్ధంతి జరిపారు. మండల కేంద్రంలో వైశ్య సంఘం భవనం వద్ద గల గాంధీ ప్రతిమకు మొదట పాలాభిషేకం నిర్వహించి,పూల మాలలు వేసి ఘన నివాళలు అర్పించారు. అనంతరం సభ్యులందరూ ఆయన మృతికి సంతాపం సూచకంగా మౌనం పాటించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కొనిషెట్టి మునింధర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పాత్ర ఉన్నతమైనది అన్నారు. శాంతి,అహింస సిద్ధాంతం అనుచరించి మహాత్ముడు దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించాడని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా శాంతి దూత,బాపూజీ,భారత జాతిపిత అని కొని యాడితున్న గాంధీ చివరకు ఒక భారతీయుడి తూటాలకు బలి కావడం బాధాకరం అని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో ప్రధాన కార్యదర్శి వెనిశెట్టి పున్నం చందర్,కోశాధికారి నం గునూరి సాగర్ బాబు,మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల కార్తీక్,నాయకులు నూక వీరభద్రయ్య,వెనిషెట్టి విజయ్ కుమార్,దొడ్డ రమేష్,భూపతి శివశంకర్,రఘురాం,మాడిషెట్టి రమేష్,సంపత్,రాజేందర్, నూక రమేష్,శ్రీదరా చారీ, తదితరులు పాల్గొన్నారు.

## తోటి జర్నలిస్టు మిత్రునికి ఆర్థిక సహాయం అందజేసిన జర్నలిస్టు మిత్రులు

**పరకాల, జనవరి 30 (నినాదం న్యూస్)**



పరకాల నియోజకవర్గ ఓ ప్రముఖ పత్రిక సీనియర్ జర్నలిస్టు నేరెళ్ల పరుశురాం ఇల్లు కరెంటు షార్ట్ సర్క్యూట్ తో ఇటీవల పూర్తిగా దగ్ధం కావడం జరిగింది. తోటి జర్నలిస్టు మిత్రుడు పరశురాం పడుతున్న ఇబ్బందులను చూడలేని సహచర జర్నలిస్టు మిత్రులు మంగళవారం జర్నలిస్టు మిత్రులకి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ జర్నలిస్టు మిత్రులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి జర్నలిస్టు పరశురామును పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అనంతరం పరకాల బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు జర్నలిస్టు పరశురామును పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ సేవలు అభినందనీయం

- **ప్రతీ ఒక్క పౌరుడూ చట్టాల పట్ల అవగాహన కలిగి వుండాలి**
- **హ్యూమన్ రైట్స్ కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే మురళీనాయక్**

**కేసముద్రం, జనవరి 30 (నినాదం న్యూస్)**
ప్రస్తుత సమాజంలో పౌరులు అందరూ కూడా భారత రాజ్యాంగం కల్పించిన పౌరుల హక్కులు మరియు విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో



జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండల కేంద్రంలో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి పలు సేవా కార్యక్రమాలు అభినందించదగ్గవని అన్నారు. అదేవిధంగా నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలుగా కాకుండా ఉన్నత చదువులు చదువుకొని చట్టాలు. పౌర హక్కులపై ప్రతి ఒక్కరిని చైతన్య పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి.తరాల వీరేశ్. అల్లం నాగేశ్వరరావు. మిట్టగడుపుల యాకన్న.నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్. జిల్లా కమిటీ సభ్యులు కొనకటి మహేందర్ రెడ్డి.రైతులు సామ సుధాకర్ రెడ్డి.కళ్లెం శ్రీనివాస్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డు కుటుంబానికి చెక్కు పంపిణి చేసిన పోలీస్ కమీషనర్




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో మరణించిన హెూంగార్డు ఎమ్. జలంధర్ కుటుంబ సభ్యులకు సీపీ కల్మేశ్వర్ చెక్కులు పంపిణీ చేశారు. మంగళవారం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో బాల్కొండ పోలీస్ స్టేషన్ యందు విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు ఎమ్. జలంధర్ ద్విచక్ర వాహనంపై వెళ్లే సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో మరణించారు. హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ ద్వారా వచ్చిన యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ రూపంలో గల చెక్కు రూ. 30,00,000/- (ముప్పై లక్షల రూపాయల) చెక్కును జలంధర్ సతీమణి అర్చనకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ ( లా అండ్ ఆర్డర్ ) ఎస్.జయ రామ్, ప్రొబేషనరి ఐ.పి.యస్ బి. చైతన్య రెడ్డి, హెూమ్ గార్డ్స్ ఎ.సి.పి పి.అరుణ్ కుమార్, బాల్కొండ ఎస్.ఐ కె. గోపి, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ మేనేజర్ కె. గంగాధర్, సాలరీ మేనేజర్ సంపత్ రెడ్డి , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుష్ఠ వ్యాధి అంటువ్యాధి కాదు

- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుసేన



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్)**
కుష్ఠ వ్యాధి అంటువ్యాధి కాదని , ఈ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే మల్టీ డ్రగ్ థెరపీ చికిత్సద్వారా వ్యాధిని నయం చేయవచ్చని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుసేన అన్నారు. మంగళవారం నగరంలోని గౌతమ్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్లో మహాత్మా గాంధి వర్ధంతి సందర్భంగా కుష్ఠ వ్యాధి పై అవగాహన కార్యక్రమం పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ కుష్టు అంటు వ్యాధి కాదని, వారరిపై వివక్ష చుపరాదని అన్నారు. కుష్ఠు వ్యాధి మైక్రో బ్యాక్టీరియా లెప్రే అనే బ్యాక్టీరియా వలన వస్తుందని చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమంలో కాలనీ వాసులు ,కాలనీ పెద్దలతో ,మహిళల భాగస్వామ్యం తో కార్యక్రమం నిర్వహించారు.ఈ అవగాహన సమావేశంలో డాక్టర్ సూసేన,నోడన్ పర్సన్ మేరీ హేమలత, అసిస్టెంట్ పార మెడికల్ ఆఫీసర్ సత్యనారాయణ,సిబ్బంది పద్మావతి, జ్యోతి, సౌజన్య,స్వర్ణలత, అని దనమ్మ,లక్ష్మి,రాధ,రాజవ్వ,మురళి, శ్యాంసుందర్, కాలనీ వాసులు శ్రీనివాస్,మంజూరు,సుందర్ , లెప్రసి బాధిత కుటుంబ సభ్యురాలు లక్ష్మి ఆశలు తదితర మహిళా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.


## బాధిత కుటుంబాలకు రెడ్ క్రాస్ చేయూత



**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్)**
వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల పరిధిలోని బుద్దారం గ్రామ నివాసి గొల్ల పరమేష్ పెంకుటిల్లు శిధిలావస్థలో ఉండి ఆర్థిక పరిస్తితి బాగలేని కారణంగా బాధిత కుటుంబానికి చేయూత అందించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశించడంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు నిత్యావసర సరుకులు వంట సామాగ్రి, పైకప్పుకు తర్పాలిన్ కవర్ అందజేయడం జరిగింది. అదేవిధంగా వనపర్తి పట్టణంలో షార్ట్ సర్క్యూట్ వల్ల జీవనోపాధి అందించే షాప్ కలిపోవడం చేత గృహెూపకరణాలు నష్టపోయిన కుటుంబ బాధితులకు రెడ్ క్రాస్ సహాయ సామగ్రి, హైజెనిక్ కిట్ మొదలగునవి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలామ్ పాష మాట్లాడుతూ విపత్కర పరిస్తితులలో నష్టపోయిన బాధితులకు అండగా రెడ్ క్రాస్ సొసైటీ ఎప్పుడు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలామ్ పాష, పాలకవర్గ సభ్యులు గోనురు యాదగిరి, జిల్లా కోఆర్డినేటర్ ఆర్. రాజేందర్ కుమార్, వాలంటీర్ ఎం. డి. పాష తదితరులు పాల్గొన్నారు.

## పూల బొకేలు బదులుగా పుస్తకాల పంపిణీ..

**కోదాడ, జనవరి 30 (నినాదం న్యూస్)**



కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, పలు కార్యక్రమాలకు వచ్చిన సందర్భంలో పూల బొకేలు శాలువాలతో ఘనంగా సన్మానం పలుకుతూ ఉంటారు. అలా కాకుండా అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు ఎమ్మెల్యేతో పంపిణీ చేయించారు. అజ్మీర తండా సిసి రోడ్డు ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ఎమ్మెల్యేకు పూల బొకేలతో స్వాగతం కాకుండా పుస్తకాల పంపిణీ చేయించడంతో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారంటూ కోటేశ్వరావు ను అభినందించారు.

# గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది

- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి..

**కోదాడ, జనవరి 30 (నినాదం న్యూస్)**
గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఉత్తమ్ అన్నారు. మంగళవారం అనంతగిరి మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. శాంతినగర్ గ్రామంలో ఎంపీ నిధులు 8 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ఆమె ప్రారంభించారు. పాత గోల్ తండాలో నాలుగు లక్షలతో నిర్మించిన సిసి రోడ్, వసంతాపురంలో 4 లక్షలతో నిర్మించిన సిసి రోడ్,ఖానాపురం ఆవాస గ్రామమైన అజ్మీర్ తండాలో 4 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు లను ఆమె ప్రారంభించారు.అనంతరం అమీనాబాద్ గ్రామంలో దాతల సహకారంతో సుమారు 5 లక్షల అంచనా వ్యయంతో శ్రీ సీతారామచంద్ర స్వామి ముఖద్వారం,సిసి రోడ్డు నిర్మాణం,త్రిపురవరం గ్రామంలో సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) రూ.12 లక్షల నిధులతో నిర్మించిన అదనపు గది,గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న,జిల్లా పరిషత్ నిధులు 5 లక్షలతో ఏర్పాటు చేయనున్న బస్సు షెల్టర్, మరో జిల్లా పరిషత్ నిధులు 5 లక్షలతో నిర్మించనున్న అంతర్గత డ్రైనేజీ నిర్మాణానికి ఆమే శంకుస్థాపన స్థాపన



చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....త్రిపురవరం గ్రామంలో ఆశ వర్కర్లు ప్రతి నెల తప్పనిసరిగా రెండు నార్మల్ డెలివరీ కండిషన్ ఎత్తివేయాలని, అదేవిధంగా జీతాలు కూడా రెండు నెలలుగా అందటం లేదని, ఆశ వర్కర్లకు, ఏఎన్ఎంలకు డీఈఓ ను ఏర్పాటు చేయాలని, మినీ హెల్త్ సెంటర్ ను సైతం ఏర్పాటు చేయాలని అనేక సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. వారు చెప్పిన సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే లిఖితపూర్వకంగా సమస్యలను అందించాలని కోరారు. అనంతరం వైద్య సిబ్బంది ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు,ఎంపీడీవో విజయ,ఎంపీపీ చుండూరు



వెంకటేశ్వర్లు,జడ్పిటిసి కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి,డిఈ సతీష్ బాబు, జిల్లా అసంక్రమికత వ్యాధుల నివారణ అధికారి కళ్యాణ్ చక్రవర్తి, వివిధ గ్రామాల సర్పంచులు కూరపాటి భూపతి,బద్దం కృష్ణారెడ్డి, బానోతు నాగార్జున,పులిగండ్ల శ్రీనివాసరావు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, మందడి వీరమ్మ రంగారెడ్డి,లింగా రాజేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీలు కరిష అనూష,అజ్మీర బుజ్జి,పంచాయతీ కార్యదర్శులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,లారీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 2న చలో సాగర్

- ఎస్ఈ కార్యాలయం ముందు ధర్నా
- ఎడమ కాలుకు నీటిని విడుదల చేయాలని డిమాండ్
- విలేకరుల సమావేశంలో జూలకంటి

**మిర్యాలగూడ, జనవరి 30 (నినాదం న్యూస్)**
నాగార్జునసాగర్ ఎడమ కాలవకు నీటిని విడుదల చేయాలని కోరుతూ ఫిబ్రవరి 2న చలో సాగర్ కార్యక్రమం చేపట్టినట్లు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ నియోజవర్గాలలో బోర్లు బావుల కింద సుమారు 30% వరి పంట సాగు చేశారని తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వల్ల బోర్లు బావులు ఎండిపోతున్నాయని, దాని ఫలితంగా చేతికి వచ్చిన వరి పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు నీటి నిల్వను బట్టి ఎడమ కాలుకు నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని ఎస్ఎల్బీసీ వరద కాలువకు నీళ్లు ఇవ్వాలన్నారు. భవిష్యత్తు అవసరాల రిత్యా ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్ నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ముందుగా ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి చెరువులు కుంటల నింపి భూగర్భ జలాలు పెంపొందించాలన్నారు. దాంతో పంట పొలాలు చేతికి వస్తాయని చెప్పారు. ప్రస్తుతం నీటి విడుదల కాకపోతే పంటలు ఎండిపోయి భవిష్యత్తులో కరువు ఏర్పడుతుందని దాని ఫలితంగా కార్మికులకు ఉపాధి కరువై రైస్ మిల్లులు మూతపడతాయని, బియ్యం ధరలు కూడా పెరుగుతాయని చెప్పారు. భవిష్యత్తులో సాగు తాగునీటి సమస్య




ఏర్పడుతుందని అలా కాకుండా ఉండేందుకు ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి ఆల్మట్టి ద్వారా నీటిని తెప్పించుకొని ఎడమ కాలువ నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని కోరారు. నీటి విడుదల కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమం నిర్వహించామని ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి కూడా తీసుకెళ్లామని గుర్తు చేశారు. జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు నీటి విడుదలపై ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. దీనికోసం ఫిబ్రవరి 2న చలో సాగర్ చేపట్టినామని ఉమ్మడి నల్గొండ జిల్లా లోని ఆయకట్టు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎస్ ఈ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు నూకల జగదీష్ చంద్ర, రాగిరెడ్డి మంగారెడ్డి, భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, వినోద్ నాయక్, సత్యనారాయణ రావు, పగిదోజు రామ్మూర్తి, పాపా నాయక్, సైదులు, గుణగంటి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమర వీరులకు ఘన నివాళులు



**చింతపల్లి, జనవరి 30 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య సమర వీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఎండి . శంషుద్దీన్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఎండి హర్షద్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలి



**చింతపల్లి, జనవరి 30 (నినాదం న్యూస్)**
విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించి తమ సంస్థకు సహకరించాలని విద్యుత్ శాఖ జిల్లా అధికారి ఎస్. ఇ. చంద్రమోహన్ కోరారు. మండలంలోని గోడకొండ్ల, మదనాపురం గ్రామాలలో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులతో ఆయన ముచ్చటించారు విద్యుత్ పంపిణీ సక్రమంగా జరుగుతుందా లేదా అని వినియోగదారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట స్థానిక విద్యుత్ శాఖ అధికారి మురళీకృష్ణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పసుపు కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకూడదు

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్)**
పసుపు కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సరైన ధర చెల్లిస్తూ పంటను సేకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిజామాబాద్ మార్కెట్ యార్డులో పసుపు విక్రయాలు ఊపందుకుంటున్న నేపథ్యంలో, కలెక్టర్ మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్లో వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్ శాఖల అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు, ట్రేడర్లు, కమీషన్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. పసుపు పంటకు ప్రస్తుతం మార్కెట్లో పలుకుతున్న ధర, పంట దిగుబడి, నాణ్యత తదితర వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పసుపు క్వింటాలుకు నాణ్యతను బట్టి 10 వేల నుండి 12 వేల రూపాయల వరకు ధర లభిస్తోందని రైతు ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే మార్కెట్ కు పంట దిగుబడి ఎక్కువగా వస్తున్నందున ధర తగ్గే అవకాశం ఉందని, రైతులు నష్టపోకుండా ధర నిలకడగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆరుగాలం శ్రమించి పంట సాగు చేసిన రైతులు నష్టపోరాదని సూచించారు. సాగు విస్తీర్ణం తగ్గడం వల్ల ప్రస్తుతం మార్కెట్లో పసుపు పంటకు ఆశించిన రీతిలోనే మంచి డిమాండ్ ఉందని తెలిపారు. పసుపు క్రయవిక్రయాల సీజన్



కొనసాగుతున్నందున క్రమం తప్పకుండా మార్కెట్ యార్డును సందర్శిస్తూ నేరుగా రైతులతో భేటీ కావాలని మార్కెటింగ్, ఉద్యానవన, వ్యవసాయ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు, పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, మార్కెటింగ్ ఏ.డీ గంగామణి, ఉద్యానవన శాఖ అధికారి నర్సింగ్ దాస్, రైతు సంఘాల ప్రతినిధులు అన్వేష్ రెడ్డి, వి.ప్రభాకర్, దేవరాం, ట్రేడర్లు, కమిషన్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్)**
దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే ధృడ సంకల్పంతో, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో రవాణా శాఖ మంత్రి పొన్నం పర్యటన



**కమలాపూర్, జనవరి 30 (నినాదం న్యూస్)**
నేడు రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండలలోని శంభునిపల్లి, కానపర్తి, దేశరాజుపల్లి, కన్నూరు, మాదన్నపేటగ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. నూతన గ్రామపంచాయతీ భవనాలను,మహిళా సంఘ భవనాలను ప్రారంభోత్సవం చేస్తారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయుచున్నారు. ఈ కార్యక్రమాలలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు,తదితరులు పాల్గొంటారని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కౌన్సిలర్లు తీర్మానించింది అధికారులు అమలు చేయాలి

- కౌన్సిలర్లకు అధికారులకు సమన్వయ లోపం ఉండకూడదు
- ప్రభుత్వ అధికారులు విధివిధానాలను విస్మరించకూడదు
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్)**
వనపర్తి పురపాలక సంఘం 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి మంగళవారం రోజు పాల్గొనే ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలతో ఎన్నుకోబడి ప్రజా సమస్యల పరిష్కారానికై పాటుపడే కౌన్సిలర్లు తీర్మానించిన ప్రతి సమస్యపై అధికారులు దృష్టి సారించి పరిష్కరించేందుకుకృషిచేయాలనిఅధికారులకు కౌన్సిలర్లకు మధ్య సమన్వయ లోపం రాకుండా చూసుకొని అధికారులు వారి వారి విధి విధానాలను విస్మరించకుండా ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డివ్యాఖ్యానించారు ప్రభుత్వపరంగా మున్సిపాలిటీకి ఆదాయాన్నిచ్చే హౌస్ టాక్సెస్ ఇతర వాటిపై అధికారులు దృష్టి సారించాలని అధికారులు వారి విధులను ఎందుకు విస్మరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు మున్సిపల్ సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఇకపై జరిగే ప్రతి మున్సిపాలిటీ సమావేశానికి అందరూ అధికారులు తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారుల ఆదేశించారు మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు అందరూ వ్యతిరేకించే పనులపై, సమస్యలపై కౌన్సిలర్లు అందరూ మూకుమ్మడిగా తీర్మానాలు తయారుచేసి వాటిని అమలు చేయాలన్నారు. స్వీపింగ్ మిషన్ కొన్న సమయంలో అందుకు సంబంధించిన వారంటిని ఎందుకు చూసుకోలేదని వారంటీని పరిశీలించి ఆ కంపెనీకి సంబంధించిన వారిపై చర్యలు తీసుకునేందుకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. రోడ్డు వైన్డింగ్ లో 10 కోట్లకు పైగా పెండింగ్ పనులు ఉన్నాయని వాటి నిధులకు సంబంధించి ఇప్పటికే ముఖ్యమంత్రి గారితో కలెక్టర్తో చర్చించమని అందుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేదని పనులు ఎప్పటిలాగే కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారుపనుల ఏర్పాటులో పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని ఆయన కోరారుప్రభుత్వం మారితే ఇలాంటి




ఇబ్బంది ఉండదని చిన్నచిన్న మార్పులు మినహా పనులకు సంబంధించి మార్పులేవి పెద్దగా ఉండవని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ స్థానిక సంస్థల కలెక్టర్ గాంగ్వార్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి

- గాంధీ చూపిన దారిలో ప్రతి ఒక్కరు నడవాలి
- మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి.
- అహింసతో ఏదైనా సాధించవచ్చు
- వాసవి క్లబ్ అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ కుమార్
- నేటి యువత మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి
- వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ






**జమ్మికుంట, జనవరి 30 (నినాదం న్యూస్)**
జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో ఘన నివాళులు అర్పించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు వాసవి క్లబ్ అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ కుమార్ వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ. మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, అహింసతో దేనినైనా సాధించవచ్చునని తను నమ్మిన సిద్ధాంతం కొరకు అహింస మార్గంగా ఎంచుకొని దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ఆయన కొనియాడారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు చందా రాజు మాట్లాడుతూ ఉప్పు సత్యాగ్రహం తో బ్రిటిష్ సామ్రాజ్యం గొప్ప మానవత వాది మాత్మ గాంధీ అని ఆయుధాలు లేకుండా భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. అనంతరం వాసవి క్లబ్ అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ కుమార్ మాట్లాడుతూ, అహింసో పరమ ధర్మ అని నమ్మిన వ్యక్తి మహాత్మా గాంధీ ఒక చెంప మీద కొడితే మరో చెంప చూపించాలని చెప్పినటువంటి వ్యక్తి హింసకు దూరంగా అహింసకు దగ్గరగా ఉండి స్వాతంత్రం కొరకు ఎన్నో కష్టాలు పడి అహింస మార్గాన దేశానికి స్వాతంత్రం తెచ్చిన గొప్ప సంస్కర్త మహాత్మా గాంధీ అని ఆయన కొనియాడారు. నేటి యువతకు మహాత్మా గాంధీ ఆదర్శంగా నిలవాలని ఆయన అడుగుజాడల్లో నడిస్తే ఎంతటి సమస్యనైనా సులువుగా పరిష్కరించుకోవచ్చని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మనం కూడా నమ్మి ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం వనిత క్లబ్ అధ్యక్షురాలు పూర్ణిమ మాట్లాడుతూ అర్ధరాత్రి మహిళా ఒంటరిగా నడిచినప్పుడే భారతదేశానికి నిజమైన స్వాతంత్రం అని ఆరోజు మహాత్మా గాంధీ అన్నాడని నేడు అది నిజమైందని భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ ఆశయాలను ఆదర్శాలను ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బచ్చు భాస్కర్ జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు రావికంటి రాజు బచ్చు మాధవి శివశంకర్ వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి కాసం నాగరాజు వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు రవి కంటి నీలకంఠం ఐతా సుధాకర్ పలువురు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**కరీంనగర్, జనవరి 30 (నినాదం న్యూస్)**
జాతిపిత మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గాంధీ చిత్రపటానికి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని, మహాత్మా గాంధీని గాడ్సే చంపాడని, ఆర్ఎస్ఎస్ ముసుగులో బిజెపి పని చేస్తుందని, నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందని అన్నారు. గాంధీ ఆశయాల సాధన కోసం నేటి యువత పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడుపు మోహన్ పులి ఆంజనేయులు గౌడ్ శ్రావణ్ నాయక్ వెన్నరాజ మల్లయ్య మల్యాల సుజిత్ కుమార్ మల్లికార్జున రాజేందర్ పడిశెట్టి భూమయ్య విక్టర్ ముస్తాక్ వెన్నం రజిత రాచర్ల పద్మ రామిడి రాజిరెడ్డి సిరిపురం నాగప్రసాద్ వంగలవిద్యాసాగర్ ఇన్నారెడ్డి ములకల కవితయోన గంగుల దిలీప్ కుమార్ రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి దన్న సింగ్ పోరండ్ల రమేష్ నెల్లి నరేష్ కుంభాల రాజకుమార్ సిరికొండ శివప్రసాద్ అజీమ్ మాదాసు శ్రీనివాస్ పర్వతం మల్లేశం మాలోతు మహాలక్ష్మి స్వప్న పరదాల లింగమూర్తి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీలో చేరిన మందులపల్లి సర్పంచ్



**కరీంనగర్, జనవరి 30 (నినాదం న్యూస్)**
మందులపల్లి గ్రామ సర్పంచ్ యర్ర రాజమల్లు ఉప సర్పంచ్ మేకల శకుంతల , వార్డు మెంబర్స్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో అందురు కలిసి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. మంగళవారం రోజున అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పురమళ్ళ శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు, వీరికి పార్టీ కండవా కప్పి పార్టీ లోకి స్వాగతం పలికారు. శ్రీనివాస్ మాట్లాడుతూ, చేరిన నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కామిరెడ్డి రాంరెడ్డి , యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ యండి. షహానవాజ్ , కరీంనగర్ ఎస్సీ సెల్ కన్వీనర్ తప్పట్ల అంజయ్య పాల్గొనడం జరిగింది.

## కార్యదర్శిపై డీపీవోకు నివేదిక

- పత్రికా కథనాలతో అనంతరం బిల్లుల చెల్లింపులు..?
- చర్యలు ఉన్నట్టా లేనట్టా..
- శానిటేషన్ పై కూడా విచారణ జరపాలని డిమాండ్


నినాదం
NINADAM - 29 Jan 2024 - Page 8
ఇంటి పన్నులు మాయం చేసిన కార్యదర్శి
కార్యదర్శికి సహకారం అందిస్తున్న అధికారులు ఎవరో..?
కార్యదర్శి పై ఆరోపణలు చేసిన సర్పంచ్ సూర్య నాయక్
డోర్నకల్, జనవరి 29 (నినాదం న్యూస్)

**డోర్నకల్, జనవరి 30 (నినాదం న్యూస్)**
ఇంటి పన్నుల వ్యవహారంలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వేంకట్య తండా గ్రామపంచాయతీ కార్యదర్శి చేతివాటం ప్రదర్శించినట్లు పలు పత్రికల్లో వచ్చిన కథనాలతో సంబంధిత అధికారులు స్పందించారు. ఈ విషయమై విచారణ జరపాల్సిందిగా మండల స్థాయి అధికారిని ఆదేశించగా మరిపెడ డీపీవో సోమవారం వేంకట్య తండాలో బిల్లుల అంశంపై విచారణ జరిపి నివేదికను డీపీవోకు పంపించారు. కాగా బిల్లుల వ్యవహారంలో అధికారులు సదరు కార్యదర్శికి మద్దతుగా నిలుస్తున్నట్లు ఆరోపణలొస్తున్నాయి. కొంత మంది కార్యదర్శులు సదరు కార్యదర్శికి సహకరిస్తూ అప్పటికప్పుడు సంబంధిత బిల్లులకు చెందిన సొమ్ము మొత్తాన్ని పత్రికల్లో కథనాలు వచ్చిన అనంతరం చెల్లించి రశీదును విచారణలో అందించినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో గ్రామపంచాయతీ సర్పంచ్ సూర్యానాయక్ కూడా బిల్లుల విషయంలో అవకతవకలు జరిగినట్లు ఆరోపిస్తున్నారు. సమగ్ర దర్యాప్తు చేయాలని, బిల్లులు గడచిన రెండు రోజుల్లో చెల్లిస్తే చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను తండా వాసులు కోరుతున్నారు. అసలు బిల్లులు ఎప్పుడు చెల్లించారన్న అంశంపై వివరణ ఇవ్వాలని కోరుతున్నారు. అదే కాకుండా తండాకు సంబంధింది శానిటేషన్,ఫాగింగ్,బ్లీచింగ్ కు సంబంధించిన విషయాల్లో కూడా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలొస్తున్నాయి. వాటిపై కూడా విచారణ జరిపాలని ప్రజలు కోరుతున్నారు.

## పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా గాంధీ వర్ధంతి



**జగిత్యాల, జనవరి 30 (నినాదం న్యూస్)**
దేశ స్వతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరిస్తూ గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో రెండు నిమిషాల పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది మౌనం పాటించారు. దేశం కోసం, దేశ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం కల్పించడం లక్ష్యంగా వేలాది మంది స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకొని తమ ప్రాణాలను సైతం అర్పించారని, వారి త్యాగ ఫలితంగానే నేడు మనమంతా ఆ ఫలాలను అనుభవిస్తున్నామని చెప్పారు. అలాంటి త్యాగధనులను స్మరించుకోవడం దేశ పౌరులుగా మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లు భీమ్ రావ్, జనార్ధన్ రెడ్డి, ఏవో అమర్నాథ్, ఎఆర్ లు జానీమియా, రామకృష్ణ వేణు, ఆర్ ఎస్ ఐ లు, డిపిఓ సాయుధ ధళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె




**జగిత్యాల, జనవరి 30 (నినాదం న్యూస్)**
వచ్చేనెల ఫిబ్రవరి16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మెలో పాల్గొంటామని ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా కలెక్టర్ కు, విద్యాధికారికి సమ్మె నోటీస్ ఇచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే అఖిలభారత సమ్మె జరుగుతుందని జగిత్యాల జిల్లా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుతారి రాములు ఎండి ముక్రం తెలిపారు. ప్రధానంగా దేశవ్యాప్తంగా కార్మికులకు కనీస వేతనం 26,000 కనీస పెన్షన్ 10000 కార్మికులందరికీ ఉండాలని నాలుగు లేబర్ కోడ్స్ సవరణ బిల్లు రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను వేతన బిల్లులను వెంటనే చెల్లించాలని, పెరుగుతున్న ధరల కనుగుణంగా ఈ బడ్జెట్ లో విచార్జిలు 25 రూపాయలు ఇవ్వాలని కోరారు. కోడిగుడ్లను గ్యాస్ సిలిండర్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని ప్రతి నెల 5వ తారీఖు లోపు బిల్లులు ఇవ్వాలని డిమాండ్లతో ఈ సమ్మెలో పాల్గొంటున్నామని తెలిపారు. కార్మిక నేతలు వెన్న మహేష్ ,చుక్కల లక్ష్మం ,రాజం, భాగ్యకట్ట లక్ష్మి,జమున, పద్మక్క, పరమేశ్వరి, కళావతి,జమున పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిని నియంత్రించవచ్చు

- డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్



**జగిత్యాల, జనవరి 30 (నినాదం న్యూస్)**
జాతీయ కుష్టు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మోతే వాడలో నిర్వహించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ. ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ మన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి రోజున ప్రతి సంవత్సరం కుష్టు వ్యాధి నివారణ దినోత్సవంను జరుపుకుంటామని పేర్కొన్నారు. గాంధీ కుష్టి వ్యాధిగ్రస్తులకు ఎంతో సేవ చేసినారని ఈ సందర్భంగా తెలిపారు. గాంధీ కుష్టి వ్యాధిగ్రస్తులను సేవ చేసినారని అన్నారు. కుష్టి వ్యాధి అంటే భయపడేవారని, ఈ వ్యాధిని రాగి రంగు మచ్చలు స్పర్శ జ్ఞానం లేని ఎరుపు రంగు మచ్చలు, మొద్దు బారిన మచ్చలు ఉన్నప్పుడే ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు త్వరగా గుర్తించి ట్రీట్మెంట్ మొదలు పెడితే అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చున్నారు. బహుళ ఔషధ చికిత్స తో ఈ వ్యాధి పూర్తిగా నయమవుతుందని వెల్లడించారు. మందులు పూర్తిగా ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఎండిటి లభించునని అన్నారు. ఎవరికైనా శరీరం పైన మొద్దు బారిన రాగి రంగు మచ్చలు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ని చూపించుకొని వ్యాధిన కాదా అని నిర్ధారించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, వైద్య అధికారులు డాక్టర్ స్వాతి, డాక్టర్ సంతోష్ డిపిఎమ్ఓలు జి. హిరియానాయక్ , ఈ దేవ్ సింగ్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఆడపిల్లల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**జమ్మికుంట, జనవరి 30 (నినాదం న్యూస్)**
కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ సమగ్ర బాలల అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో హుజురాబాద్ సిడిపిఓ భాగ్యలక్ష్మి అధ్యక్షతన ఇల్లందకుంట ఎంపీడీవో కార్యాలయం నందు మండల బాలల పరిరక్షణ కమిటీ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ పావని మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీల ఏర్పాటు విధి విధానాలు బాలల హక్కుల పరిరక్షణ బాలల చట్టాల గురించి బాల కార్మిక, బాల్యవివాహాల నిర్మూలన, లైంగిక వేధింపులు, భ్రూణ హత్యలు నిర్మూలన విద్యాహక్కు చట్టం వివిధ చట్టాల పైన ముఖ్యంగా గ్రామ స్థాయిలో అంగన్వాడీ కార్యకర్త ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు వివిధ గ్రామస్థాయి అధికారులు అవగాహనా కలిగి ఉండాలి అన్నారు, బాలల హక్కుల పరిరక్షణ కోసం అందరు సహకరించాలని, 18 సంవత్సరాల లోపు పిల్లలకు సంబంధించి ఏదైనా సమస్య దృష్టికి వస్తే కమిటీ దృష్టికి గాని పోలీసువారి 100 కానీ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నెంబర్ కు సమాచార ఇవ్వగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట తహసిల్దార్ రాణి, ఎంపీడీవో శంకర్ , సిడిపిఓ భాగ్యలక్ష్మి, బాలల పరిరక్షణ అధికారి రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సూపర్వైజర్ దూడం కుమారస్వామి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమ దేవి, ఏ పిఎం రమ దేవి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసి దాసు, భాస్కర్ రెడ్డి విద్యాశాఖ, హెడ్ కానిస్టేబుల్,పూజారులు,పాస్టర్లు, అంగన్వాడీ టీచర్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## భయాన్ని వదిలి పరీక్షలు రాస్తే విజయం మీదే..

- కాకతీయ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాస్



**జమ్మికుంట, జనవరి 30 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలపై భయాన్ని తొలగించి, మనోధైర్యాన్ని పెంపొందించుటకు కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు ఆదేశాల మేరకు సైకాలజికల్, మోటివేషన్ శిక్షణ కార్యక్రమం ని 12 సంవత్సరాల అనుభవం కలిగిన దిలీప్ కుమార్ మోటివేటర్ తో ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా మంగళవారం కాకతీయ పాఠశాలలో సైకాలజిస్ట్ మోటివేటర్ దిలీప్ కుమార్ విద్యార్థులకి పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగిస్తూ ఎలా ప్రిపేర్ కావాలి... ? ఎలా చదువుకోవాలి..?ఎప్పుడు చదువుకోవాలి...? ఎలా గుర్తుంచుకోవాలి ? అనే అంశాలపై సైకాలజికల్ మోటివేషన్ క్లాస్ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఎంజాయ్ యువర్ లెర్నింగ్ అనే అంశం ద్వారా విద్యార్థులకి చక్కగా అర్థమయ్యే విధంగా వారికి ఆసక్తి పెంపొందించే విధంగా వివిధ ఉదాహరణలతో విద్యార్థులకి మోటివేషన్ చేశారు..వీటితో పాటు విద్యార్థులు ఉదయం ఏ విధంగా బ్రీతింగ్ వ్యాయామం చేయాలో నేర్పించారు.. దీని ద్వారా విద్యార్థుల యొక్క మేదోశక్తి మరింత రెట్టింపు అవుతుందని తెలిపారు.. విద్యార్థులు ప్రతి అంశాన్ని బట్టి పద్ధతిలో కాకుండా తరగతి గదిలో టీచర్లు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటూ ఏ విధంగా గుర్తు గుర్తుంచుకోవాలో సులభమైన పద్ధతులలో విద్యార్థులకు ప్రేరేపిస్తూ మనోధైర్యాన్ని కలిగిస్తూ పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించారు.. ఈ కార్యక్రమంలో కాకతీయ పాఠశాల ప్రిన్సిపల్ వరాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు కొత్త శోభ



**వెల్గటూర్, జనవరి 30 (నినాదం న్యూస్)**
నూతన గ్రామ పంచాయతీల నిర్మాణంతో గ్రామాల్లో కొత్త శోభ సంతరించుకుందని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. వెల్గటూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంగళవారం విప్ లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. నూతన గ్రామ పంచాయతీల నిర్మాణంతో ప్రజలకు సౌలభ్యం చేకూరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే రెండు హామీలు అమలు చేసిందని,ఆరు హామీల అమలుకు కసరత్తులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని,సాగు,తాగు నీరు అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతామని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ గ్రామ సర్పంచ్ మేరుగు మురళి గౌడ్,పాలక వర్గాన్ని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి,జెడ్పీటీసీ సుధారాణి,ఎంపీటీసీ హారిక,ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి,వార్డు సభ్యులు,అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటి పత్రి శైలేందర్ రెడ్డి,గండ్ర శ్రీకాంత్ రావ్,మెరుగు నరేష్,బందేల ఉదయ్, వెంకటేష్, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మగాంధీ వర్ధంతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది

- వర్ధంతి వేడుకల్లో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..




**జమ్మికుంట, జనవరి 30 (నినాదం న్యూస్)**
జనవరి 30వ తేదీ గాంధీజీ వర్ధంతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని, ప్రతి సంవత్సరం జనవరి 30నే గాంధీజీ వర్ధంతి తో పాటు అమరవీరుల దినోత్సవం కూడా జరుపుకుంటున్నామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. బిజెపి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా మాహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. స్వతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన మహానేతల్లో మహాత్మా గాంధీ అగ్ర గన్యులన్నారు. సత్యం అహింసా మార్గాన్ని అనుసరించి బ్రిటిష్ వారిని భారతదేశం నుండి వెళ్లగొట్టడానికి , భారతదేశ స్వేచ్ఛ కోసం, దేశ స్వతంత్రం కోసం స్వాతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. స్వాతంత్రం వచ్చిన కొన్ని నెలల తర్వాత గాంధీజీ 1948 జనవరి 30న మరణించడం జరిగిందన్నారు, ఈరోజు గాంధీజీవర్ధంతి , అమరవీరుల దినోత్సవం సందర్భంగా సందర్భంగా మహాత్మునికి, అమరవీర మహా నేతలందరికీ బిజెపి పక్షాన ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాడ గౌతంరెడ్డి జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, తూర్పటి రాజు, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకూర్, కైలాస్ కోటి గణేష్, మోడమ్ రాజు, రాకేష్ ఠాగూర్ బూరుగుపల్లి రాము, చైతన్య రెడ్డి, శిల జయప్రకాష్, మేక సుధాకర్ రెడ్డి, బచ్చు శివ కుమార్, గుర్రం పరశు రామ్ నాగపూరి విజయ్,శనిగారపు రవి లు పాల్గొన్నారు.

## ఆఫీస్ వర్క్‌తో అలసిపోతున్నారా..?
## రిలీఫ్ కోసం ఇలా చేయండి



ఉద్యోగం చేసినా అందరూ రోజంతా కష్టపడాల్సిందే. పొద్దున్నే లేచి ఉద్యోగానికి వెళ్లడం, ప్రయాణం చేయడం, రోజంతా పని చేయడం, ఇంటికి తిరిగి వెళ్లడం ఇవన్నింటి మధ్య చాలా మంది శారీరకంగా అలసిపోతారు. రోజంతా గంటల తరబడి పని ఒత్తిడితో బిజీగా ఉండటం వల్ల మీరు శారీరకంగా అలసిపోయినట్లు అనిపించినపుడు విశ్రాంతి తీసుకోవడానికి కొన్ని చిట్కాలు ఉన్నాయి. వాటితో మీరు మీ అలసటను ఇట్టే దూరం చేసుకోవచ్చు. అంతేకాదు.. కరోనా తర్వాత చాలా మంది ఉద్యోగులు ఇంటి నుండి పని చేస్తున్నారు. ఇంట్లో ఒకే చోట కూర్చుని పని చేయడం వల్ల కూడా నడుము నొప్పి, అలసటతో ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి మీరు ఆఫీసు వర్క్ లేదంటే, వర్క్‌ఫ్రం హోం ఏదైనా సరే.. పని తర్వాత అలసిపోయినట్లు అనిపిస్తే ఈ చిట్కాలు మీకు చాలా బాగా ఉపయోగపడతాయి. పని తర్వాత అలసట నుండి బయటపడటానికి ఈ క్రింది నివారణలను తప్పకుండా ప్రయత్నించండి. స్నానం చేయండి: అలసట నుండి ఉపశమనం పొందేందుకు ఇంటికి రాగానే స్నానం చేయడం మంచిది. ఇది మీకు తాజా అనుభూతిని కలిగిస్తుంది. మీ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. వాకింగ్‌కి వెళ్లండి: ఆఫీసు పని ముగించుకుని ఇంటి రాగానే బయట కాసేపు వాకింగ్ చేయండి.. ఇది అలసట నుండి బయటపడటానికి సహాయపడుతుంది. పాటలు వినండి: పని నుండి ఇంటికి వచ్చిన తర్వాత కాసేపు మీకు ఇష్టమైన పాటలు వినండి.. ఇది మీ ఒత్తిడిని కొంత వరకు తగ్గిస్తుంది. ధ్యానం: కొంత సమయం ధ్యానం చేయండి. ధ్యానం మనస్సును కేంద్రీకరించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా కాసేపు మీ ఫోన్, సోషల్ మీడియాకు దూరంగా ఉండండి. ఇది మీ కళ్లకు విశ్రాంతినిస్తుంది.

## నిద్రలేమితో బాధపడుతున్నారా?



### ఇలా చేస్తే నిద్రలేమి సమస్య దూరం!

రాత్రి ఎన్ని గంటలు నిద్ర పోతారు? ఈ ప్రశ్నకు సమాధానం కొందరికి 5-6, కొందరికి 3-4 గంటలు. చాలా కొద్ది మంది మాత్రమే రాత్రికి 7-8 గంటలు నిద్రపోతారు. 6 గంటల పాటు నిద్రపోయినా, నిద్ర చాలా లోతుగా ఉండదు. పదే పదే మేల్కొంటారు. చాలా సార్లు త్వరగా తినడం, తాగడం ముగించి, మీరు పడుకున్నా, కనురెప్పలు తెరుచుకుంటూనే ఉంటాయి. నిద్ర సమస్యలు, సరిగ్గా నిద్రపోకపోవడం లేదా తక్కువ నిద్రపోవడం-భవిష్యత్తులో మధు మేహం, ఊబకాయం, గ్యాస్ట్రిక్, ఆర్థరైటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధు లకు దారితీస్తాయి. డిప్రెషన్, యాం గ్జయిటీ వంటి మానసిక వ్యాధులు కూడా పెరుగుతాయి. నిద్రలేమికి స్లీపింగ్ మాత్రలతో చికిత్స చేయ వలసిన అవసరం లేదు. అవసరమైతే, మీరు వైద్యుడిని సంప్రదిం చడం ద్వారా నిద్ర మాత్రల సహాయం తీసుకోవచ్చు. కానీ మొత్తంగా నిద్ర లేమి సమస్య సహజంగానే తొలగిపోతుంది. చిన్న చిన్న జీవనశైలి మార్పులు చేయ డం ద్వారా మీరు నిద్రను మరింతగా పెంచు కోవచ్చు. అలాగే నిద్ర నాణ్యతను మెరుగుపరచవచ్చు. ఈ టిప్స్ పాటిస్తే మంచి నిద్రపోవడం ఖాయ మంటున్నారు నిపుణులు. నిద్ర కోసం సరైన ఆహారం తీసుకోవడం ము ఖ్యం. ఆరోగ్యకరమైన ఆహారం మొత్తం ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహాయపడుతుంది. అందుకే తాజా పండ్లు, కూరగా యలు ఎక్కువగా తినండి. పిండి పదార్థాలు, కొవ్వు పదార్థాలను తగ్గించండి. ప్రోబయోటిక్ ఆహారాలు నిద్రలేమి నుండి ఉపశమనం పొందుతాయి. ఇందుకోసం రోజూ పుల్లటి పెరుగు తినవచ్చు. సాయం త్రం తర్వాత టీ, కాఫీలు తీసుకో కూడదు. టీ, కాఫీ వంటి పానీయాలలో కెఫీన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరంలో శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. టీ, కాఫీ తాగితే అంత తేలికగా నిద్రపట్టదు. సరైన సమయానికి పడుకోవడం, నిద్ర లేవడం అలవాటు చేసుకోండి. అలాగే నిద్రపోయే ముందు మీ మొబైల్ లేదా ల్యాప్‌టాప్ ఉపయోగించే అలవాటుకు దూరంగా ఉండండి. పడుకునే గంట ముందు ల్యాప్‌టాప్, మొబైల్ ఉపయోగిం చడం మానేయండి. అవసరమైతే, మీరు పుస్తకాలు చదవవచ్చు, డైరీ రాయవచ్చు. మానసిక ఒత్తిడి వల్ల నిద్రలేమి సమస్య పెరుగుతుంది. నిద్ర మానసిక ఆరోగ్యానికి దగ్గరి సంబంధం కలిగి ఉంటుంది. ఒత్తిడి ఎక్కువగా ఉంటే ఆందోళన-డిప్రెషన్ వంటి సమస్యలు ఉంటే మానసిక వైద్యుల సహాయం తీసుకోండి. ఎరు రోజంతా శారీరకంగా చురుగ్గా ఉండకపోతే మీరు రాత్రిపూట సులభంగా నిద్రపోరు. వ్యాయామం ముఖ్యం. యోగా, ప్రాణాయామంచ ధ్యానం నిద్ర సమస్యలకు సహాయపడతాయి. రోజుకు కనీసం 30 నిమిషాల పాటు యోగా చేయండి. ధూమపానం, మద్యపానం పూర్తిగా మానుకోండి. మద్యం తాగడం అలవాటు పడితే వివిధ సమస్యలకు దారి తీస్తుంది. అంతేకాదు ఈ అలవాటు తర్వాత నిద్ర సమస్యలకు దారితీస్తుంది.

# అవని

## ఈ విటమిన్ లోపంతోనే అల్జీమర్స్ వ్యాధి..
## ఎలా నివారించాలో తెలుసుకోండి!



ఆరోగ్యంగా ఉండటానికి, మన శరీరం సజావుగా పనిచేయడానికి మనకు చాలా విటమిన్లు, ఖనిజాలు, ఇతర పోషకాలు అవసరం. శరీరానికి సరైన సమయంలో ఈ పోషకాలు అందకపోతే శరీరంలో వాటి లోపం అనేక వ్యాధులకు కారణమవుతుంది. అటువంటి వ్యాధిలో ఒకటి పెరుగుతున్న వయస్సుతో జ్ఞాపకశక్తిని బలహీనపరుస్తుంది. దీనిని వైద్య భాషలో అల్జీమర్స్ వ్యాధి అని పిలుస్తారు. ఇది ఎక్కువగా పెరుగుతున్న వయస్సుతో సంభవిస్తుంది. అంటే 50 సంవత్సరాల తర్వాత చాలా సందర్భాలలో ఈ వ్యాధి స్త్రీలలో కంటే పురుషులలో ఎక్కువగా కనిపిస్తుంది. ఈ విటమిన్ లోపం వల్ల అల్జీమర్స్ కూడా వస్తుంది. అల్జీమర్స్ వ్యాధి రావడానికి కుటుంబ చరిత్ర, ఏదైనా అసహ్యకరమైన సంఘటనలు, మానసిక దుఃఖం వంటి అనేక అంశాలు కారణమవుతాయి. అయితే ఒక విటమిన్ ఉంది. దాని లోపం వల్ల ఈ వ్యాధి వచ్చే అవకాశాలను పెంచుతుంది. అదే విటమిన్ డి.


విటమిన్ డి చాలా ముఖ్యమైనది

విటమిన్ డి మన శరీరానికి చాలా ముఖ్యమైన విటమిన్. మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి, మన ఎముకలు దృఢంగా ఉండటానికి, మన దంతాల ఆరోగ్యానికి, మానసిక ఆరోగ్యానికి కూడా ఇది చాలా ముఖ్యమైనది. దీని లోపం వల్ల ఎముకల్లో శూన్యత వంటి అనేక సమస్యలను మనం ఎదుర్కోవచ్చు. ఆస్టియోపోరోసిస్ సమస్య అని పిలవబడేది, మన శరీరంలోని ఎముకలు చాలా బోలుగా మారతాయి. అవి చిన్న షాక్‌కు కూడా విరిగిపోతాయనే భయం ఉంటుంది. ఇది కాకుండా, విటమిన్ డి లోపం అల్జీమర్స్ వ్యాధి ప్రమాదాన్ని కూడా పెంచుతుందని అనేక పరిశోధనలు వెల్లడించాయి. కానీ మన శరీరం విటమిన్ డిని దానంతటదే ఉత్పత్తి చేయదు. సూర్యకిరణాల నుండి మనకు విటమిన్ డి ఎక్కువగా లభిస్తుంది. కానీ భారతదేశం వంటి తగినంత సూర్య కిరణాలు ఉన్న దేశంలో 70-80 శాతం మంది విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారు.

ఈ లోపాన్ని ఎలా తీర్చాలి?

విటమిన్ డి మన శరీరానికి చాలా ముఖ్యమైన విటమిన్. దాని లోపాన్ని భర్తీ చేయడానికి రోజూ ఎండలో కూర్చోవాలి. విటమిన్ డి అధికంగా ఉండే ఆహారం కూడా తీసుకోవాలి. దీని కోసం పాలు, పెరుగు, గుడ్లు, సోయాబీన్, బీన్స్, టోఫు చేయవచ్చు. ఇది కాకుండా, విటమిన్ డి కలిగిన సప్లిమెంట్లను తీసుకోవడం ద్వారా దాని లోపాన్ని కూడా భర్తీ చేయవచ్చు.

## అధికంగా కాఫీ తాగితే ఆరోగ్యానికి ప్రమాదం



ఎక్కువ మొత్తంలో కాఫీ తీసుకోవడం వల్ల తలనొప్పి, ఆందోళన, దడపుట్టడం, ఆ తర్వాత క్రమంగా గుండెపోటుకు కూడా కారణం కావచ్చని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా రోజుకు ఆరు కప్పుల కాఫీ తాగితే..మెదడుకు సంబంధించిన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కాఫీ ఎక్కువగా తాగడం వల్ల తలెత్తే ఆరోగ్య సమస్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రోజుకు రెండు కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగితే హాని కలుగుతుంది. ఎక్కువ కాఫీ గుండెకు మంచిది కాదు. కాఫీ నాడీ వ్యవస్థను ఉత్తేజపరచడంతో పాటు గుండెపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. అడ్రినలిన్ స్థాయిలను పెంచి ఆందోళనను కలిగిస్తుంది. కాఫీ ఎక్కవ తాగడం వల్ల నిద్రలేమికి దారితీస్తుంది. కెఫిన్ ఉన్న కాఫీని తాగడం వల్ల మీ మానసిక ప్రశాంతతకు భంగం కలగడంతోపాటు.. జీవక్రియ, శారీరక పనితీరుపై దుష్ప్రభావం చూపుతుంది. చాలా మంది ఉదయాన్నే కప్పు కాఫీ తాగనది ఉండలేరు. అయితే.. కాఫీ ఉదయాన్నే తాగితే.. గ్యాస్ట్రిన్ విడుదలకు కారణమవుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది కడుపులో ఉత్పత్తి చేసే హార్మోన్ వల్ల గ్యాస్ సమస్య ఏర్పడుతుంది. జీర్ణాశయం, జీర్ణవ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీనివల్ల కడుపులో వికారం, గ్యాస్, మంట లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఎక్కువగా కాఫీ తీసుకోవడం వల్ల రొమ్ములో చిన్న చిన్న గడ్డలు ఏర్పడే ప్రమాదం ఉంది. కాఫీ వల్ల శరీరంలో నీరు తగ్గుతుంది. ఇది ఆరోగ్యానికి, చర్మనికి, జుట్టుకు మంచిది కాదు. అధిక కెఫిన్ తీసుకోవడం వల్ల కలిగే ఉద్దీపన ప్రభావాలు మీ గుండెను వేగంగా కొట్టుకునేలా చేస్తాయి. దీనివల్ల గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. దీంతోపాటు కాఫీ నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపించి రక్తపోటును అమాంతం పెంచుతుంది. అందుకే గుండెపోటు, బీపీ ఉన్న వారు కాఫీకి దూరంగా ఉండటం మంచిదని సూచిస్తున్నారు వైద్య నిపుణులు..

# మార్కెట్

## బడ్జెట్ సెషన్ ప్రారంభానికి ముందు అఖిలపక్ష సమావేశం



బడ్జెట్ సమావేశాలు జనవరి 31 న ప్రారంభం కానుండగా , దానికి ఒకరోజు ముందుగా జనవరి 30న అఖిలపక్ష సమావేశానికి కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది. ప్రతి బడ్జెట్ సమావేశాలకు ముందు ఇలా అఖిలపక్ష సమావేశం నిర్వహించడం ఆనవాయితీ. ఈ అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వ ఎజెండా, విపక్షాల అభిప్రాయాలు వెల్లడి కావచ్చని అంతా భావిస్తున్నారు. ఏప్రిల్, మే నెలల్లో లోక్‌సభ ఎన్నికలు ఉన్నందున ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ ప్రచురణకు ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ, బడ్జెట్ సెషన్ సంప్రదాయం ప్రకారం జరుగుతుంది. కానీ, జనవరి 31న ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 9 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జనవరి 31న ఉమ్మడి సభలో ప్రసంగిస్తారు. దీంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఆ తర్వాత సెషన్‌లో బడ్జెట్‌పై చర్చించే అవకాశం ఉంది. ఎన్నికలు ముగిసి కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక జూలై నెలలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. అప్పటి వరకు ప్రభుత్వ నిర్వహణకు అవసరమైన ఆర్థిక వనరులను వినియోగించుకునే అవకాశం బడ్జెట్ ద్వారా కల్పించారు. దీంతో ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న మధ్యంతర బడ్జెట్‌పై పెద్దగా అంచనాలు లేవు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం వరుసగా రెండు పర్యాయాలు అధికారంలో ఉంది. అరుణ్ జైట్లీ మొదటి టర్మ్‌లో ఆర్థిక మంత్రిగా ఉన్నారు. నిర్మలా సీతారామన్ రెండోసారి ఆర్థిక మంత్రి. ఇందిరా గాంధీ తర్వాత బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళగా నిర్మలా సీతారామన్‌కు పేరుంది. అంతే కాదు ఫిబ్రవరి 1ని కూడా కలుపుకుంటే నిర్మలా సీతారామన్ ఆరోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అలాగే, నిర్మలా సీతారామన్ హయాంలో కొన్ని సంప్రదాయ ఆచారాలకు స్వస్తి పలికారు. బ్రిటీష్ వారి కాలం నుండి బడ్జెట్ సమర్పణ కోసం కాగితాలను బ్రీఫ్‌కేస్‌లో తీసుకువచ్చారు. ఇది 2019లో నిలిపివేశారు. 2021లో బడ్జెట్ పూర్తిగా డిజిటల్‌గా మారింది. నిర్మలా సీతారామన్ ట్యాబ్ చూస్తూ బడ్జెట్ ను చదువుతారు.


## అయోధ్య వెళ్లే వారికి పేటీఎం బంపరాఫర్



క్యాష్‌బ్యాక్ పొందే అవకాశం

వందల ఏళ్లనాటి రామమందిర కల సాకారమైన తరుణంలో యావత్ దేశం పులకరించి పోయింది. ఎంతో మంది అతిరథ మహారథులు నడుమ, ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అయోధ్యలో బాల రామయ్య విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలంతా లైవ్‌లో వీక్షించారు. ఇక ఎన్నో ఏళ్ల నాటి రామ మందిర కల సాకారమైన వేళ లక్షలాదిగా ప్రజలు అయోధ్యకు తరలి వెళుతున్నారు. దేశ నలుమూలల నుంచే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రామ భక్తులు అయోధ్యకు క్యూ కడుతున్నారు. దీంతో అయోధ్యలో ఇసుకవేస్తే రాలనంత జనాలు ఉన్నారు. దీంతో అయోధ్య పట్టణంలో అధునాతన సదుపాయాలతో కూడిన హోటల్స్ అందుబాటులోకి వచ్చాయి. ఇదిలా ఉంటే అయోధ్యకు వెళ్లే భక్తుల కోసం ప్రముఖ యూపీఐ పేమెంట్ సంస్థ పేటీఎమ్ మంచి ఆఫర్‌ను ప్రకటించింది. అయోధ్యను సందర్శించడానికి వెళ్లే భక్తుల కోసం విమాన, బస్సు టిక్కెట్లపై ప్రత్యేక ఆఫర్‌ను అందిస్తున్నారు. రామయ్యను దర్శించుకునేందుకు వెళ్తున్న వారికి వారి బస్సు, విమాన ఛార్జీలపై 100 శాతం క్యాష్‌బాక్ పొందేలా అవకాశం కల్పించారు. ఇందుకోసం పేటీఎమ్ నుంచి టికెట్ బుక్ చేసుకునే సమయంలో బస్సు అయితే.. ‘%దీఖూూాీూణనీూ%’, విమానం అయితే.. లి%ఖీూూాీూణనీూ%’ అనే ప్రోమో కోడ్‌ను ఉపయోగించాలని పేటీఎమ్ నిర్వాహకులు తెలిపారు. బస్సు ప్రయాణికులు రూ. 1000 వరకు క్యాష్‌బాక్‌ను పొందొచ్చు. అలాగే విమాన ప్రయాణికులు రూ. 5000 వరకు క్యాష్‌బాక్‌ను పొందొచ్చని పేటీఎమ్ నిర్వాహకులు ప్రకటించారు. అంతేకాకుండా ప్రయాణికుల కోసం ఉచితం క్యాన్సలేషన్ ఆప్షన్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఏవైనా కారణాల వల్ల టికెట్‌ను క్యాన్సెల్ చేసుకుంటే.. రూపాయి కూడా కట్ కాకుండా 100 శాతం రిఫండ్‌ను పొందొచ్చు. ఇందుకోసం ప్రయాణికులు ఎలాంటి కారణం కూడా చెప్పాల్సిన అవసరం లేదు. అలాగే పేటీఎమ్ ద్వారా బస్సులో టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులకు లైవ్ ట్రాకింగ్ సర్వీస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. బస్సులో ప్రయాణిస్తున్న వారు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు తాము ప్రయాణిస్తున్న బస్సు రియల్ టైమ్ బస్ లొకేషన్‌ను షేర్ చేయొచ్చు ఇదే విషయమై పేటీఎమ్ ప్రతినిధి మాట్లాడుతూ.. ‘మొబైల్ చెల్లింపులు, క్యూఆర్ టెక్నాలజీ మేము ముందు వరుసలో ఉన్న కారణంగా ఈ ప్రత్యేకమైన ఆఫర్‌ను అందిస్తున్నాము. అయోధ్యకు వెళ్లే భక్తుల కోసం ఈ ప్రత్యేకమైన ఆఫర్‌ను పరిచయం చేయడం ఆనందంగా ఉంది. బస్సు, ఫ్లైట్ బుకింగ్‌లపై 100 శాతం క్యాష్‌బ్యాక్‌తో పాటు మరెన్నో అద్భుతమైన ఆఫర్లను అందిస్తున్నాము’ అని చెప్పుకొచ్చారు.

### ఈ బడ్జెట్‌లో నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో
## ఉపసంహరణపై పన్ను మినహాయింపు ఉంటుందా?




ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు విరాళాలు, ఉపసంహరణలపై పన్ను రాయితీలను పెంచడం ద్వారా ప్రభుత్వం నేషనల్ పెన్షన్ సిస్టమ్ (%చీూ%)ని మరింత ఆకర్షణీయంగా మార్చవచ్చు. పెన్షన్ ఫండ్ రెగ్యులేటర్ , అంతటా సమానత్వం కోసం ఎంప్లాయర్‌ల విరాళాల కోసం పన్నుల విషయంలో అభ్యర్థించింది. ఈ మేరకు మధ్యంతర బడ్జెట్‌లో కొన్ని ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇది ఆమెకు ఆరో బడ్జెట్. ప్రస్తుతం ఉద్యోగుల కోసం కార్పస్‌ను రూపొందించడంలో యజమానుల సహకారంలో అసమానత ఉంది. ప్రాథమిక జీతంలో 10 శాతం వరకు కార్పొరేట్ సహకారం, కంట్రిబ్యూషన్ కోసం డియర్‌నెస్ అలవెన్స్‌కు పన్ను మినహాయింపు ఉంది. అయితే విషయంలో ఇది 12 శాతం ఉంది. బడ్జెట్ అంచనాల ప్రకారం, ద్వారా దీర్ఘకాలిక పొదుపులను ప్రోత్సహించడానికి అలాగే 75 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్లకు పన్ను భారాన్ని తగ్గించడానికి యాన్యుటీ భాగం పన్ను రహితంగా చేయబడుతుంది. ఆర్థిక సలహా, ఆడిట్ సేవల సంస్థ డెలాయిట్ ప్రకారం, 75 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లు %చీూ% నుండి పొందిన ఆదాయంపై రిటర్న్‌లు దాఖలు చేయనవసరం లేదని నిర్ధారించడానికి వడ్డీ, పెన్షన్‌తో కలుపవచ్చు. ప్రస్తుతం ఏకమొత్తంలో 60 శాతం ఉపసంహరణకు పన్ను మినహాయింపు ఉంది. కొత్త పన్ను విధానంలో కంట్రిబ్యూషన్‌లకు పన్ను మినహాయింపు ఇవ్వాలనే డిమాండ్ కూడా ఉంది. ప్రస్తుతం సెక్షన్ 80%జజణ (1దీ%) కింద ఒక వ్యక్తి రూ. 50,000 వరకు అందించిన విరాళం పాత పన్ను విధానంలో వి ం న వ ా ం ు ం వ ు క ు అర్హమైనది. కానీ కొత్త పన్ను విధానంలో కాదు. ఇది పాత పన్ను విధానంలో సెక్షన్ 80సీ కింద లభించే రూ. 1.5 లక్షల పన్ను మినహాయింపు కంటే ఎక్కువ. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి, పెన్షన్ వ్యవస్థను సమీక్షించి, దాని మెరుగుదల కోసం ప్రభుత్వం గత సంవత్సరం ఆర్థిక కార్యదర్శి టి.వి. సోమనాథన్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఇంతవరకు తన నివేదికను సమర్పించలేదు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంపు ఉంటుందా? ఆ బకాయిల సంగతేంటి?



కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ), డియర్‌నెస్ రిలీఫ్‌ను నాలుగు శాతం పెంచే అవకాశం ఉంది. కొన్ని మీడియా కథనాల ప్రకారం జనవరి 31న డీఏ పెంపు ఎంత అనేది తేలనుంది. గ్రాట్యుటీని 4 శాతం పెంచితే 50కి చేరుకుంటుంది. డీఏ, డీఆర్‌లను ఏడాదికి రెండుసార్లు సవరిస్తారు. డియర్‌నెస్ అలవెన్స్ రేటు ధరల పెరుగుదల లేదా ద్రవ్యోల్బణం ఆధారంగా లెక్కించబడుతుంది. జనవరి 1కి సంబంధించిన రేట్లు జూలై నుండి డిసెంబర్ వరకు వినియోగదారుల ధరల సూచిక ఆధారంగా నిర్ణయిస్తారు. ఈ లెక్కన నవంబర్ వరకు ఏఐసీపీఐ సూచీ 139.1 పాయింట్లు. డీఏ కాలిక్యులేటర్ ప్రకారం 49.68గా ఉంది. డిసెంబర్ నెలకు సంబంధించిన ఇండెక్స్ నంబర్ రావాల్సి ఉంది. తేడా వచ్చే అవకాశం లేదని, పర్సంటేజీ కూడా ఉంటుందని అంటున్నారు డీఏ రేటును 50గా నిర్ణయించే అవకాశం దాదాపు ఖాయమని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం మార్చి నెలలో డీఏ పెంపును ప్రకటించవచ్చు. ఇక్కడ ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మూల వేతనానికి డీఏ లేదా డియర్‌నెస్ అలవెన్స్ వర్తిస్తుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు డీఏ లేదా డియర్నెస్ రిలీఫ్ వర్తిస్తుంది.

**జీతం ఎంత పెంచవచ్చు?**

ఇక్కడ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతం రూ. 60,000. బేసిక్ జీతం రూ. 30,000 అని అనుకుందాం. ఇక్కడ ప్రాథమిక వేతనంలో 46% డెఫిషియన్సీ అలవెన్స్ ఉంది. అంటే రూ. 13,800 డీఏ. భత్యం 4 శాతం పెరిగితే భత్యం రూ. 15,000 అవుతుంది. అంటే రూ. 30,000 బేసిక్ వేతనం పొందుతున్న వారికి రూ. 1,200 జీతం పెరుగుతుంది.

**18 నెలల బకాయిలు అందుతాయా?**

కోవిడ్ సంక్షోభం సమయంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 18 నెలలపాటు డీఏ చెల్లించకుండా ఉంది. జనవరి 2020 నుండి జూన్ 2021 వరకు డీఏ విడుదల కాలేదు. ఈ బకాయిల విడుదలకు సంబంధించిన ప్రతిపాదనను ఇప్పుడు ఆర్థిక శాఖకు సమర్పించారు.

## ప్రమాద బీమా క్లెయిమ్ విషయంలో ఎఫ్ఐఆర్ కాపీ ఎందుకు అవసరం

ఎఫ్ఐఆర్.. ఇది పోలీసు కేసు నమోదైన సమయంలో ఈ పదాన్ని వాడుతుంటారు. అయితే చాలా మంది రకరకాల బీమా పాలసీలను తీసుకుంటారు. అయితే ఇన్సూరెన్స్ తీసుకున్న వ్యక్తికి ఏదైనా ప్రమాదవశాత్తు మరణం సంభవించినా క్లెయిమ్ విషయంలో ఎఫ్ఐఆర్ కాపీ తప్పనిసరి. యాక్సిడెంట్ జరిగినప్పుడు ముందుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సి ఉంటుంది. బీమా సంస్థ నుంచి క్లెయిమ్ పొందాలంటే ముందుగా ప్రమాదం గురించి పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు కావాలి. అయితే ఏదైనా ప్రమాదవశాత్తు నష్టం జరిగితే వెంటనే బీమా సంస్థకు తెలియజేయడం చాలా ముఖ్యమని డిజిటల్ జనరల్ ఇన్సూరెన్స్‌హెల్త్ క్లెయిమ్ సీనియర్ మేనేజర్ రాజా తన్వర్ అంటున్నారు. మీరు కంపెనీ ఈమెయిల్ లేదా హెల్ప్‌లైన్ నంబర్‌లో సమాచారాన్ని అందించవచ్చు. పాలసీ వివరాలను అందించడం అవసరం. సమాచారం అందించడానికి ఎఫ్ఐఆర్ అవసరంలేదంటున్నారు.

# అభివృద్ధి పనుల వేగం పెంచండి

- పనుల పురోగతిపై 15 రోజులకు ఒకసారి రివ్యూ
- రోడ్లు, డ్రైయిన్ ల నిర్మాణానికి ప్రాధాన్యత
- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి, జనవరి 30: (నినాదం న్యూస్):** జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో ఎస్ డిఎఫ్ , డిఎంఎఫ్ టి, సిడిపి, సిఎస్ఆర్, సిబిఎఫ్, ఫండ్స్ అభివృద్ధి పనుల పురోగతిపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ డిఎఫ్ , డిఎంఎఫ్ టి, సిడిపి, సిఎస్ఆర్, సిబిఎఫ్ ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ఇక నుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ నిర్వహించి పురోగతి సమీక్షించడం జరుగుతుందని, ఇప్పటివరకు ప్రారంభం కాని పనులలో అత్యంత అవసరమైన పనులను అధికారులు గుర్తించి వెంటనే ప్రారంభం చేసి రాబోయే సమావేశం నాటికి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు, డ్రెయిన్, లైటింగ్ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మంజూరు చేసిన గర్ల్స్ టాయిలెట్ నిర్మాణ పనులు, అంగన్వాడి కేంద్రాల పనులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేయాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద మంజూరు చేసిన పనులలో ప్రారంభించిన వాటిని త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని, జిల్లా వ్యాప్తంగా ఒకే విధంగా బస్సు షెల్టర్లు ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గతంలో వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చోట డ్రెయిన్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే సమావేశానికి అధికారులు ప్రస్తుతం జరుగుతున్న పనుల వివరాలు, ఆ పనులు పూర్తయ్యే తేదీని తెలియజేస్తూ రిపోర్టు సమర్పించాలని, జిల్లా వ్యాప్తంగా వాటర్ లాగింగ్ జరగకుండా అవసరమైన చోట్ల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని, వైకుంఠధామానికి రోడ్డు మార్గం ఉండే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, ఈఈ పంచాయతీ రాజ్ బి.గిరీష్ బాబు, పంచాయతీరాజ్ శాఖ ఎస్. ఈ. సిహెచ్. రషీద్, ఈఈ ఆర్ అండ్ బీ సి. రాములు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం



**సుల్తానాబాద్, జనవరి 30 (నినాదం న్యూస్):** పారిశుద్ధ కార్మికుల సేవలు మరువలేని గ్రామపం చాయతీ వార్డు సభ్యులు గడ్డం అనిల్, తుమ్మ లక్ష్మీనారాయణ లు అన్నారు. ఈ మేరకు మంగ ళవారం మండలంలోని తొగర్రాయి వార్డు సభ్యు లు అనిల్ లక్ష్మీనారాయణలు పదవీకాలం పూర్త యిన సందర్భంగా ఐదు సంవత్సరాలు తమతో పాటు పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించిన పం చాయతీ సిబ్బందిని శాలువాతో ఘనంగా సన్మా నించి స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ సెక్రటరీ,సిబ్బంది,పారిశు ద్ధ కార్మికులు ఉన్నారు.

## చెత్త నిర్మూలనకు నడుం బిగిద్దాం

### -మున్సిపల్ కమిషనర్ తాటి మల్లికార్జున్ గౌడ్ ..



**సుల్తానాబాద్, జనవరి 30 (నినాదం న్యూస్):** పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు శ్రద్ధ వహిం చి కాలనీలను సంరక్షించాలని మున్సిపల్ కమిష నర్ మల్లికార్జున్ అన్నారు. ఈ మేరకు మంగళ వారం స్థానిక 10వ వార్డు , మెయిన్ రోడ్ లలో పారిశుధ్య పనులను పరిశీలించి చెత్తను మురికి కాలువలో పారవేయకుండా వార్డ్ లోకి వచ్చే స్వ చ్ఛ ఆటోలోలకి ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం మాట్లాడుతూ పరిసరా లను పరిశుభ్రంగా ఉంచేందుకు వార్డుల వారిగా మెప్మాలకు మున్సిపల్ సూపర్వైజర్లకు ఇన్చా ర్జిలను ఏర్పాటు చేశామని ప్రతి కాలనీ పరిశు భ్రంగా చెత్త రహిత కాలనీగా ఉండాలని అన్నా రు. పరిసరాలు పరిశుభ్రంగా లేని ఎడల వివిధ రకాల జబ్బులు వ్యాప్తి చెందుతున్నాయని ప్రజ లందరూ దీనిని గమనించి ఎలాంటి రుగ్మతలు లేకుండా తమ గృహాల చుట్టూ గృహంలో పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంట్లో వెళ్లే దుమ్ము ధూళి తో పాటు ఇతరత్రా వాటిని కంపోస్ట్ చేయాలని అలాగే ప్లాస్టిక్ గాజు సీసాలు ఇనుప ముక్కలను వేరుచేసి విధిగా చెత్త ట్రాక్టర్ల కు అందించాలని అన్నారు ప్రతి ఒక్కరూ పద్ధతు లు పాటిస్తే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని ఆ రోగ్యం క్షేమంగా ఉంటుందని అన్నారు. ఎలాంటి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రజలంద రూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సంద ర్భం గా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సాని టరీ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్ వార్డు ప్రజలు పలువురు పాల్గొన్నారు.

## పాత్రికేయుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు పరామర్శ



**మంథని జనవరి30( నినాదం న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలో నమస్తే తెలంగాణ దినపత్రిక పాత్రికేయుడు దేవర్నేని శ్రీధర్ రావు తల్లి ప్రమీల ఇటీవల మరణించగా ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ మంగళవారం కుటుంబ సభ్యులను ప్రమర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యలకు ధైర్యం చెప్పి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ తూటి రజిత-రఫీ,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడి కొండాల్ రెడ్డి, డాక్టర్ చారి,కోల విజయ్,గుడి రాములు,బాలసాని రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమ్మెలో ఉద్యోగులు పాల్గొనాలి

**మంథని జనవరి 30( నినాదం న్యూస్):**



ఐసిడిఎస్ ,అంగన్వాడి ఉద్యోగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16 జరిగే అఖిలభారత సమ్మెలో మంథని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి ఉద్యోగులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రాజెక్టు కమిటీ విజ్ఞప్తి చేసారు .ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా మంథని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారికి సమ్మె నోటీసు మంగళవారం అందజేయడం జరిగింది. బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో ఐసిడిఎస్ కు బడ్జెట్ 60 శాతానికి తగ్గించడం వల్ల ఐసిడిఎస్ బలహీన పడిందని దీని కారణంగా అంగన్వాడీ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు రావడం లేదని టిఏ డి ఏ లు మొత్తానికి చెల్లించడం లేదని అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించడం లేదని నాణ్యమైన ఆహారం ప్రజలకు అందట్లేదని వారు అన్నారు. ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సులను బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ఐసిడిఎస్ ను ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయం చేసిందని ఐసిడిఎస్కు బడ్జెట్ పెంచి అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జరిగే ఈ సమ్మెలో జిల్లాలోని అంగన్వాడీ ఉద్యోగులందరూ పాల్గొనాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు వనజారాణి జి జ్యోతి ,సహాయ కార్యదర్శి టి కృష్ణకుమారి నాయకులు బూడిద గణేష్ ,సందీప్ మరియు ప్రాజెక్టు యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాయకులు సుగుణ శోభ తదితరులు పాల్గొన్నారు .

## రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి కోసం కదం తొక్కిన గజ్జెల్లి

**గోదావరిఖని జనవరి 30 (నినాదం న్యూస్):** మహాత్మా గాంధీ 76 వ వర్ధంతి సందర్భంగా రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ 50 డివిజన్ల పరిధిలోని కనీస మౌళిక వసతులు మంచినీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,గ్రామ సింహాలు,పశువులు,విధి దీపాల కల్పనకై గుంతలుపడి పూర్తిగా పాడై అస్తవ్యస్తంగా తయారై రాకపోకలకు ఆటంకం కలుగుతున్న ప్రధాన రోడ్లను సత్వర నిర్మాణం కొరకై స్థానిక ప్రజల భాగస్వామ్యం తో కళ్యాణ్ నగర్ మెయిన్ చౌరస్తాలో జన అధికార సమితి అధ్యక్షులు గజ్జెల్లి. వెంకటేశ్వర్లు. వారి ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష,గజ్జెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక సమస్యలపై పాలకులు, అధికారులకు అనేక సార్లు చెప్పిన నిధులు మంజూరు అయినవి టెండర్లు పిలిచినం, త్వరలోనే పనులను ప్రారంభిస్తాం అని చెపుతున్నారు.

## కుష్ఠు వ్యాధి నిర్ములనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



**పెద్దపల్లి, జనవరి 30: (నినాదం న్యూస్):** కుష్ఠు వ్యాధి నిర్ములన కి ప్రజలంతా సహకరించాలని ఎలిగేడు మండల వైద్యాధికారి నిస్సి క్రిస్టియానా కోరారు. మంగళవారం మహాత్మ గాంధీ వర్ధంతి కుష్ఠు వ్యాధి నివారణ సందర్భంగా మండలం లోని 12 గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించి స్పర్శ్ ప్రతిజ్ఞ చేపించారు. కుష్ఠు వ్యాది ప్రభల కుండా ఇంటింటి కి సర్వే నిర్వహించి శరీరం పై మచ్చలుగా పుండ్లు గా ఏర్పడి స్పర్శ లేకుంటే కుష్ఠు వ్యాధి గా నిర్ధారించి చికిత్స అందించనున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 30 నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు ఏఎన్ఎంలు ఆశాలు ఇంటింటి సర్వే నిర్వహిస్తారని అన్నారు. వివిధ గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో అధికారులు వైద్య సిబ్బంది ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో బద్రి శ్రీనివాసమూర్తి, నాయబ్ తహసిల్దార్ కిరణ్ కుమార్, గర్దవర్ శైలజ, సర్పంచులు గొల్లె కావేరి భూమేష్, ప్రభావతి, సింధుజ, వైద్య సిబ్బంది విజయేందర్ రాజ్, రాజేశ్వరి దేవి, నాగమణి లక్ష్మి, లత తదితరులు పాల్గొన్నారు.

## ఏ.ఎల్.పీ గనిని సందర్శించిన డి.ఎం.ఎస్. బిశ్వనాధ్ బెహరా




**రామగిరి, జనవరి 30 (నినాదం న్యూస్):** విద్యుత్ ప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలను తూచా తప్పక పాటించాలని, అనుక్షణం అప్రమత్తతతో విధులు నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) సౌత్ సెంట్రల్ జోన్,హైదరాబాద్ బిశ్వనాధ్ బెహరా అన్నారు. మంగళవారము ఆయన ఏ. ఎల్ .పి గనిని సందర్శించారు. ముందుగా గని ఆవరణలో గల సబ్ స్టేషన్ లోని ట్రాన్స్ఫారం లు పరిశీలించారు. అనంతరం గని లోపలికి వెళ్ళి లాంగ్ వాల్ 3వ ప్యానల్ ఏర్పాటు కోసం అమర్చిన విద్యుత్తు పరికరాలు, ఏవిధంగా అమర్చడం, వాటి పనితీరు మొదలగు పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు,సలహాలు,సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్తును ఉపయోగించే సమయంలో రక్షణ సూత్రాలను తూచా తప్పక పాటించాలని, అందుకోసం భద్రత పరికరాలను తప్పక వాడాలని( ధరించాలని) ,విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అనుక్షణం అప్రమత్తతతో విధులను నిర్వహించాలని సూచించారు. వారికి ఏ.పీ.ఏ, జీ.ఎం కే.వెంకటేశ్వర్లు గనిలో చేపడుతున్న భద్రత చర్యల వివరాలను తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సీతారామం, ప్రాజెక్ట్ ఇంజనీర్ టీ. రఘురాం, ఎస్.ఓ.ఎం. కే.జనార్ధన్, సేఫ్టీ ఆఫీసర్ ఎం. రమేష్, ఎస్.ఇ. బాలరాజు, ఇ.ఇ అన్వేష్ లతోపాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా అమర వైద్యుల దినోత్సవం





- జన్మనిచ్చేవాడు దేవుడైతే పునర్జన్మను ఇచ్చేవాడు వైద్యుడు
- కరోనా సమయంలో అమరులైన వైద్యులకు ఘన నివాళులు
- తమ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రాణం పోసే వాడే వైద్యుడు
- ఐఎంఏ హుజురాబాద్ జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్


**జమ్మికుంట, జనవరి 30 (నినాదం న్యూస్):** దేవుడు మనిషికి జన్మనిస్తే వైద్యుడు పునర్జన్మనిస్తాడు అలాంటి వైద్యుడు దేవుడితో సమానం అని తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎంతోమందికి ప్రాణం పోసేది వైద్యులే అని హుజురాబాద్ జమ్మికుంట ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్ అన్నారు. మంగళవారం సాయంత్రం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కరోనా సమయంలో అమరులైన డాక్టర్లకు ఐఎంఏ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్ మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి అన్న మాట అక్షరాల నిజమని వైద్యుడు భగవంతుడు తో సమానమని దేవుడు జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మ ని ఇస్తారని ఒక రోగిని తన కుటుంబ సభ్యుల కన్నా ఎక్కువగా ప్రేమించేది వైద్యులు మాత్రమే అని ఆయన అన్నారు. ఏ వైద్యుడైన తనని నమ్ముకుని వచ్చిన రోగిని బ్రతికించాలని తపన పడతాడని అందుకోసం తాను ఎంతో నిబద్ధతతో వైద్యం అందించి రోగి ప్రాణాలను కాపాడడానికి సకల ప్రయత్నాలు చేస్తారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కరోనా కష్టకాలంలో దేశము మొత్తం గజగజ వణికి పోతున్న సమయంలో తమ ప్రాణాలకు తెగించి కరోనా రోగులకు సేవలందించి ఎంతోమందికి పునర్జన్మ పోసిన గొప్పతనం డాక్టర్లది అని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో వైద్యులతో పాటు వైద్య సిబ్బంది ఎంతో కష్టపడ్డారని వారందరికీ కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని వారు అన్నారు. కరోనా రోగులకు సేవలందిస్తూ ఆ వ్యాధిన పడి దేశవ్యాప్తంగా సుమారు 200 మందికి పైగా వైద్యులు చనిపోయారని వారందరికీ కూడా జనవరి 30 తేదీన దేశవ్యాప్తంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరుగుతుందని అందులో భాగంగానే జమ్మికుంట హుజురాబాద్ బ్రాంచ్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్ల ఆధ్వర్యంలో ఇక్కడ కూడా ఘన నివాళులు అర్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం చనిపోయిన డాక్టర్లకు గుర్తుగా కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్ సీనియర్ డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య డాక్టర్ పచ్చిక శ్రీకాంత్ రెడ్డి డాక్టర్ తిరుపతి డాక్టర్ రమేష్ డాక్టర్ దేవేందర్ రెడ్డి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ డాక్టర్ సుమన్ డాక్టర్ అనిత డాక్టర్ వాణి డాక్టర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి



**జమ్మికుంట, జనవరి 30 (నినాదం న్యూస్):** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని నిత్య యోగ సెంటర్లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన యోగా గురువు మచ్చ గిరి నరహరి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను గాంధీజీ కలలు కన్నా స్వరాజ్యాన్ని మనం చూడాలనుకుంటే ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆయన అన్నారు. అహింసే ఆయుధంగా శాంతి మార్గాన భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. దేశసేవే దేవుడి సేవ అని నమ్మి భారత దేశ స్వాతంత్రం కొరకు తన ప్రాణాలను సైతం అర్పించిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని అలాంటి మహనీయుడు తెచ్చిన ఈ స్వతంత్ర భారతంలో హింసకు చోటు లేకుండా అహింస మార్గంతో దేనినైనా గెలిచే సత్తా మంచితనానికి ఉంటుందని అలాంటి మంచితనానికి మారుపేరైన మహాత్మా గాంధీ కన్న కలలను మనం నిజం చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో యోగ సాధకులు బచ్చు వీర లింగం బాపు శెట్టి రవి రమేష్ యుగంధర్ రావికంటి రవీందర్ ఉపేందర్ శ్రీనివాస్ వెంకన్న స్వామి విద్యాసాగర్ దేవల్ రెడ్డి జగదీశ్వర్ పాల్గొన్నారు.

## అమరవీరులకు నివాళులర్పించిన మంథని ఆర్డిఓ



**మంథని జనవరి 30 (నినాదం న్యూస్) :** అమరవీరుల దినోత్సవం సందర్భంగా స్వతంత్ర ఉద్యమంలో అమరులైన వీరులకు మంథని ఆర్డిఓ హనుమా నాయక్ నివాళు లర్పించారు. మంగళవారం మంథని పట్టణం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డిఓ హనుమా నాయక్ ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం సందర్భంగా భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో అమరులైన వీరులను స్మరించుకొని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ తూము రవీందర్, నాయిబ్ తహసిల్దార్ మానస, రెవిన్యూ డివిజన్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్టు



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 30 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక బాబు క్యాంపు బస్తీలో గల అంబేద్కర్ భవన్ ఎస్సీ కమ్యూనిటీ హాలు వద్ద సోమవారం జరిగిన హత్య కేసులో నిందితుడు షేక్ ఖాజా మొయినొద్దీన్ అరెస్టు చేసినట్లు వన్ టౌన్ సిఐ దేవయ్య తెలిపారు.మంగళవారం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన హత్య కేసు వివరాలు వెల్లడించారు.మృతుడు గాజవేని సంపత్ అలియాస్ శ్రీధర్, హంతకుడు ఇద్దరు ట్రాక్టర్ల ఓనర్లేనని వారి ట్రాక్టర్లతో పట్టణంలో అవసరమైన వారికి ఇటుక,ఇసుక,కంకర ట్రిప్పులు వేస్తు జీవనం సాగిస్తుంటారని,ఈ ట్రాక్టర్ల ట్రిప్పుల విషయంలో వీరిద్దరికి గతంలో గొడవలు జరిగాయని,ఈ గొడవలను మనసులో పెట్టుకున్న మొయినొద్దీన్ మృతుడు గాజవేని సంపత్ అలియాస్ శ్రీధర్ ను చంపాలని నిర్ణయించుకుని అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడని ఆయన తెలిపారు.కాగా సోమవారం స్థానిక అంబేద్కర్ భవన్ ఎస్సి కమ్యూనిటీ హాలు వద్ద మృతుడు ఉన్నాడని తెలుసుకొని హంతకుడు సెంట్రింగ్ కర్రతో మృతుడిని వెనుక నుండి తలపై బలంగా కొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడని సిఐ తెలిపారు.మృతుని తమ్ముడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పూర్తి వివరాలు సేకరించి నేరస్థుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు.ఈ సమావేశంలో ఎస్సై రమేష్,ఎఎస్ఐ తిరుపతి సిబ్బంది రవికుమార్,పాండే తదితరులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 30 (నినాదం న్యూస్):** కుష్టువ్యాధి నిర్మూలనకై ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేయాలని డిపిఎంఓ రమేష్,డాక్టర్ ఇవాంజెలిన్ లు పిలుపునిచ్చారు.మంగళవారం తాళ్లగురిజాల పి హెచ్ సి సెంటర్లో వైద్య సిబ్బందితో పాటు పలువురు పేషంట్లతో గాంధి వర్ధంతి సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కుష్టువ్యాధి మైకో బ్యాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియాలను వచ్చే సామాన్యమైన వ్యాధి అని ఈ వ్యాధి ముఖ్యంగా చర్మానికి నరాలకు సోకుతుందని తెలిపారు. ఈ వ్యాధి పెరిగి వ్యాధి లక్షణాలు బహిర్వేదం కావడానికి సుమారు మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలు వరకు సమయం పడుతుందని ఈ వ్యాధి ఎవరికైనా ఎప్పుడైనా రావచ్చు అని వయసు లింగ భేదం అంటు ఏమి ఉండదని తెలిపారు.ముఖ్యంగా కుష్టి వ్యాధి వంశపారంపర్యం కాదని శాపం,పాపాల వలన వచ్చే వ్యాది కాదని వారు వివరించారు.ఈ వ్యాధిని బహుళ ఔషధ చికిత్సతో 6నెలల నుండి12నెలలు పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ

### గంజాయి చాక్లెట్స్, ఎండు గంజాయి

# తరలిస్తున్న మహిళలు అరెస్ట్

**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 30(నినాదం):** ఖమ్మం నగరంలో గంజాయి చాక్లెట్లు దొరకడం కలకలం రేపింది. భద్రాచలం నుంచి హైదరాబాద్ వెళుతున్న ఆర్టీసీ బస్సులో ఇద్దరు మహిళలు గంజాయిని తరలిస్తున్న సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు అప్రమత్తమై బస్సులో తనిఖీలు చేపట్టారు. రెండు బస్సుల్లో తనిఖీలు జరుపగా ఒక బస్సులో గంజాయి చాక్లెట్లు, ఎండు గంజాయిని తరలిస్తున్న ఇద్దరు మహిళలను పట్టుకున్నారు. మొత్తం 3 కేజీల గంజాయి చాక్లెట్లతో పాటు 8 కేజీల ఎండు గంజాయిని ఆ మహిళల నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఒరిస్సా నుంచి ని భద్రాచలం చేరుకున్న మహిళలు రాత్రి భద్రాచలం బస్టాండ్ లో బస చేశారు. మంగళవారం తెల్లవారుజామున భద్రాచలం నుంచి హైదరాబాద్ బయలుదేరిన ఆర్టీసీ బస్సులో ఎక్కారు. వీరిపై అనుమానం కలిగిన తోటి ప్రయాణికులు గుట్టు చప్పుడు కాకుండా పోలీసులకు సమాచారం అందించారు. ఈ సమాచారం అందుకున్న ఎక్సైజ్ అధికారులు ఖమ్మంలో కాపుకాసి తనిఖీకి సిద్ధమయ్యారు. ఖమ్మం బస్టాండ్ చేరుకున్న ఒక బస్సును బస్టాండ్ లో తనిఖీ చేయగా అందులో గంజాయి దొరకకపోవడంతో అంతకు ముందే బస్టాండ్ నుంచి బయలుదేరి వెళ్లిన మరో బస్సును అనుమానించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఖమ్మం నగర శివారు కాల్వ ఒడ్డుకు చేరుకున్న ఆ బస్సును నిలిపివేశారు. ఆ బస్సులో తనిఖీ చేయగా ఇద్దరు మహిళల వద్ద గంజాయి చాక్లెట్లు ఎండు గంజాయి పట్టుబడ్డాయి. ఈ ఇద్దరు మహిళలు మహారాష్ట్రకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. పాఠశాలలకు వెళుతున్న చిన్నారులే లక్ష్యంగా వారిని ఆకర్షించి మత్తులోకి దించేందుకు గంజాయి మాఫియా చాక్లెట్ల రూపంలో గంజాయిని విక్రయిస్తోంది. ఒరిస్సా నుంచి ఖమ్మం మీదుగా హైదరాబాద్ తరలుతున్న గంజాయి చాక్లెట్లు దొరకడం ఆందోళన కలిగిస్తోంది. అప్రమత్తమైన పోలీసులు ఇద్దరు పట్టుబడిన మహిళల వెనక పెద్ద మాఫియాను ఉన్నట్లు అనుమానిస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన వీరి వెనుక ఎవరెవరు ఉన్నారనే కోణంలో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు.



# తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదు

**- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 30(నినాదం) :** తప్పు చేస్తే ఎంతటి వారైనా శిక్ష అనుభవించక తప్పదని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. సోమవారం జిల్లా జైల్ లో రిమాండ్ లో ఉన్న పగడాల నాగరాజుని కలిసిన తర్వాత బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధు సుధన్ కామెంట్స్ పై ఆయన విరుచుకు పడ్డారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని ఏ పార్టీ అభ్యర్థి అయిన తప్పు చేస్తే శిక్ష అనుభవించక తప్పదు అన్నారు. రిమాండ్ లో ఉన్న వ్యక్తి గతంలో కూడా 2002 లో తనుకు లో సిగెరెట్ల లోడ్ లారీ డ్రైవర్ ను హత్య చేసిన ఘటన అక్కడ నుండి ఖమ్మం 2 టౌన్ పోలీస్ స్టేషన్ కు ట్రాన్స ఫర్ చేయనైనది, 2003లో రమణగుట్ట గౌస్ హత్య కేస్ లో దోషిగా ఉన్నారని,2 టౌన్ పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్ గా ఉన్న అతనిని రౌడీ షీట్ తొలగించి ఇన్ని రోజులు %దీ=ూ% అధికార అండ దండలతో బయట పడ్డారని అన్నారు.కక్ష సాధింపు రాజకీయాలు చేసేది బిఆర్ఎస్ అని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం గత ప్రభుత్వంలో చూసామాని అలాంటి నియంతృత్వ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి ప్రజా పాలనకు ప్రజలు పట్టం కట్టారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులకు ఇది మింగుడు పడక కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇక నైనా తప్పుడు ఆరోపణలు మాని ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.

# లింగాయత్‌ల సంక్షేమానికి కృషి చేస్తా

**-ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**కాప్రా, జనవరి 30(నినాదం న్యూస్):** లింగాయత్ ల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా డివిజన్ పరిధిలోని విజయ హై స్కూల్ లో మంగళవారం లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన లింగాయత్ ల సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో పూర్తిగా సహకరించి తనను ఎమ్మెల్యేగా గెలిపించిన మీకు రుణపడి ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లు, డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.





### ప్రపంచానికి శాంతి సందేశం అందించిన

# మహనీయుడు మహాత్మాగాంధీజీ

**మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నినాదం న్యూస్) :** ప్రపంచానికి శాంతి సందేశం అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీజీ అని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ ఇతర ప్రజాప్రతినిధులు, కమిషనర్ తో కలిసి మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ వర్ధంతి వేడుకలు సందర్భంగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,కమిషనర్ రామకృష్ణారావు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా, అఖండ భారతావనికి స్వేచ్ఛా,స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహనేయుడు గాంధీజీ అని పేర్కొన్నారు.సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకున్నారు. దేశానికి స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన వారి త్యాగానికి గుర్తుగా దేశ వ్యాప్తంగా జనవరి 30న అమరవీరుల దినోత్సవం (షహీద్ దివాస్) గా నిర్వహించుకుంటున్నామని వివరించారు.కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా నాయకుడు ఎమ్మెల్యేకు పద్మశాలి సంఘం సభ్యుల సత్కారం


**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే కేపీ వివేకానందు నివాస కార్యాలయం వద్ద 129 - సూరారం డివిజన్ కు చెందిన భక్త మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను కలిసి 85,576 ఓట్ల భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించినందుకు శాలువాలు, పూలదండలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు యెలిగేటి అమర్ నాథ్, కార్యనిర్వాహక అధ్యక్షులు కటకం నాగేందర్, ప్రధాన కార్యదర్శి భోగ కోటేశ్వర్, కోశాధికారి గాడిపల్లి మల్లేశం పాల్గొన్నారు.



## సినిమా నినాదం

# శరవేగంగా పుష్ప చిత్రీకరణ

పుష్ప చిత్రం దేశవ్యాప్తంగా ఎంత సంచలనం సృష్టించిందో తెలిసిందే. ఈ చిత్రానికి సీక్వెల్‌గా పుష్ప-2 సినిమా తెరకెక్కుతోంది. తొలి భాగం సాధించిన విజయంతో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్న నేపథ్యంలో మేకర్స్, ముఖ్యంగా సుకుమార్ ఈ చిత్రాన్ని పార్ట్1ను మించేలా జాగ్రత్తగా తెరకెక్కిస్తున్నాడు. అదీ కాక ఈ చిత్రానికి అల్లు అర్జున్ కు ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం దక్కడంతో ఎంతో బాధ్యతతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రష్మిక మందన్నా కథానాయికగా, పాహాద్ ఫాజిల్, సునీల్, అనసూయ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోండగా దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ చిత్రాన్ని ఆగస్ట్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించగా ఓ రెండు మూడ్రోజుల నుంచి పుష్ప-2 విడుదల వాయిదా అంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై బన్నీ డిజిటల్ టీమ్ వివరణ కూడా ఇచ్చింది. అనుకున్న సమయానికే పుష్పరాజ్ ర్యాంపేజ్ ఖాయం అంటూ ట్వీట్ సైతం చేశారు. తాజాగా సుకుమార్ టీమ్ మరోసారి ఈ చిత్రం విడుదల తేదీ విషయంలో స్పష్టతనిచ్చింది. ఇంకా 200 రోజుల్లో పుష్పరాజ్ రూల్స్ ప్రారంభం కానున్నాయి' అని చెబుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో పుష్ప-2 విడుదలలో ఎలాంటి మార్పు లేదని మరోసారి క్లారిటీ ఇచ్చినట్లైంది.




### దేవర విడుదలలో

# మళ్లీ అనుమానాలు




ఈ మధ్యకాలంలో తెలుగు సినీ పరిశ్రమలో సినిమాల రిలీజ్ డేట్స్‌పై పెద్ద చర్చలే జరుగుతున్నాయి. సినిమాల మధ్య ఎక్కువగా క్లాష్ రాకూడదని, అన్ని సినిమాలకు సమానంగా లాభాలు వచ్చేలా చూడాలని నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు చర్చించుకొని మూవీస్ రిలీజ్ డేట్స్‌ను అనౌన్స్ చేస్తూ ఎవరికీ నష్టం జరగకుండా చూస్తున్నారు. సంక్రాంతి సినిమా విడుదలల సమయంలో కూడా అదే జరిగింది. అప్పుడు చాలా చిత్రాలు సంక్రాంతికే విడుదల అవ్వాలని నిర్ణయించుకోగా.. దిల్ రాజు సమక్షంలో మీటింగ్ పెట్టి 'ఈగల్' వెనక్కి తప్పుకుంటున్నట్టు తెలిపారు. కొరటాల శివ, ఎన్టీఆర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'దేవర' భారీ స్థాయిలో చిత్రీకరణ జరుపుకుంటోంది. అందుకే ఏ పోటీ లేకుండా ఈ మూవీని ఏప్రిల్ 5న విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించుకున్నారు. ఈ మూవీని సోలో రిలీజ్ చేయడానికి సూర్య హీరోగా నటిస్తున్న 'కంగువ'ను సైతం వెనక్కి తప్పించారు. కానీ ఇంతలోనే ఫ్యాన్స్‌కు ఊహించని ట్విస్ట్ ఇచ్చారు 'దేవర' మేకర్స్. ఈ సినిమా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్సులు ఉన్నాయని టాలీవుడ్‌లో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇక తాజాగా ఇదే విషయంపై దిల్ రాజు క్లారిటీ ఇచ్చారు. అంతే కాకుండా తను నిర్మిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' రిలీజ్ డేట్ గురించి కీలక అప్డేట్‌ను అందించారు. అయితే 'దేవర' పోస్ట్‌పోన్ అయినట్టేనా అని అడగగా.. ఒకవేళ పోస్ట్‌పోన్ అయితే మేము వస్తామని చెప్తున్నామంటూ 'ఫ్యామిలీ స్టార్' గురించి స్పష్టం చేశారు. ప్రస్తుతం దిల్ రాజు నిర్మిస్తున్న పలు చిత్రాల్లో విజయ్ దేవరకొండ, పరశురామ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఫ్యామిలీ స్టార్' కూడా ఒకటి. ఈ మూవీ సంక్రాంతికే విడుదల కావాల్సి ఉన్నా.. పోటీ ఎక్కువగా ఉండడంతో సమ్మర్‌కు పోస్ట్‌పోన్ అయ్యింది. ఈగల్' సోలో రిలీజ్ అవుతుందని అప్పట్లో ఆ మూవీ నిర్మాతలకు మాటిచ్చారు దిల్ రాజు. కానీ ఇప్పుడు దానికి పోటీగా 'ఊరి పేరు భైరవకోన' వస్తున్నట్టు ప్రకటించింది. అదే విషయంపై మాట్లాడుతూ.. 'ఊరి పేరు భైరవకోన' పోస్ట్‌పోన్ చేయడానికి నిర్మాతలు ఒప్పుకున్నారని దిల్ రాజు ప్రకటించారు. ఫిబ్రవరీ 9న నాలుగు సినిమాలు ఉన్నాయి. 16న ఫ్రీగా ఉంది అని రాజేశ్, అనిల్‌కు నేనే చెప్పాను. మాట్లాడగానే వాళ్లు ఒప్పుకొని 16న వస్తున్నారు. ఒక వారం లేట్‌గా వాళ్లు వస్తున్నారు. ఎలాగో వాళ్ల పాట పెద్ద హిట్ అయ్యింది. సినిమా కూడా హిట్ కావాలని అందరం కోరుకుంటున్నాం. దాదాపు వాళ్లకు సోలో రిలీజ్‌లాగానే ఉంది. ఏదైనా చిన్న సినిమాలు వస్తాయేమో కానీ ఎక్కువశాతం వాళ్లది సోలో రిలీజ్ ఉంటుంది' అంటూ 'ఊరి పేరు భైరవకోన' పోస్ట్‌పోన్‌పై దిల్ రాజు క్లారిటీ ఇచ్చారు. 'ఈగల్' ఫిబ్రవరీ 9న, 'ఊరి పేరు భైరవకోన' ఫిబ్రవరీ 16న ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.



# వరుస సినిమాలతో బిజీగా అనుపమ

కేరళ కుట్టి అనుపమ పరమేశ్వరన్?కు తెలుగులో ఉన్న ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది. త్వరలోనే టిల్లు స్క్వేర్ సినిమాతో రాబోతుంది ఈ బ్యూటీ. తెలుగు, తమిళ్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉంటుంది అనుపమ. ఉంగరాల కురులతో.. కలువ కళ్లతో యూత్‌ను కట్టిపడేస్తుంది. అటు సినిమాలు చేస్తూనే.. ఇటు సోషల్ మీడియాలో యాక్టివ్?గా ఉంటూ ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన నెట్టింట తెగ వైరలవుతున్నాయి. అటు సినిమాలు చేస్తూనే.. ఇటు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన నెట్టింట తెగ వైరలవుతున్నాయి. పట్టు చీరలో.. జడలో మ్లలెపూలు.. మెడలో తాళి చూపిస్తూ కొన్ని ఫోటోస్ షేర్ చేసింది ఈ కేరళ కుట్టి. దీంతో అనుపమ ఫోటోస్ పై ఫన్నీగా కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.




## 'సంక్రాంతి సినిమా'గా సరికొత్త రికార్డ్ సృష్టించిన హనుమాన్

టాలీవుడ్‌లో సంక్రాంతి అంటే సినిమా పండుగగా భావిస్తుంటారు. తెలుగు ప్రేక్షకులు థియేటర్లకు తరలి వచ్చే అతి పెద్ద సీజన్ కావడం, కంటెంట్ ఎలా ఉన్నా అంతో ఇంతో కలెక్షన్స్ వచ్చే ఛాన్స్ ఉంటుంది కాబట్టి, ప్రతి ఒక్కరూ అదే టైంలో రావాలని కోరుకుంటారు. అలాంటి మ్యాజిక్కే దాదాపు 15 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో రిపీట్ అయింది. సంక్రాంతి పోరు ఎంత రసవత్తరంగా ఉంటుంది.. అయితే కంటెంటే కింగ్ అని, కంటెంట్ బాగుంటే సినిమాను ఎవ్వరూ ఆపలేరని 2024 ఫెస్టివల్ సీజన్ మరోసారి నిరూపించింది. చిన్న సినిమాగా వచ్చిన 'హను-మాన్' బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేసింది. ప్రేక్షకుల హృదయాలను గెలుచుకొని పొంగల్ విన్నర్ గా నిలిచింది. ఈ క్రమంలో టాలీవుడ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన 'సంక్రాంతి సినిమా'గా సరికొత్త రికార్డ్ సృష్టించింది. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జ, అమృత అయ్యర్ ప్రధాన పాత్రలతో తెరకెక్కిన పాన్ ఇండియా సూపర్ హీరో మూవీ 'హనుమాన్'. ఈ సంక్రాంతికి సూపర్ స్టార్ మహేష్ బాబు, కింగ్ అక్కినేని నాగార్జున, విక్టరీ వెంకటేష్ లాంటి స్టార్ హీరోల సినిమాలతో పాటుగా రిలీజైంది. తొలి రోజు నుంచే వాటికి గట్టి పోటీ ఇవ్వటమే కాదు, బాక్సాఫీస్ దగ్గర కంప్లీట్ డామినేషన్ చూపించింది. తెలుగులో రాష్టాల్లోన్రే కాదు, విడుదలైన అన్ని ప్రాంతాల్లోనూ అనూహ్యమైన వసూళ్లు సాధించింది. హనుమాన్' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా రూ. 270 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. తెలుగులో అల్లు అర్జున్ 'అల వైకుంఠపురములో' ఇప్పటి వరకు అత్యధిక వసూళ్లు సాధించిన సంక్రాంతి చిత్రంగా ఉండగా, ఇప్పుడు హనుమాన్ సినిమా దాన్ని బీట్ చేసి టాప్ లో నిలిచింది.